

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 317 • పేజీలు : 12 • శుక్రవారం 9 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


◆ త్వరలోనే నామినేటెడ్ పోస్టుల భర్తీ..
◆ 55 రోజుల కూటమి పాలనపైనా చర్చ
◆ జన్మభూమి 2 కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి
◆ వర్షాలతో నిండుకుండలా ప్రాజెక్టులు
◆ ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత చంద్రబాబు మరోసారి హెచ్చరికలు
◆ దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకు తగ్గుతుంది..
◆ సరిగా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేది..
◆ పొలిట్ బ్యూరో భేటీ విశేషాలు వెల్లడించిన సోమిరెడ్డి



## జన్మభూమి-2 ప్రారంభించేందుకు
# అడుగులు

### చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టిడిపి పొలిట్‌బ్యూరో సమావేశం

**అమరావతి,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** జన్మభూమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. జన్మభూమి కార్యక్రమంపై టీడీపీ పొలిబ్యూరో సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. త్వరలో జన్మభూమి-2 కార్యక్రమం మొదలు కానున్నట్లు తెలిపారు. జన్మభూమి 2 కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొలిట్ బ్యూరో లో 55 రోజుల పాలనపై చర్చించినట్లు తెలిపారు. వర్షాలతో ప్రాజెక్టులన్నీ నిండుకుండలా ఉన్నాయన్నారు. ప్రాజెక్టులు నిండటంతో జగన్ గుండె నీరు కారుతోందని విమర్శించారు. నామినేటెడ్ పోస్టులు అతి త్వరలో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత చంద్రబాబు మరోసారి మిగతా 7లో

## వక్ఫ్ సవరణ బిల్లుపై
# రగడ..

- బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి - అంగీకరించేది లేదన్న ఎంఐఎం జెసిసికి పంపుతున్నట్లు మంత్రి కిరణ్ రిజు వెల్లడి
- స్పీకర్ హక్కులను హరిస్తున్నారు - లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యలు ధీటుగా తిప్పికొట్టిన హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,ఆగస్టు 8 :** వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లు గురువారం లోక్‌సభ ముందుకొచ్చింది. దీనిపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీని పంపుతామని మిగతా 7లో

## కర్ణాటక సీఎంతో పవన్ భేటీ

- ఇరు రాష్ట్రాలకు సంబంధించిన వన్యప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై చర్చలు



**బెంగళూరు, ఆగస్టు 8 :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బెంగళూరు పర్యటనలో భాగంగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, అటవీశాఖ మిగతా 7లో

## బంగ్లా అల్లర్లు..

- బంగ్లాలో కొనసాగుతున్న అనిశ్చితి
- భారత వీసా సెంటర్లు మూసివేత



**ఢాకా,ఆగస్టు 8 :** రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్ లో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు జరుగు తున్నాయి. శాంతి భద్రతలు ఇంకా అదుపులోకి రాలేదని సమాచారం. దీంతో అనేక మంది పౌరులు వీలైనంత త్వరగా మిగతా 7లో

## యథాతథంగా ద్రవ్య పరపతి విధానం

◆ రెపోరేటులో మార్పు లేదన్న ఆర్‌బిఐ
◆ యూపిఐ చెల్లింపుల్లో 5 లక్షల వరకు అనుమతి
◆ వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

7 లో



## జపాన్‌లో భారీ భూకంపం

- సునామీ హెచ్చరికలు జారీ



**టోక్యో, ఆగస్టు 8 :** జపాన్‌ను భారీ భూకంపం వణికించింది. దీంతో సునామీ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో ఇది సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 7.1గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కి.మీ. లోతులో భూకంప కేంద్రం నమోదైం దని తెలిపింది. దాంతో మిగతా 7లో

# కానరాని మార్పు



- ఏడుకొండలవాడా..నీ సేవ చేయాలి..
- టిక్కెట్టు దొరికే ఉపాయం ఏది స్వామీ?
- ఆన్‌లైన్ విధానంలో రాని మార్పులు

12 లో

◆ కుంకీ ఏనుగులను పంపి.. నిలువరించండి
◆ కర్నాటక అటవీ మంత్రికి పవన్ వినతి
◆ అడవులను నరికి స్మగ్లింగ్ చేసేలా సినిమాలు..
◆ గతంలో అడవులను కాపాడేలా హీరోయిజం
◆ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో వైరల్ అవుతున్న విమర్శలు
◆ పుష్పలో బన్నీ పాత్ర గురించే అంటూ కామెంట్లు
◆ ఎవరినీ ఉద్దేశించి కాదంటూ నాదెండ్ల వివరణ

## ఏనుగుల దాడి నుంచి
# కాపాడండి



**బెంగుళూరు, ఆగస్టు 8 :** చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్థి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక మిగతా 7లో

7 లో

## ఏపి ప్రభుత్వం కీలక
# నిర్ణయం

- అవయవ దాతలకు గౌరవప్రద వీడ్కోలు
- ప్రభుత్వం తరఫున అంతిమ సంస్కారాలు
- ఉత్తర్వులు జారీ చేసిన ఏపి ప్రభుత్వం

## ఆటంకం లేకుండా
# రేషన్

◆ లక్ష టన్నుల కందిపప్పు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం..
◆ పౌరసరఫరాలశాఖకు రావాల్సిన నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం
◆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**న్యూఢిల్లీ,ఆగస్టు 8 :** ఆంధ్రప్రదేశ్‌కు లక్ష టన్నుల కందిపప్పు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మిగతా 7లో

## ఇచ్చిన హామీల అమలుకు
# కసరత్తు..!



◆ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి
◆ రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలి
◆ మంగళగిరిని గోల్డ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు
◆ స్వర్ణకారులు,చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం
◆ మంగళగిరి ప్రజలకు మంత్రి నారా లోకేశ్ పిలుపు

**అమరావతి,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాని.. రాజకీయాలకు అతీ తంగా అందరూ కలిసి రావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మంగళ గిరిలోని భద్రావతి సమేత భావనా రుషి ఆలయ కల్యాణ మిగతా 7లో

## ఏపిని గాడిలో
# పెడతాం



◆ వైకాపా హయాంలో ఒక్క బస్సు కూడా కొనలేదు
◆ ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నా..
◆ జగన్ సంక్షేమం పేరు చెప్పి అభివృద్ధిని గాలికి వదిలేశారు..
◆ ఏపి మంత్రి రాంప్రసాదరెడ్డి

**అమరావతి,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక్క బస్సు కూడా కొనలేదని ఏపీ మంత్రి రాంప్రసాదరెడ్డి మిగతా 7లో

## సాగర్‌కు కొనసాగుతున్న
# వరద ప్రవాహం

◆ 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు
◆ నాగార్జునసాగర్ 26 గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరుగులు
◆ 2.69 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల..
◆ ప్రాజెక్టు ప్రస్తుతం నీటిమట్టం 167.9 అడుగులు



**అమరావతి,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతున్నది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడిచిపెడుతున్నారు. సాగర్‌లోకి 2.53 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. 2.69 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# చెళ్ళపిళ వంశస్వామి

ఆధునిక మహాకవులలో పరమాకర్షణాస్వరూపులు బ్రహ్మశ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు. ఆయనేమీ ఆజానుబాహుడు కాడు, అరవింద దళాయతాక్షుడు కాదు.బక్కపలచని శరీరం, అతి సాధారణమైన ఎత్తు.చామనఛాయ రంగు. మరి! అంతటి ప్రభావశీలత ఎక్కడ దాగి ఉందంటే? ఆయన పలుకులో ఉంది, పద్యపు నడకలో ఉంది, వచనంలో ఉంది, ప్రవచనంలో ఉంది.చమత్కార భాషణం, రసవత్ కవితా పోషణం, అసాధారణమైన ధారణాబలం, సాధారణ ప్రజలకూ అర్ధమయ్యేట్టు సాగే ప్రసంగవైనంఆయనను అయస్కాంతశక్తిగా మార్చాయి.బందరులో ఉపాధ్యాయుడుగా ఉన్న సమయం ఆయనకు బాగా కలిసివచ్చిన కాలం.విశ్వనాథ, వేటూరి,పింగళి,కాటూరి వంటి మహాప్రతిభావంతులైన విద్యార్థులు ఆయనకు ప్రత్యక్ష శిష్యులయ్యారు.ఆయన దగ్గర వాళ్ళు ఏమి నేర్చుకున్నారో?ఏమో? తెలియదు కానీ,కవిత్వం వైపు ప్రభావం పొందారు. వీరందరి సారస్వత మార్గానికి అపురూపమైన ప్రేరణ కలిగించినవారు నిస్సందేహంగా చెళ్ళపిళ్ళవారే. వారి 'గురు'త్వాకర్షణ శక్తి అంత గొప్పది.ఇదే విషయాన్ని విశ్వనాథవారు తన 'ఆంధ్రప్రశస్తి'లో... "వానలో తడియనివారు, మద్ గురు వధాన మృదూక్తి మరందధారలో తడియని వారు లేరు" అంటూ గురుస్తుతి చేశారు.తిరుపతి వేంకట కవులుగా ఇరువురు కవులు తెలుగునాట సందడి చేసినా,కీర్తికాంత చెళ్ళపిళ్ళకే ఒకింత ఎక్కువ దగ్గరైంది.పాపం! దివాకర్ల తిరుపతి శాస్త్రిగారు 48ఏళ్లకే ఈ లోకాన్ని వీడి వెళ్లిపోవడం పెద్ద విషాదం. చెళ్ళపిళ్ళవారు 80ఏళ్ళ వయస్సువరకూ జీవించి ప్రభవించారు. తన శిష్యులు,విద్యార్థులు లబ్ధప్రతిష్ఠులై, 'గురు'కీర్తిని మరింత ఇనుమడింపజేశారు. తిరుపతి కవిజంట కలివిడిగానూ, విడివిడిగానూ చేసిన అవధాన, కవితా సభలు,రచనలు ఇద్దరికీ పెద్దపేరును తెచ్చిపెట్టాయి. ప్రధానంగా, "పాండవఉద్యోగవిజయాలు" ఈ జంట కీర్తిని మిన్నంటేలా చేశాయి.మహానటులెందరో తమ నట,గాయక ప్రతిభతో ఈ నాటకాలను అద్భుతంగా పోషించడం వల్ల, పసిడికి తావి అబ్బినట్లు, వారి కవిత్వ ప్రతిభకు,ప్రచండ ప్రభ తోడయ్యింది.చెళ్ళపిళ్ళవారిలో ఎంతటి కవిత్వ ప్రతిభ,పాండితీ ప్రకర్ష ఉన్నాయో, అంతకు మించిన లౌక్యప్రతిభ, ఆయనను అగ్రేసర కీర్తికాయుడిగా ఆధునిక ఆంధ్రసాహిత్య జగతిలో నిలబెట్టింది.యే గతి రచియించినా, ఏ కీర్తి కుసుమించినా,అది తిరుపతివేంకటీయమే. ఎందరిరెందరితో వివాదాలు నడచినా,కొప్పరపు సోదరకవులతో సల్పిన వివాదాలు మిన్నుముట్టాయి. నాటి పత్రికలకు ప్రధాన శీర్షికలై సంచలన శిఖరాలయ్యాయి.ఈ ప్రభావంతో ఎందరో పద్యకర్తలు తెలుగునాట పుట్టుకొచ్చారు.వీరి వివాదాల వల్ల తెలుగుభాషకు ఎంతో మేలు జరిగింది. ఈ ఇద్దరి పక్షాన నిలిచినవారు కుప్పలుతెప్పలుగా పద్యాలను గుప్పించారు.నువ్వా? నేనా? అంటూ ఈ రెండు జంటలు యుద్ధాలు చేసుకుంటూవుంటే,పద్యసరస్వతి లోలోపల మురిసి,విరిసింది.ఏతావాతా తేలిందేంటంటే,పద్యమే రాజ్యమేలింది. వేలూరి శివరామశాస్త్రిగారు అన్నట్లు ఎక్కడ చూచినన్ కవులు, యెక్కడ చూడ శతావధానులు, ఎక్కడ చూడ ప్రబంధకర్తలు, మరెక్కడ చూచినా జంట కవులు పుట్టుకొచ్చి తెలుగుతల్లి కడుపు పండించారు. తిరుపతి వేంకటకవులు–కొప్పరపు కవుల తొలి పరిచయం పరమాద్భుతంగా ప్రారంభమైంది. కానుకొలను త్రివిక్రమరావు (కుర్తాళ పీఠాధిపతి శ్రీ విమలానంద భారతీస్వామి),శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈ పరిచయ పుణ్యం మూటగట్టుకున్నారు.ఒకరినొకరు చూసుకోకుండానే, ఉత్తరప్రత్యుత్తరాలలో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు. ఇరువురు పద్య నవరత్నములు పంచుకున్నారు.తిరుపతి వేంకటకవుల పేరుతో కొప్పరపు కవులపై నవరత్నాలు రాసింది చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారే.గుంటూరులో తిరుపతి వేంకటకవుల శతావధానం సందర్భంగా,కుర్చీ విషయంలో మొదలైన చర్చ,చాలా దూరం తీసుకెళ్లింది.నాటి ఆంధ్రదేశంలోని కవులు, పండితులు,పద్యాభిమానులు,పత్రికలు రెండు 'శాఖ'లుగా విడిపొయ్యారు.కొన్నాళ్లపాటు సాగిన ఈ వివాదాలు, లక్కవరం జమిందార్ రాజా మంత్రిప్రగడ భుజంగరావు బహుద్దర్ గారి హితోపదేశంతో సద్దుమణిగాయి.తెరవెనుక ఎలా ఉన్నా, కొప్పరపు కవులు ఎదురైతే, చెళ్ళపిళ్ళవారు చాలా ఆప్యాయంగా పలకరించేవారు. ఒకతల్లి పిల్లల వలె హృదయాలు పంచుకునేవారు.కొప్పరపు సోదర కవులు మరణించిన తర్వాత,సోదర కవుల కుమారులైన సీతారామప్రసాదరాయకవి, దుర్గామల్లికార్జునరాయకవి (కుమార సోదర కవులు) పట్ల చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు పుత్రవాత్సల్యంతో ఉండేవారు. ఈ కుమారుల అనేక అవధాన సభలకు అధ్యక్షుడుగా ఉండి, ఆశీస్సులు అందించి,సభలు నడిపించారు.కుమారకవులపై చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారు చెప్పిన ప్రశంసాపూర్వక పద్య ఆశీస్సులు చెళ్ళపిళ్ళ రచనల్లోనూ,డాక్టర్ ప్రసాదరాయ కులపతిగారు రాసిన "కవితా మహేంద్రజాలం" పుస్తకంలోనూ ముద్రితమై భద్రంగా ఉన్నాయి. తిరుపతి వేంకటకవులు,కొప్పరపు సోదరకవులు అనేక సారస్వత సత్కార సభల్లో కలుసుకున్నారు. కలిసి భోజనాలు చేశారు.ముఖ్యంగా ఇక్కడ కూడా తిరుపతికవులలో చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారే ముందుండేవారు. ఒకసారి,గుంటూరులో ఈ రెండు జంటలు మందపాటి వారింట్లో భోజనానికి వెళ్లారు.ఎదురెదురు వరుసలో కూర్చున్నారు.కొప్పరపు సోదరులలో పెద్దవారైన వేంకటసుబ్బరాయకవి చాలా అందగాడు.పచ్చని శరీరం, పెద్దకళ్ళు, కోటేరువంటి ముక్కుతో చాలా ఆకర్షణగా ఉండేవారు. పట్టు ఉత్తరీయం పైన కప్పుకొని భోజనం చేస్తున్న వేంకటసుబ్బరాయకవిని చూచి, చెళ్ళపిళ్ళ ఇలా పద్యం అందుకున్నారు. పట్టు రుమాల్ భుజమ్ముపయి బాలరవిప్రభలీన పంక్తికిన్// రాట్టయి యగ్రపీఠమున రాజిలె కొప్రపు సుబ్బరావు,బల్ // దట్టులు మందపాటి కులధన్యుడు లోనగువార లాతనిం// పట్టి క్రమమ్ముగా నతనిపంక్తి నెసంగి రభంగుర స్థితిన్ – ... ఈ ఇరుజంటల మధ్య ఇలాంటి సరదా సంఘటనలు ఎన్నో ఉన్నాయి. బ్రహ్మశ్రీ దివాకర్ల తిరుపతిశాస్త్రిగారు మరణించినప్పుడు " శాంతి ప్రబోధము" పేరుతో "తిర్పతీ" అనే మకుటంతో కొప్పరపు కవులు ఎన్నో పద్యాలు చెప్పారు. అందులో మకుటాయమానమైన పద్యం ఒకటి మనవి చేస్తాను. పద్యం%శ్రీ: – %కరము ప్రపంచ నాటకము కల్పనచేసి సమర్థ పాత్రలన్// వరువడి దిద్ది,చిత్రముల నంతములున్ జరిపించి, పిమ్మటన్ // తెరలను డింపి, స్వప్నపు విధిం తలపింపగ జేయుదేవ,మా // తిరుపతిశాస్త్రి యాత్మకు తితిక్షయు శాంతి యనుగ్రహింపవే – ఇది,తిరుపతిశాస్త్రిగారి అకాలమరణానికి అమితంగా ఆవేదన చెంది,కొప్పరపు కవులు చెప్పిన పద్యం. "మా తిరుపతి శాస్త్రి" అన్నారు. అదీ! వారి ఆత్మీయ అనురాగబంధం.ఏదో కాలవశాత్తున,రెండు జంటల మధ్య కొంతకాలం వివాదం నడచినా,అదంతా, సరస్వతీదేవి చేసిన సారస్వత వినోదంగానే భావించాలి. "తిరుపతి వేంకటకవులు,కొప్పరపు కవులు అభేద్య కవితా స్వరూపాలు, ఆ వీరకవులు ఆంధ్ర సాహితీ క్షేత్రం లో చేసిన స్వైరవిహారం ఒక సువర్ణాధ్యాయం", అని శ్రీ వేటూరి సుందరరామ్మూర్తిగారు అన్నమాటలు అక్షరసత్యాలు. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రిగారి దివ్యస్మృతికి మనసా శిరసా వచసా అంజలి ఘటిస్తున్నాను.

# "దేశాన్ని ఊపేసిన నినాదం అది"



భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన ఘట్టం, అనాడు దేశాన్ని ఊపేసిన నినాద మైన ఇండియా' (భారత్ ను వీడ పోండి' అనే నినాదాన్ని సూచించింది నాటి ముంబై మేయర్ మెహరల్లీ. సోషలిస్టు నాయకుడైన ఆయన దేశ స్వాతంత్ర్యోద్యమంలో ఎనిమిది సార్లు జైలుకెళ్లారు. ఉద్యమం నాటికి ముంబై మేయర్గా పనిచేస్తున్న 39 ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ. మేయర్ పదవికి ఎన్నికైన తొలి సోషలిస్ట్ మెహరల్లీ. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చిన 'క్విట్ ఇండియా' అనే పదం ఎలా పుట్టుకొచ్చిందో కే. గోపాలస్వామి రాసిన 'గాంధీ అండ్ బాంబే' పుస్తకంలో వివరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహ రచన చేస్తున్న మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమైనప్పుడు స్వాతంత్ర్య పోరాటానికి పనికి వచ్చే మంచి నినాదాలను సూచించాల్సిందిగా వారిని కోరారు. అందుకు 'గెటవుట్' అని ఎవరో సూచించారు. అదంత మర్యాదగ లేదని గాంధీ తిరస్కరించారు. 'రిట్రీట్ ఆర్ విత్ డ్రా' అన్న పదాన్ని రాజగోపాలచారి సూచించారు. అక్కడే ఉన్న యూసుఫ్ మెహరల్లీ 'క్విట్ ఇండియా' పదాన్ని సూచించారు. బాగుందని గాంధీజీ మెచ్చుకున్న వెంటనే ఆ పదాన్ని ఆమోదించారు. 1942 ఆగస్టు 8న ముంబయిలోని గొవాలియా బ్యాంక్ మైదానంలో జరిగిన సభలో ఆయన ఈ నినాదాన్ని ఇచ్చారు. 'క్విట్ ఇండియా' నినాదం భారత స్వాతంత్ర్య సమరాన్ని కొత్తపుంతలు తొక్కించింది. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9 నుంచి 'క్విట్ ఇండియా' ఉద్యమం దేశ వ్యాప్తంగా ఆరంభమైంది.గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్ వచ్చాక దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమం పలు రూపాల్లో విస్తరించింది. స్వపరిపాలన హోదా ఇవ్వకుంటే సత్యాగ్రహం ఉధృతం చేస్తామన్న తీర్మానాలు, రాజకీయ అసంతృప్తి, లాహోర్లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపునకు క్రమానుగత హేతువులయ్యాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం 'సంపూర్ణ స్వాతంత్ర్య దినంగా పాటించాలని నిర్ణయం జరిగింది. అనంతర పరిణామాలతో దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ ఆందోళనలు సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబు దాడులు, విధ్వంసం క్రమంలో– 'క్విట్ ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని గాంధీజీ ఇచ్చారు. క్విట్ ఇండియా' నినాదాన్ని సూచించింది.

క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రకటించడానికి ఒక నెలకు ముందుగానే 1942 జూలై 14వ తేదీ నుంచి అఖిల భారత కాంగ్రెస్ సమావేశం పూర్తి స్వాతంత్ర్యం లభించాలని తీర్మానం చేసింది. 1942 ఆగస్టు ఎనిమిదో తేదీ ముంబైలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానించింది. 1942 ఆగస్టు 8 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ "డూ ఆర్ డై" కి పిలుపునిచ్చాడు. గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసింది. వీళ్ళలో చాలా మంది జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిషు ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ (ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు) లు బ్రిటిషు వారికి మద్దతుగా నిలిచాయి. ఉద్యమంలో పాల్గొన్న గాంధి, పండిత్ జవహర్లాల్ నెహ్రూ వంటి పలువురు నాయకులను బ్రిటిష్ పోలీసులు అరెస్ట్ చేసి అహమ్మద్ నగర్లోని పోర్ట్ కారాగారంలో బంధించారు. ఆగస్టు తొమ్మిదో తేదీ ఉదయం ముంబై బహిరంగ సమావేశానికి మూడు లక్షల మంది ప్రజలు హాజరయ్యారు. అయితే ఈ ఉద్యమాన్ని ముందుండి నడిపించే నేతలు లేకపోవడంతో, యువ వీరవనిత అరుణా ఆసఫ్ అలీ ఈ కాంగ్రెస్ బహిరంగ సభకు నాయకత్వం వహించి, జెండా ఆవిష్కరణ గావించారు. 1942 ఆగస్టు 9 నుండి 1942 సెప్టెంబరు 21 వరకు, క్విట్ ఇండియా ఉద్యమంలో స్థానిక నిర్ణయాల మేరకు 550 పోస్టాఫీసులు, 250 రైల్వే స్టేషన్లపై దాడి చేసారు. అనేక రైలు మార్గాలను దెబ్బతీసారు. 70 పోలీస్ స్టేషన్లను ధ్వంసం చేసారు. 85 ఇతర ప్రభుత్వ భవనాలను తగలబెట్టడమో, ధ్వంసం చెయ్యడమో చేసారు. టెలిగ్రాఫ్ వైర్లు కత్తిరించిన సందర్భాలు సుమారు 2,500 ఉన్నాయి. బీహార్లో అత్యధిక స్థాయిలో హింస జరిగింది. శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం 57 బెటాలియన్ బ్రిటిషు దళాలను మోహరించింది. ఇలాంటి సంఘటనలకు ఆందోళన చెందిన బ్రిటిషు వారు వెంటనే స్పందించి గాంధీని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జాతీయ నాయకత్వం) సభ్యులందరినీ జైలులో పెట్టగా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీని బ్రిటిషు ప్రభుత్వం నిషేధించింది. గాంధీ అహింసాయుత సిద్ధాంతాలకు వ్యతిరేకంగా 1943 వ సంవత్సరానికి క్విట్-ఇండియా ఉధ్యమం నీరసించింది. అయితే క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 రూపాయి స్మారక నాణెం జారీ చేసింది. ఏది ఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్య సాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు.

# గ్రేట్ వాల్ ఆఫ్ చైనా

ద గ్రేట్ చైనా వాల్ను 2500 ఏళ్ళ క్రితం నిర్మించారు. చైనా మొదటి చక్రవర్తి క్విన్ షి హుయాంగ్టి మొదటి గోడను కట్టించారు.చైనా భాషలో దీనిని వాన్ లీ క్వాంగ్ క్వెంగ్ అంటారు. అంటే పొడవాటి గోడ అని అర్థం.గ్రేట్ వాల్ పొడవు 4వేల మైళ్ళ వరకు ఉంది.ఉత్తర చైనాలోని పర్వతాల మీద నుండి రాజధాని బీజింగ్ ఉత్తర దిక్కు, నైరుతి దిక్కు వరకు ఈ గోడ విస్తరించి ఉంది. గోడలు 15 నుండి 30 అడుగుల మందాన, 25 అడుగుల ఎత్తు వరకు ఉంటాయి.గ్రేట్ వాల్ ప్రపంచంలో మానవ నిర్మితమైన అతి పొడవాటి కట్టడం. విదేశీయుల దండయాత్రల నుండి దేశాన్ని కాపాడుకోవడం కోసం సరిహద్దుల్లో రాజులు గ్రేట్ వాల్ను నిర్మించడానికి ముందు నిర్మించిన గోడలకు కేవలం చిన్న చిన్న ఆయుధాలను తట్టుకోగల సామర్థ్యం మాత్రమే వుండేది.క్విన్ చక్రవర్తి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ఉత్తర భాగాన్ని కలుపుతూ కొత్త గోడలు నిర్మించాలని నిర్ణయించారు.గ్రేట్ వాల్ నిర్మాణం కోసం భారీ ఎత్తున నిర్మాణ సామాగ్రిని తరలించడం కష్టం కాబట్టి స్థానికంగా లభ్యమైన వనరులనే వాడుకున్నారు.పర్వతాల నుండి రాళ్ళను, మట్టిని చెక్కను నిర్మాణంలో ఉపయోగించుకున్నారు.కొన్ని చోట్ల చైనా వాల్ మెట్లు ఏటవాలుగా చాలా ఎత్తుగా ఉంటాయి.గోడలో వాల్ టవర్స్, రక్షక భటులు ఉండడానికి ఆయుధాల నిల్వలు చేయ్యడానికి గదులు ఉన్నాయి. స్మోక్ సిగ్నల్స్, శత్రువుల కదలికలను తెలిపే సిగ్నల్ టవర్స్ కూడా ఉన్నాయి. చైనా వాల్ చంద్రుడి మీద నుండి కనిపిస్తుందని అంటారు. కానీ అది యదార్థం కాదు. చైనా మహా కుడ్యాన్ని పలువురు చక్రవర్తులు వివిధ కాలాల్లో కట్టించారు.చైనా మొదటి గోడను క్రీస్తు పూర్వం 22-207 మధ్య క్విన్ వంశానికి చెందిన ద్విన్ షి హుయాలగ్డి చక్రవర్తి నిర్మించారు.హుయాంగ్డి ఐక్య చైనాను నిర్మించి, ఉత్తరం వైపు నుండి శత్రువుల దాడిని నిరోధించడానికి గోడ నిర్మాణం ప్రారంభించారు.మొదటి వాల్ నిర్మాణానికి నాలుగేళ్ళు పట్టింది. మొత్తం ఎనిమిది లక్షల మంది కూలీలు ఈ నిర్మాణంలో పాలు పంచుకున్నారు.తర్వాత క్రీస్తు పూర్వం 206లో అధికారంలోకి వచ్చిన హాన్ వంశం చక్రవర్తి టైజాంగ్ రెండవ గోడను నిర్మించారు.అయినా శత్రువుల దాడులు ఆగలేదు. ఫలితంగా పలుచోట్ల ఈ గ్రేట్ వాల్ దెబ్బతింది.130 బిసిలో వూడి చక్రవర్తి గ్రేట్ వాల్ పునర్మిర్మాణం, గోడ పొడవును పెంచడం చేపట్టారు.వూడి హయాంలో గోడ పొడవునా అవుట్ పోస్టు ఏర్పాటు చేశారు.తర్వాత హాన్ వంశం మూడుగా చీలిపోయింది. వీటిలో ఒకటైన వెయ్ వంశం చక్రవర్తి ఈ మహాకట్టడాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకున్నారు. రూరన్ అనే జాతుల దాడుల్లో గ్రేట్ వాల్ దెబ్బతింది. తర్వాత వివిధ రాజవంశాల వారు ఈ గోడ వెలుపల లోపల కూడా అదనంగా గోడలు నిర్మించారు. కొత్త గోడలు శత్రువుల దాడులను ఆపలేక పోయాయి. క్రీస్తు శకం 1115లో జిన్ రాజ వంశం అధికారం చేపట్టి మూడవదైన గ్రేట్ వాల్ను నిర్మించింది.మూడవ వాల్ హీలాంగ్ జియాంగ్ అనే రాష్ట్రంలోను, మంగోలియా అంతర్భాగం వరకు విస్తరించి ఉంది. తర్వాత 1276లో మంగోలులు జిన్లను కూలదోసి యువాన్ వంశపాలనను ప్రవేశపెట్టారు. వీరి హయాంలో గ్రేట్ వాల్ను పట్టించుకోలేదు.ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన మింగ్ రాజులు చైనాను శతృవుల బారి నుండి రక్షించడానికి, గ్రేట్ వాల్ పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకున్నారు.మింగ్ వంశ తొలి చక్రవర్తి హొంగ్వూ గ్రేట్ వాల్ పొడవునా రక్షక భటులను ఏర్పాటు చేశారు.వాల్కు రక్షణగా అదనపు గోడలు, కోటలు, ఆయుధాగారాలను నిర్మించారు. 1569-1583 మధ్యలో గ్రేట్ వాల్లో కీలకమైనదిగా చెప్పుకునే నాలుగవ వాల్ను చక్రవర్తి హొంగ్వూ నిర్మించారు.నాలుగవ వాల్ వలన చైనాకు మంగోలుల బెడద తప్పింది.1644 నుండి గ్రేట్ వాల్ నెమ్మదిగా దెబ్బతినడం ప్రారంభమయింది.ఆ కాలంలో అధికారంలో ఉన్న క్వింగ్ చక్రవర్తులు గ్రేట్ వాల్ను పట్టించుకోలేదు. చైనాలో సాంస్కృతిక విప్లవం వచ్చిన తర్వాత వాల్ పతనం మరింత మొదలయింది. ఈ గోడ నుండి రాళ్ళు, పెద్ద పెద్ద బండలను తీసి ప్రాజెక్టుల నిర్మాణానికి వాడుకున్నారు. 1984లో అప్పటి అధ్యక్షుడు డెంగ్. జీయావో పింగ్ గ్రేట్ వాల్ పరిరక్షణకు, మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు.1987లో బీజింగ్కు దగ్గరగా ఉన్న బదాలింగ్లో ఉన్న గ్రేట్ వాల్ను యునెస్కో ప్రపంచ సాంస్కృతిక సంపదగా ప్రకటించింది.ఉత్తర చైనాలోని పర్వతాలు, మైదానాలు ఎడారులు, మీదగా చైనా వాల్ విస్తరించి ఉంది. ఈ గ్రేట్ వాల్ ఎక్కువ భాగం ఎడారి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది.బీజింగ్, హెబీ ప్రాంతాల వైపు ఉన్న గోడనే ప్రజలు ఎక్కువగా సందర్శిస్తుంటారు.బీజింగ్ నుండి మొదలుపెట్టి ఒక్కరోజులో చైనావాల్ను చూడాలంటే బదాలింగ్, జుయోంగ్వాన్ ప్రాంతాలకు వెళ్ళవచ్చు. ఇక్కడ గ్రేట్ వాల్ టూరిస్టుకు పెద్ద ఎట్రాక్షన్. ఇక హెబి ప్రాంతం వైపున గ్రేట్ వాల్ను చూడాలంటే షాంహైగ్వాన్ నుండి మొదలు పెట్టాలి. గ్రేట్ వాల్ ఓల్డ్ డ్రాగన్ హెడ్ నుండి మొదలవుతుంది. ఇక్కడ సముద్రం లోపలి వరకు వాల్ ఉంటుంది.హువాంగ్యాగ్వాన్ వద్ద గ్రేట్ వాల్లో ఇప్పటికే స్ట్రాంగ్గా నిలిచి ఉన్న టవర్లు, నీటి సరఫరా వ్యవస్థను చూడవచ్చు. ఇవీ ప్రపంచ నెంబర్ వన్ వింత ది గ్రేట్ చైనా వాల్ విశేషాలు.



# 108 సంఖ్యకి ఎందుకంత ప్రాముఖ్యం?

అన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలలోనూ 108 అనే సంఖ్యకు వారు చాలా ప్రాముఖ్యత నిచ్చారు. దేవున్ని / దేవతలను మంత్ర పుష్పాలతో పూజిస్తూ 108 పవిత్ర పూసలు గల జపమాలను గణిస్తూ జపం చేసేవారు.108 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను భారతదేశంలో హిందువులే కాదు, బౌద్ధులు, జైనులు, సిక్కులువంటి వారందరూ గుర్తించారు. తనలోని దైవత్వాన్ని గ్రహించటానికి ఆత్మ 108 మెట్లు దాటాలని వీరి నమ్మకం. ఈ సంఖ్య భగవంతునికీ భక్తునికీ మధ్య అనుసంధాన కారకమని భారతీయుల నమ్మకం.వేద ఋషులు ఖగోళ శాస్త్రానికి సంబంధించిన గణనలో..భూమికి, చంద్రునికి మధ్య దూరం, చంద్రుని వ్యాసానికి 108 రెట్లు ఉందని.. భూమికి, సూర్యునికి మధ్య దూరం, సూర్యుని వ్యాసానికి 108 రెట్లు ఉందని.. సూర్యుని వ్యాసం భూమి వ్యాసానికి 108 రెట్లు అనీ నిర్ధారించారు.ఈ వేదగణన ఆధునిక సాంకేతిక విశ్వగణనలో లభించిన భూమికీ, చంద్రునికీ, చంద్రునికీ సూర్యునికీ ఉన్న దూరంతో దాదాపు సరిపోయింది.ఆయుర్వేదం మనిషి శరీరంలో 108 మర్మ స్థానాలను గుర్తించింది. 108 అనే మర్మాల గొలుసులో 107 గ్రంధులు శరీరంలో ఉంటాయని ఆయుర్వేదం చెబుతుంది. ఇవి జీవచైతన్యం మానవ శరీరంలో మిళితమయ్యే కేంద్ర స్థానాలు. ఈ మర్మస్థానాల ద్వారా ప్రాణశక్తి జీవిని చైతన్యపరుస్తుంది. భారతీయ యోధునికి పైన చెప్పిన మర్మస్థానాలు తెలిసే ఉంటాయి. అతడు యుద్ధం చేసే సమయంలో శత్రువును ఆ మర్మ స్థానాలపై దాడి చేసి సంహరిస్తాడు.అలాగే పవిత్రమైన శ్రీ చక్రయంత్రంలో 54 స్త్రీ, 54 పురుష అంతర్భాగాలు ఉంటాయి. వీటి మొత్తం 108.జ్యోతిష్య శాస్త్రం : మానవ ప్రవృత్తికి సంబంధంఇచి బ్రహ్మాండాన్ని 27 చంద్ర సూచికలైన నక్షత్రాలతో, ఒక్కో నక్షత్రం తిరిగి 4 పాదాలతో ఉంటుందని గుర్తించింది. ఇది 27 X 4 = 108 పాదాలయింది. అవే 108 ప్రాథమిక మానవ ప్రవృత్తులు. శిశు జనన సమయంలో చంద్రుడు ఏ పాదంలో ఉంటాడో,



దాని ప్రభావం ఆ వ్యక్తి జీవితంలో, వృత్తిలో, ఆనందంలో, కుటుంబంలో, చివరకు మోక్షమార్గాలలోనూ ప్రతిఫలిస్తుంది. భారతీయ జ్యోతిష్యంలో 12 రాశులు, 9 గ్రహాలుంటాయి. 12 X9 = 108.మానవుడు సగటున ప్రతిరోజు 21,600 సార్లు శ్వాస తీస్తాడు. అందులో 10,800 సూర్యాంశ, 10,800 చంద్రాంశ.. 108ని 00తో గుణిస్తే.. 10,800 వస్తుంది. దీనిని 2తో గుణిస్తే.. 21,600 వస్తుంది అని తంత్ర శాస్త్రం చెబుతుంది.భరతుడు – తన నాట్యశాస్త్రంలో చేతులు, కాళ్లు కలిపి చేసే నాట్యభంగిమల మొత్తం సంఖ్య 108గా గుర్తించాడు. వీనిని కరణములంటారు.18 పురాణాలు, 108 ఉపనిషత్లుఉ, భగవద్గీతలో 18 అధ్యాయాలు, ఎన్నో ప్రముఖ సంస్కృత గ్రంథాలలో 108 శ్లోకాలు ఉంటాయి. లిహిందువులు నిత్యమూ పూజ చేసే విధానంలో అష్టోత్తర పూజ, అష్టోత్తర శత నామావళి వంటివి ఉంటాయి. చాలామంది సిద్ధులు తమ తమ పేర్లకు ముందు 108గానీ, 1008గానీ ఉంచుకునే సాంప్రదాయం ఉంది.సంస్కృత భాషలో 54 అక్షరాలు ఉంటాయి. వీటికి శివ, శక్తి తత్వాలైన స్త్రీ, పురుష రూపాలుంటాయి. అనగా 54X2 = 108.భారతీయ కాలగణన ప్రకారం బ్రహ్మకు ఒక రోజు అంటే 4 యుగాలు కలిసి 43,20,000 సంవత్సరాలు. ఇది 108 అనే సంఖ్యతో భాగించబడుతుంది.సంఖ్యా శాస్త్రంలో 108ని 1+0+8=9గా రాస్తారు. ఒక సంఖ్యను 9తో గుణించి వచ్చిన సంఖ్యను కూడగా తిరిగి 9 వస్తుంది.అందుకే ఇంతటి వైశిష్ట్యం గల 108 సంఖ్య ఎంతో దివ్యమైనదని చాలామంది నమ్ముతుంటారు. అది సృష్టికర్తకు, సృష్టికి అనుసంధానం కలిగించేది. అందుకే మన రుషులు, పురాణాలు, వేదాలు, భారతీయ సంస్కృతి 108కి ఇంతటి పవిత్రత ఇస్తున్నది.

# పల్నాడు జిల్లాను
# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్





**పల్నాడు, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** పల్నాడు జిల్లా అధ్యక్షతన జాయింట్ యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ శాఖల సహాయ సహకారాలు, సమన్వయం, ఉమ్మడి భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దడానికి విస్తృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. మంగళవారం 31/ 7/ 2024న కలెక్టరేట్ లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ - డి సి పి యు సారధ్యంలో బాలలు - మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురించి జిల్లాలో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలైన పోలీసు శాఖ, విద్యా శాఖ, ఎక్సైజ్ శాఖ, సాంఘిక సంక్షేమశాఖ, పంచాయతి రాజ్ శాఖ, సమాచార,పౌర సంబంధాల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య,ఆరోగ్య శాఖ, రైల్వే,లేబర్ డిపార్ట్మెంట్ మొదలగు శాఖలకు సంబంధించి ఉన్నతాధికారులతో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు శ్రీమతి పద్మావతి జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివిధ శాఖల అధికారులు ద్వారా పూర్తి సమాచారాన్ని అడిగి రివ్యూ చేసి తెలుసుకున్నారు. అలాగే చేపట్టవలసిన నియంత్రణ చర్యలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ షాప్స్ మరియు మద్యం దుకాణాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో ఎటువంటి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయడం ద్వారా, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులతో కలిసి కమిటీలు మరియు మీటింగ్ లు జరపాలని, అవసరమైనచో కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేయడం జరిగినది. లిక్కర్ షాపులు మరియు బార్లు స్కూల్స్ కి దగ్గరగా ఉన్నచో కఠినమైన చర్యలు తీసుకొనబడును అని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణ కోసము అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసం మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విధానాలు, పునరావాస కేంద్రాలు, drug De-addiction center పల్నాడు జిల్లా లో ఏర్పాటుతో పాటు పాఠశాలలు, కళాశాలలు, వివిధ పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అధిక శాతం అధికారులు కోరడం జరుగుతుందని తెలిపారు. పోలీసులు స్కూల్స్, కాలేజీల దగ్గర ప్రత్యేక నిఘా పెట్టడం, బాలలకు సంబంధించిన ప్రత్యేక విభాగం ఎస్ జె పి యు ద్వారా బాలలకు సంబంధించిన హక్కుల కు భంగం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. రైల్వే పోలీస్ వారు తప్పిపోయిన మరియు వదిలివేయబడిన బాల బాలికలను బాలల సంక్షేమ కమిటీ వారి ముందు ప్రవేశపెట్టి వారికి సంబంధిం చిన విషయాలను వెబ్ సైట్ ద్వారా మిగిలిన అన్ని స్టేషన్స్ కు తెలియజేయాలని కమిషన్ సభ్యులు శ్రీమతి పద్మావతి తెలిపారు. సెబ్ అధికారులు వీటి నిర్మూలనపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైల్వే శాఖాధికారులు గవర్నమెంట్, రైల్వే పోలీసు అధికారుల సమన్వయంతో పిల్లలతో మాదక ద్రవ్యాల ను సరఫరా చేసే వ్యక్తుల మూలాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. అలాగే ఔషద నియంత్రణాధికారులు మత్తును కలిగించే వివిధ ఔషదాలను పిల్లలకు అమ్మకుండా కట్టుదిట్టమైన చర్యలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల పిల్లల భవిష్యత్ ఏ విధంగా ఛిద్రం అవుతుందో డాక్యుమెంటరీలు రూపంలో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సమీక్ష సమావేశాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పిల్లలకు చక్కని ఫలితాలు అందించే దిశగా అడుగులు వేస్తున్నట్టు బత్తుల పద్మావతి చెప్పారు. డిఆర్ఓ పిల్లల విషయంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మరియు డి సి పి యు యూనిట్ వివిధ శాఖల సమన్వయంతో బాల బాలల హక్కులను పరిరక్షించాల్సిందిగా వారి భద్రతకు రక్షణ కల్పించాల్సిందిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.స్వచ్ఛంద సంస్థల ద్వారా పిల్లలకు తగిన సహాయం అందించాలని వారి సలహాలు సూచనలు తీసుకొని పిల్లలకు మంచి భవిష్యత్తుని అందజేయాలని, బాపట్ల జిల్లా ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు శ్రీమతి పద్మావతి కోరారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల నియంత్రణకి సంబంధించిన శాఖల ప్రధాన అధికారులతో సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకోవాలని మరియు పిల్లలకు సంబంధించిన అంశాలలో సహాయం కావలసినవారు జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయబడిన డిసిపియు ద్వారా బాలలకు రక్షణ మరియు సంరక్షణ అందించబడుతుందని వీఆర్వో తెలియజేశారు.

**మానవ అక్రమ రవాణా వ్యతిరేక**

ఈ సమావేశంలో, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు అధికారి కోగంటి ఉమారాణి బాలల సంరక్షణ అధికారి, అడిషనల్ ఎస్పీ రాఘవేంద్రరావు, ఆరోగ్యశాఖ డి.యం. హెచ్. ఓ, రవి కుమార్, సెబ్.ఎక్సైజ్, జిల్లా పరిషత్, విద్యాశాఖ డిప్యూటీ సూపర్డెంట్ డీఈవో ,ఎక్సైజ్ డిపార్ట్మెంట్ , డ్రగ్ కంట్రోల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ , ఆరోగ్య, సమాచార పౌర సంబంధాల, రైల్వే పోలీస్ శాఖ వెంకట సుబ్బమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

## పల్లెర్లమూడీలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన దోషిని
# కఠినంగా శిక్షించాలి
## ఎస్టీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన జనసేన నాయకులు



**నూజివీడు, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** జనసేన పార్టీ పల్లెర్లముడి గ్రామ నాయకుడు సాయి పవన్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీవాసులు అందరూ కలిసి.... 4/8/24న మైనర్ బాలికపై జరిగిన దారుణం గురించి తెలుసుకొని ఏపీ ఎస్టీ కమిషనర్ శంకర్ నారాయణ గారు పల్లెర్లముడి గ్రామానికి విచ్చేశారు వారికి జనసేన పార్టీ తరపునా ఆ దారుణానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగినది వారు సాలకూలంగా స్పందించారు వారికి జరగాల్సిన న్యాయం చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

## నూజివీడు నియోజకవర్గంలో గత సంవత్సరం కన్నా
# 3 రెట్లు పెరిగిన సభ్యత్వ నమోదు
## - సమన్వయకర్త బర్మాఫణి బాబు



**నూజివీడు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం లో జనసేన పార్టీ అధిష్టానం తలపెట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారంతో ముగిసిందని నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు అన్నారు. 2023 సభ్యత్వ నమోదు కన్నా మూడు రెట్లు అధికంగా నూజివీడు నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,వీర మహిళలు ఎంతో కష్టపడి వాలంటీర్ల ద్వారా 4వేలకు పైగా సభ్యత్వ నమోదు చేసినట్లు బర్మా ఫణి బాబు అన్నారు.. నూజివీడు నియోజకవర్గంలో పాశం నాగబాబు 730 సభ్యత్వాలతో మొదటి స్థానంలో ఉన్నట్లు అలాగే నూజివీడు నియోజకవర్గంలో 50 మందికి పైగా సభ్యత్వాలు నమోదు చేసే వాలంటీర్ గా పనిచేశారని ఈ సందర్భంగా ప్రతి ఒక్క వాలంటీర్ కి బర్మా ఫణి బాబు అభినందనలు తెలిపారు.. వచ్చే సంవత్సరం నాటికి మరింత సభ్యత్వాలు చేసి జిల్లాలోనే మొదటి స్థానంలో నూజివీడు నియోజకవర్గ సభ్యత్వాలు ఉండేలా కృషి చేస్తామని బర్మా ఫణి బాబు తెలిపారు..

# భాధిత బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలి





**నూజివీడు, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు మండలం పల్లెర్లమూడి గ్రామంలో అత్యాచారానికి గురైన 4 సంవత్సరాల బాలిక కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ఎస్.టి. కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. పల్లెర్లమూడి లో బాలిక ఇంటికి గురువారం వెళ్లి బాలిక కుటుంబాన్ని శంకర్ నాయక్ పరామర్శించారు. జరిగిన సంఘటనపై బాలిక తల్లితండ్రులను శంకర్ నాయక్ ఓదార్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ జరిగిన సంఘటన దురదృష్టకరమైనదన్నారు. నాగరిక సమయంలో అభం శుభం తెలియని బాలికపై అఘాయిత్య ఘటనను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. తప్పుచేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి, కేసు విచారణను వేగవంతం చేస్తున్న పోలీసు, జిల్లా యంత్రాంగాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. సంఘటనను ఫోక్సో చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని, అఘాయిత్యానికి గురైన బాలిక కుటుంబానికి .5 లక్షల రూపాయల వరకు పరిహారం అందించాలన్నారు. నివేదికలు అందిన వెంటనే 50 శాతం పరిహారంగా 2. 50 లక్షల రూపాయలు అందించాలని, ఛార్జ్ షీట్ దాఖలు చేసిన తరవాత 25 శాతం, నిందితుడికి శిక్ష పడిన తర్వాతా మిగిలిన 25 శాతం పరిహారం అందించాలని ఆయన కోరారు. సదరు నిరుపేద గిరిజన కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందని , జరిగిన సంఘటనను ప్రత్యేకమైన కేసుగా పరిగణించి, కేసును త్వరితగతిన విచారణ పూర్తి చేసి, దోషికి కఠిన మైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని శంకర్ నాయక్ అధికారులను కోరారు. కోటరామచంద్రాపురం ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి జి. శీను కుమార్, ఇంచార్జి ఆర్డీఓ భాస్కర్, ఇంచార్జి తహసీల్దార్ సుబ్బారావు, సీడీపీ ఓ ఎస్.వై. నూరాని, వ్యవసాయాధికారి చాముండేశ్వరి, గొల్లపల్లి పి హెచ్ సి వైద్యాధికారి నెజ్మా ,రురల్ సి ఐ రామకృష్ణ, పోలీసు, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో,
# పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం
## హెచ్ఎం సిహెచ్ శౌరీలు



**కలిదిండి ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం వెంకటాపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్) నందు గురువారం పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొని, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా వేముల వాడ రామకృష్ణ, వైస్ చైర్మన్ గా పేరం నిరీష, ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ శౌరీలు తెలిపారు. ఎక్స్ అఫీషియో వార్డు సభ్యులుగాసానబోయిన విష్ణుమూర్తి, కో అప్టేడ్ సభ్యులుగా గుడిపాటి శ్రీరామకృష్ణ, కోలా శ్రీకాంత్ ఎంపికయ్యారన్నారు కలిదిండి మార్కెట్ యార్డ్ మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని )మరియు స్థానిక గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు లు చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ నిరీష, మరియు ఇతర సభ్యులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు సిహెచ్ శౌరీలు, ఉపాధ్యాయులు బాలాజీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరెళ్ల ఏడుకొండలు, మరియు దేశి నాగబాబు, కట్టా నాగబాబు, పరస వెంకన్న బాబు,కరేటి కృష్ణారావు,మారగా ని శ్రీనివాసరావు, విద్యార్థులు తల్లిదండ్రులు, మరియు కుక్కింగ్ ఏజెన్సీ ఆల సరోజినీ,కరేటి రామ సీత, కూరెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



**జగ్గయ్యపేట ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) :** కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కర్లపాటి పూజ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎనిమిది వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని అందజేస్తున్నామని తెలిపారు. కాగా ఈ కార్యక్రమంలో శ్రీదేవి, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మీ తిరుపతమ్మ, విజయకుమారి, రాజశేకర్ , ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాకమిటి ఛైర్మెన్‌గా బావిశెట్టి వీరరాఘవయ్య





**నూజివీడు, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో గురువారం ప్రభుత్వ ఆదేశాల మేర కు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీకీ ఎలక్షన్స్ నిర్వహించడ మైనదని పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాధికారాణి తెలిపారు. కమిటీ ఛైర్మన్ గా భావిశెట్టి వీరరాఘవయ్య వైస్ ఛైర్మన్ గా శిరీష ఎంపికైనారు. ఆరవ తరగతి నుండి పదవతరగతి వరకు క్లాసు నుంచి ముగ్గురు చొప్పున మొత్తం పదిహేను మంది సభ్యులుగా సెలెక్ట్ చేయడం జరిగినది అని తెలిపారు. నూతనంగా ఎన్నికైన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ స్కూల్ అభివృద్ధి కోసం పాటుపడతానని, స్కూల్ రాని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు తో మాట్లాడి రోజూ స్కూల్ కువచ్చే విధంగా చేస్తానని తెలియ చేసారు. నాకు సహకరించిన గ్రామ పెద్దలు, గ్రామస్థులు, తల్లి,దండ్రులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా కుట్టు మెషిన్ పంపిణి కార్యక్రమం



**సింగరాయకొండ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** కొండపి నియోజకవర్గం సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ యువనాయకులు మాగుంట రాఘవ రెడ్డి ఏర్పాటు చేసిన మాగుంట చారిటబుల్ ట్రస్ట్ మరియు సింగర్ కంపెనీ ఆధ్వర్యంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మహిళలలకు కుట్టు మెషిన్ పంపిణి కార్యక్రమం జరిగింది.మహిళా సాధికారత లో భాగంగా ఈ విడత లో 24 ఉచిత కుట్టు మెషిన్ సెంటర్లు ను ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం వ్యాప్తంగా ఏర్పాటు చేసినారు. అందులోని ఊళ్లపాలెం శిక్షణ కేంద్రం లో కుట్టు మెషిన్ పంపిణి కార్యక్రమంలో 18 మంది శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలలకు కుట్టు మెషిన్ లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఊళ్లపాలెం సర్పంచ్ పాకనాటిఅనసూర్యమ్మ రోటరీ క్లబ్ కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు శ్రీ సాగర్ రెడ్డి శ్రీ మోటుపల్లి కిషోర్,స్థానిక టి డి పి నాయకులు సాయిరెడ్డి మురళి, కానాల బాలాజీ, నూతలపాటి కృష్ణ చైతన్య, అక్కల ప్రసాద్ రెడ్డి, ధన్యాసి హరిబాబు మరియు పలువురు నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# పోలవరంలో విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఏకగ్రీవ ఎన్నిక



**గూడూరు 08 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** కృష్ణాజిల్లా గూడూరు మండల పరిధిలోని పోలవరం గ్రామంలో ఎంపీయుపి స్కూల్లో గురు వారం మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యా కమిటీ చైర్మన్ గా కారుపర్తి చిన్నం ఉలక్కి , వైస్ చైర్మన్‌గా గెడ్డం కీర్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు హెచ్ ఎం బొప్పన విజయలక్ష్మి తెలిపారు. ఏకగ్రీవ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి స్వీట్స్ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా
# కంప్యూటర్‌ల వితరణ





**కలిదిండి, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక) :** కలిదిండి మండలం ఆవకూరు గ్రామ పంచాయితీ పరిధిలోని ఎంపీపీ ఎస్ ఆవకూరుకు నార్త్ ఆంగ్లియా ఎడ్యుకేషన్ ఇండియా సిఎస్ఆర్ ఫ్రెండ్ సౌజన్యంతో కంప్యూటర్ 6, ఇన్వెటర్ 1, ప్రింటర్ 1, టేబుల్స్ 6, చైర్స్ 6, అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ నుండి పరసా శివప్రసాద్, నున్న సుధీర్ కుమార్, కే ఆనంద్, వి. నరేంద్ర, ఎం సురేష్ హాజరయ్యారు. సంస్థ ప్రతినిధులలో ఒకరైన పరసా శివప్రసాద్ స్వగ్రామం ఆవకూరు కావడంతో చదువుకున్న స్కూల్ చదువుకున్న స్కూల్ కి ఈ విధంగా చేయూత నివటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ఎన్. నరసయ్య, సిహెచ్ పార్వతి, ఎన్ చంద్రకళాధరరావు, శ్రీనివాసరావు, షణ్ముఖ, సీతాపతి గుప్తా, జట్టు వీర వెంకట సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మేకా రామారావు మాట్లాడుతూ ఈ విధంగా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థకు వారి ప్రతినిధులకు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా పాఠశాల నిర్వహణ కమిటీ ఎన్నికలు



**ఆగిరిపల్లి ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) ;** ఆగిరిపల్లి మండలం లో ఈరోజు 50 ప్రభుత్వ పాఠశాలలో 49 పాఠశాల లకు విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహించారని కేవలం ఒక "అడవి నెక్కలం"పాఠశాలలోనే తగిన కోరం లేక ఎన్నికలు నిలిపివేయబడ్డాయని మండల విద్యాధికారి వన్ సర్వేశ్వరరావు తెలియజేశారు .ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ మె%శీ%బర్లు గా 24 మంది ఎన్నుకోబడ్డారని అందులో చైర్మన్ గా ఆవుల నరేష్, వైస్ చైర్మన్ గా భట్టుమర్తి స్రవంతి ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారని ప్రధానోపాధ్యాయురాలు పుష్పలత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, ఆగిరిపల్లి సర్పంచి లక్ష్మీ విక్టర్ బాబు పాల్గొన్నారు అని మరియు పోలీస్ శాఖ వారు కూడా తగిన భద్రత కల్పించి సహకరించారని ఎంఈఓ 2 ఆనంద్ కుమార్ తెలియజేశారు. శోభనాపురం ఎంపీ యూపీ పాఠశాల లో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలలో చైర్మన్ గా దాసరి రాంప్రసాద్, వైస్ చైర్మన్ గా చెన్నూరి ధనలక్ష్మి ఎన్నికైనారని, బొద్దనపల్లి ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఎన్నికలలో చైర్ పర్సన్ గా అలవాల శిరీష, వైస్ చైర్ పర్సన్ గా మిక్కిలి సౌందర్య ఎన్నికైనరని వారికి శోభనాపురం సర్పంచి నక్కనబోయిన వేణు ఆయా పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ వారి గూడెం పాఠశాల లో ఏకగ్రీవంగా జరిగిన చైర్ పర్సన్ గా రాణి మేకల శివ నాగ మల్లేశ్వర రావు, వైస్ చైర్ పర్సన్ గా చౌటపల్లి ప్రియాంకలను కమిటీ సభ్యులందరూ ఎన్నుకున్నారని, పాఠశాలకు అవసరమైన జెండా దిమ్మను నిర్మించుటకు నూతనముగా ఎన్నికైన చైర్ పర్సన్ రాణి మేకల శివనాగ మల్లేశ్వరరావు తన సొంత నిధులతో వెచ్చించి జండా దిమ్మను నిర్మింప చేస్తానని హామీ ఇచ్చారని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారని వంశీ విశిష్ట తెలియజేశారు

# నిజమైన లబ్దిదారులకే టిడ్కో ఇళ్ల హక్కుపత్రాలు జారీ

## చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్, టిడ్కో ఇళ్లు పరిశీలించిన నారాయణ, ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక):** టిడ్కో ఇళ్ల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని, వాటిల్లో నిజమైన లబ్ధిదారులకు మాత్రమే హక్కు పత్రాలు జారీ చేస్తామని తెలిపారు రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ, మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గేటెడ్ కమ్యునిటీల స్థాయిలో టిడ్కో ఇళ్ల ప్రాంగణాలు అభివృద్ధి చేస్తున్నామని, మార్చి చివరి నాటికి అన్ని హంగులతో వాటిని లబ్ధిదారులకు అందిస్తామని వారిద్దరు వెల్లడించారు. గురువారం చిలకలూరిపేటలో అన్న క్యాంటీన్ భవనం, టిడ్కో గృహ సముదాయాన్ని మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించారు. తొలుత చిలకలూరిపేట ఎన్ఆర్టీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్ భవనాన్ని పరిశీలించారు. పనుల పురోగతి, వసతులపై అధికారులతో మాట్లాడారు. అనంతరం టిడ్కో గృహ సముదాయంలో ఇళ్లను పరిశీలించారు. అందులో నివసిస్తున్న లబ్ధిదారులతో మాట్లాడారు. చిలకలూరిపేట నుంచి టిడ్కో గృహ సముదాయం, కమ్మవారిపాలెం మీదుగా నరసరావుపేట వెళ్లేందుకు ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నారాయణ ఆగస్టు 15న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా 100 అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మిగిలిన 103 క్యాంటీన్లను ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెస్తామన్నారు. అందులో భాగంగా చిలక లూరిపేటలోని 3 అన్న క్యాంటీన్ భవనాల్లో చక్కగా పనులన్నీ పూర్తి చేశారని.. అధికారులను అభినందించారు. అలానే చిలకలూరిపేటలో పేదలు ఉన్నారని ఆనాడు మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు కోరడంతో 5 వేల టిడ్కో ఇళ్లు మంజూరు చేశామని, షీర్‌వాల్ టెక్నాలజీతో నిర్మాణం చేపట్టామని తెలిపారు. సాధారణం కంటే చదరపు అడుగుకు 100-200 రూపాయల ఎక్కువ ఖర్చు అయినా ఎక్కువకాలం దృఢంగా ఉండాలనే ఆ టెక్నాలజీని ఎంచుకున్నామని.. దానికి కూడా పేర్లు పెట్టిన అదే వైకాపా నేతలు గడిచిన అయిదేళ్లలో పేదలకు ఇళ్ల నిర్మాణం విషయంలో ఏం చేశారో దేశం మొత్తం చూసిందని ఎద్దేవా చేశారు మంత్రి నారాయణ. పైగా నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే తలపెట్టిన ఇళ్ల నిర్మాణం మొత్తాన్ని నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ ప్రభుత్వంలో కొన్నిచోట్ల 4 గోడలు కట్టి స్లాబులు వేశారని, మనిషి పడుకోవడానికి కూడా సరిపోవని వైసీపీ ఎమ్మెల్యేనే కామెంట్ చేశారన్నారు. ఇప్పుడు తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో పేదలకు ఆత్మగౌరవంతో ఉండేలా సకల వసతులతో టిడ్కో ఇళ్లు పూర్తిచేసి అందించే అవకాశం



లభించిందన్నారు. చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయానికి పాఠశాల, ఆస్పత్రి, కమ్యూనిటీ హాల్ కావాలని ప్రత్తిపాటి కోరారని, ఈ మూడింటిని మంజూరు చేశానన్నారు. మార్చి నెలాఖరులోగా వాటన్నింటినీ పూర్తి చేస్తామని చెప్పారు. ఈరోజు నుంచే రోడ్లను శుభ్రం చేయడం, నీటిని సరఫరా చేయడం, వీధి దీపాలను నిర్వహించడం చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించామన్నారు. దీన్ని మంచి గేటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు, వసతులు కల్పిస్తామన్నారు. వాస్తవానికి తాము 300 చదరపు అడుగులకు ప్రణాళిక తయారు చేశామని, అయితే కొంతమంది 300 అడుగుల్లో బెడ్‌రూమ్ చిన్నది వస్తుందని తమ దృష్టికి తీసుకొచ్చారని, కొంచెం బెడ్‌రూమ్ పెద్దది కట్టండి.. మేము డబ్బులు కట్టుకుంటామని కోరారని, వారి కోరిక మేరకు 360 చదరపు అడుగులు పెట్టామన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వమని.. అందుకే అయ్యే డబ్బులను తాము కట్టుకుంటామని కొంతమంది కోరారని.. ఆ విధంగానే కట్టామన్నారు. 300 చ.అడుగుల వారికి ఉచితంగా ఇస్తామని, 360, 430 చదరపు అడుగుల బెడ్‌రూమ్‌లను వారి కోరిక మేరకే కట్టామని, అందుకయ్యే డబ్బులను కట్టుకోక తప్పదన్నారు. అనంతరం మాట్లాడిన మాజీమంత్రి ప్రత్తిపాటి టిడ్కో ఇళ్ల గృహసముదాయంలో నివసిస్తున్న వారికి ఇవాళ ఒక పండగ దినమని, మంత్రి నారాయణ వరాలు కురిపించారన్నారు. ఆస్పత్రి,





పాఠశాల, కమ్యూనిటీ హాల్.. మంజూరు చేయడంపై ధన్యవాదాలు తెలిపారు. ఆనాడు మంత్రి నారాయణ చేతుల మీదుగానే ఎలక్ట్రానిక్ డ్రా తీసి 4,512 టిడ్కో ఇళ్లను కేటా యించామన్నా రు. మరో 1008 ఇళ్లు 58 శాతం పూర్తయ్యాయని, మొత్తం 5,520 ఇళ్లలో నిరుపేదలు ఉండేందుకు వీలుగా ఆనాడు నారాయణ చేతుల మీదుగా దీన్ని ప్రారంభించా మన్నారు. అతి తక్కువ సమయంలో నిర్మాణం చేశామని, ఈరోజుకీ కూడా భవనాల్లో ఎక్కడా కూడా చిన్న క్రాక్ కూడా కనిపించడం లేదన్నారు. గత పాలకులు రంగులు వేసుకున్నారు... పోయారన్నారు. రంగులు పిచ్చి తప్ప పేదవాడి ఇంటి కల నెరవేరుద్దామనే ఆలోచన గత పాలకులకు లేదన్నారు. ఇక్కడ నివసించే వారు గర్వపడే విధంగా కొత్త నగరాన్ని అభివృద్ధి చేయబోతున్నామని వివరించారు. నిజమైన లబ్దిదారులకే ఇళ్లను కేటాయిస్తామన్నారు.

ఇంటిలో ఎవరుంటే వారికే హక్కు ఇస్తామని, అమ్మినవారికే హక్కు లేదని, అద్దెకు ఇచ్చిన వారికి కూడా హక్కు లేదని, ఎవరైతే చేరిపోతారో వారికి హక్కు ఇవ్వబోతున్నామని, 300 చదరపు అడుగుల ఇళ్లను ఉచితంగా ఇస్తామన్నారు

# బయో డీజిల్ అక్రమ విక్రయాలపై సమాచారం లేదా ?

## - తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక):** పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ నిబంధనలు పాటించకుండా అనధికార బయో డీజిల్ విక్రయాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి తెలియదా, "రవాణా ప్రయోజనాల కోసం హై-స్పీడ్ డీజిల్‌తో కలపడం కోసం బయో-డీజిల్ అమ్మకానికి సంబం ధించిన మార్గదర్శకాలు-2019" బయోడీజిల్ అమ్మకాలను విస్తృతంగా కవర్ చేయలేదనేది నిజమేనా, అలా అయితే దాని వివరాలు దానికి గల కారణాలు, పరిస్థితిని మెరుగుపరిచేందుకు తీసుకొంటున్న చర్యల వివరాలు తెలుపగలరు అని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. అందుకు సమాధానంగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖా సహాయ మంత్రి సురేష్ గోపి సమాధానం ఇస్తూ దేశంలో బయోడీజిల్ పేరుతో అనధికారికంగా బయోడీజిల్‌ను విక్రయించడం, పెట్రోలియం ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నట్లు ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు అందుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే "రవాణా ప్రయోజనాల కోసం హై-స్పీడ్ డీజిల్‌తో కలపడం కోసం బయోడీజిల్ అమ్మకానికి మార్గదర్శకాలు-2019" జారీ చేసిందని తెలియజేసారు. ఈ మార్గదర్శకాలు బయోడీజిల్ విక్రయాలను నియంత్రణలో ఉంచుతాయని, బయోడీజిల్‌ను విక్రయించే రిటైల్ అవుట్‌లెట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అధికారం ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు కూడా అనధికారకంగా, అక్రమ బయోడీజిల్ తయారీ ప్లాంట్లు, నిల్వ, పంపిణీ యూనిట్లు, రిటైల్ అవుట్‌లెట్‌లను తనిఖీ చేయడం తోపాటుగా స్వాధీనం చేసుకోవడానికి అధికారం ఉంటుందని అన్నారు. అంతే కాకుండా బయోడీజిల్ అక్రమ విక్రయాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సలహా ఇస్తూ పెట్రోలియం మంత్రిత్వ శాఖ నుంచి అన్ని రాష్ట్రాలకు లేఖలు రాయడం జరిగిందని తెలియజేసారు. దేశంలో బయోడీజిల్ పేరుతో విక్రయించబడుతున్న అక్రమ పెట్రోలియం ఉత్పత్తులను విక్రయించకుండా నిరోధించడానికి చమురు మార్కెటింగ్ కంపెనీల అధికారుల తోపాటుగా రాష్ట్ర ప్రభుత్వాలు అనేక తనిఖీలు, దాడులు నిర్వహించాయని తెలియజేసారు.

# ఎపిఈసెట్ లో మొత్తం 20,969 సీట్లు భర్తీ

## ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్



**విజయవాడ,ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక):** ఇంజనీరింగ్ రెండో సంవత్సరం ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈసెట్ 2024 తుదిదశ సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు, ప్రవేశాల కన్వీనర్ గుమ్మల గణేష్ కుమార్ తెలిపారు. గురువారం సీట్ల కేటాయింపును విడుదల చేసామని ఈ నెల 9 నుండి 13వ తేదీ లోపు విద్యార్థులు అయా కళాశాలల్లో వ్యక్తిగత అన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు కళాశాలలో కూడా నమో దు కావలసి ఉందన్నారు. తుదిదశ ప్రవేశాల అనంతరం 240 కళాశాలలలో 41922 సీట్లు ఉండగా , 20969 భర్తీ అయ్యా యన్నారు. 19 విశ్వవిద్యాలయ కళాశాలల్లో 2181 సీట్లు ఉండగా 1823 మంది సీట్లు పొందారన్నారు. 221 ప్రవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో 39741 సీట్లుకు గాను 19146 సీట్లు భర్తీ చేసామని గణేష్ కుమార్ వివరించారు. ఎపిఈసెట్ 2024 లో 32,881 మంది అర్హత సాధించగా, తుది దశ కోసం 2128 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 2098 మంది అర్హత పొందారు. అయితే తుది దశలో అడ్మిషన్లు పొందిన సంఖ్య 4,890గా ఉంది. కళాశాలల యాజమాన్యాలు ఆగస్టు 14లోపు భర్తీ అయిన సీట్లు, విద్యార్థుల వివరాలను సాంకతిక విద్యా శాఖకు పొందుపరచవలసి ఉందని కన్వీనర్ వివరించారు.

## నూతన కోసిగి మండల తాహశీల్దార్ నిత్యానంద్ రాజు బాధ్యతలు చేపట్టారు





**కర్నూలు ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ ఛాంబర్ నందు ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ కి పుష్ప గుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసిన కోసిగి నూతన తాహశీల్దార్ నిత్యానంద్ రాజు .ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరానే లక్ష్యం

**విద్యుత్ ప్రమాదాల నివారణపై విస్తృత అవగాహన -ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ను తగ్గించండి -విద్యుత్తు బకాయిలను వసూలు చేయండి -ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ పై అవగాహన పెంపొందించండి-సమీక్షా సమావేశంలో సిఎండి కె.సంతోష రావు**



**తిరుపతి, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయాలనే లక్ష్యంతో అధికారులు విధులు నిర్వహించాలని ఎపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు కోరారు. తిరుపతిలోని ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సంస్థ అధికారులతో ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అధికారులు, సిబ్బంది మెరుగైన సేవలను అందించాలన్నారు. విద్యుత్ అంతరాయాలపై సర్కిల్, డివిజన్, సబ్-డివిజన్, సెక్షన్ స్థాయిల్లో సంబంధిత అధికారులు నిరంతరం సమీక్షిస్తూ, వాటిని పూర్తిస్థాయిలో నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారులకు సేవలందించడంలో అలసత్వాన్ని దరిచేరనీయవద్దని హెచ్చరించారు. సంస్థ పరిధిలో విద్యుత్ ప్రమాదాల నివారణకు వినియోగదారుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం వుందన్నారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లకు దూరంగా వుండాలని, వర్షం కురిసే సందర్భాల్లో విద్యుత్ స్తంభాలను తాకరాదనే అంశాలపై వినియోగదారులకు అవగాహన వుండాలన్నారు. అదేవిధంగా రైతుల పొలాల్లో లూజు లైన్లను గుర్తించినట్లయితే వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ అంశాలపై జన సమూహం ఎక్కువగా వుండే ప్రాంతాల్లో తరచూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు సూచించారు. సోలార్ విద్యుత్ వినియోగంపై వినియోగదారులను చైతన్యవంతం చేయాలని కోరారు. రైతులకు వ్యవసాయ విద్యుత్ సర్వీసులను త్వరితగతిన విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా అన్ని కేటగిరీల సర్వీసులను సకాలంలో విడుదల చేయాలని సూచించారు. సంస్థ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్స్ ను తగ్గించేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్ ఫార్మర్లు మరమ్మతుకు గురైతే వెంటనే మార్చాలని ఆదేశించారు. ట్రాన్స్ ఫార్మర్ల ఫెయిల్యూర్స్ ఎక్కువగా వున్నట్లయితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా సంస్థ పరిధిలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ వున్న విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ఎపిఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ ను సరళతరంగా వుండే విధంగా అభివృద్ధి చేశామని, ఈ అంశంపై వినియోగదారుల్లో అవగాహన పెంపొందించాలన్నారు. వినియోగదారులు గూగుల్ ప్లేస్టోర్ ద్వారా మొబైల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని, సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని వివరించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం, చాట్ బోట్, 91333 31912 నంబరుతో వాట్సాప్ చాట్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ఫైనాన్స్(ఎఫ్ఎసి) వై. లక్ష్మీ నరసయ్య, డైరెక్టర్/ప్రాజెక్ట్స్ (ఎఫ్ఎసి)పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కె. ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, పి. హెచ్. జానకిరామ్, కె. ఆదిశేషయ్య, ఆర్. పద్మ, ఎన్. శోభావాలెంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణారెడ్డి, మురళి, శ్రీకాంత్, సురేంద్ర రావు, శ్రీనివాసులు, ఇస్మాయిల్, సూపరింటెండింగ్ ఇంజనీర్లు సురేంద్ర నాయుడు, విజయన్, రమణ, ఉమాపతి, సంపత్ కుమార్ తో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు



**ఎమ్మిగనూరు,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కందనాతి గ్రామం లో పాఠశాల యాజ మాన్య కమిటీ ఎన్నికల విధులకు ఇద్దరు పోలీసులు బైక్ పై వెళ్ళుతున్నా గురువారం రూరల్ ఏఎస్ఐ బాలనాయక్. పోలీస్ సర్వేశ్వర్ రెడ్డి లకు మార్గ మధ్యలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ఇద్దరు కి తీవ్ర గాయాలకు గురయ్యారు. ఏఎస్ఐ బాల నాయక్ కాలు విరిగింది. పోలీస్ సర్వేశ్వర్ రెడ్డి కి కాళ్ల కి తీవ్ర గాయాలకు గురయ్యారు. రోడ్డు ప్రమాదాలు గురైన ఇద్దరు ని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# మర్రిపాడులో ప్రశాంతంగా స్కూల్ చైర్మన్ ఎన్నికలు

**విద్యా కమిటీ చైర్మన్ గా ఓరుగంటి రమణయ్య అలియాస్ (చిన్నా జనసేన).- వైస్ చైర్మన్ గా సౌమ్య- సమావేశంలో సమస్యలపై ప్రస్తావన.**



**మర్రిపాడు,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రంలోని మర్రిపాడు గ్రామంలో గురువారం స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. విద్యా కమిటీ చైర్మన్ ఓరుగంటి రమణయ్య అలియాస్ (చిన్నా జనసేన), వైస్ చైర్మన్ సౌమ్య లను 24 మంది కమిటీ మెంబర్లు ఎన్నికలు నిర్వహించి ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ మెంబర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల కమిటీ సమావేశంలో విద్యార్థినీలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని వాటిని స్కావెంజర్ క్లీన్ చేసి పరిశుభ్రంగా ఉంచాలని పాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు, చైర్మన్ ,వైస్ చైర్మన్ దృష్టికి కమిటీ మెంబర్లు తీసుకొచ్చారు. పాఠశాలకు నాడు నేడు కింద నిధులు ఎంత మంజూరయ్యా యని వారిని ప్రశ్నించారు. పాఠశాల మైదానంలో అపరిశుభ్రంగా ఉన్నాయని పాములు ,తేళ్లు వస్తు న్నాయని మైదానంలో గడ్డి మందు ద్వారా పిచ్చికారి చేయాలని సూచించారు. పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నెలకొకసారి ఏర్పాటు చేయాలని పాఠసా ల కమిటీ మెంబర్లు కోరారు.

ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులతో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అంటూ కమిటీ మెంబర్లు ఆరా తీశారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,కమిటీ మెంబర్లకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ ఐ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పోలీస్ బంద బోస్తు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల ఎన్నిక ఎంఈఓ



**అద్దంకి ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీల (విద్యా కమిటీల) ఎన్నికను గురువారం అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బి సుధాకర్ తెలిపారు వారు మాట్లాడుతూ ఎన్నికల నియమాలను పాటిస్తూ అన్ని పాఠశాలల్లో విద్యా కమిటీ లకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటు హక్కు కల్పించి చైర్మన్ వైస్ చైర్మన్ గా కొంతమంది కమిటీల సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ ఎన్నిక సందర్భంగా ఎంపియుపి పాఠశాల సత్రం బడి నందు పాల్గొని విద్యా కమిటీ ఎన్నికను ఎలాంటి సంఘటన జరగకుండా ప్రశాంతత వాతావరణంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పాఠశాలకు చైర్మన్ వేలూరు ఫణి కుమార్ వైస్ చైర్మన్ కుంచాల అంజలి 21 మంది కమిటీ సభ్యుల లను ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది .

ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణం చేయించారు ఎంఈఓ ఎన్నికైన కమిటీని అభినందించి మీ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామారావు ఉపాధ్యాయులు బాబురావు వేదవతి ధనలక్ష్మి కొండమ్మ కవిత లక్ష్మి జయ కుమారి స్వర్ణలత ఈ ఓ ఆర్ టి లు కొంగల శ్రీనివాసరావు యోనా సిఆర్పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మనంపాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీల ఎన్నిక



**అద్దంకి ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** గురువారం బొమ్మనంపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీని ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస మూర్తి తెలిపారు పాఠశాల చైర్మన్ గా కంచర్ల అనిత వైస్ చైర్మన్ కుంచాల శ్రీను కమిటీ సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు తమ ఓటు హక్కు ద్వారా ఈ కమిటీని ఎన్నుకున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఎన్నికైన కమిటీ ఉన్నత పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి ఆర్ పి శంకర్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.మండల పరిషత్ పాఠశాల ఎస్సి నందు ప్రధానోపాధ్యాయుడు కోటేశ్వరరావు సిఆర్పి శంకర్ ఆధ్వర్యంలో విద్యా కమిటీకి ఎన్నిక నిర్వహించడం జరిగింది చైర్మన్ గా ఎర్ర మోతు శ్రీనివాసరావు వైస్ చైర్మన్ మనీషా మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

మండల పరిషత్ పాఠశాల హిందూ పాఠశాల నందు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీని ఎన్నిక ద్వారా ఎన్నుకున్నట్లు ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు చైర్మన్ బాబురావు వైస్ చైర్మన్ ఇంద్రవేణి మరి కొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు ఈ కమిటీ కి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు అభినందనలు తెలిపారు .

# ఏపీ సీఎం కి ధన్యవాదాలు తెలియజేసిన సోమశేఖర్ నాయుడు



**ఐరాల, ఆగస్టు 8 (ఆంధ్ర పత్రిక):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేసిన ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ కార్యని ర్వాహక కార్యదర్శి మోతుకూరి సోమశేఖర్ నాయుడు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలియజేసిన మోతుకూరి సోమశేఖర్ నాయుడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ రాష్ట్ర ప్రగతిని ముందుకు తీసుకెళుతున్న ఏపీ ముఖ్యమంత్రి. ఎన్నికల హామీలో భాగంగా నేతన్నలకు ఇంబర్స్మెంట్ అమలు, నేతన్నలకు 200 యూనిట్స్ ఉచిత విద్యుత్ వెంటనే అమలు. ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు. నేతన్నల ముఖములో ఆనందము చూడడమే లక్ష్యంగా హామీలను నెరవేరుస్తున్న ఏపీ ముఖ్యమంత్రి.

## నేడు అంగ ప్రదక్షిణ టోకెన్ల ఆన్‌లైన్ కోటా

**తిరుపతి, ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక):** ఆగస్టు 10 వ తారీఖునకు సంబంధించిన మొత్తం 250 అంగ ప్రదక్షిణ టోకెన్‌లను ఈ నెల 09 మధ్యాహ్నం 12 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి ఆన్‌లైన్‌లో అంగప్రదక్షిణం టోకెన్లను బుక్ చేసుకోవాలని టిటిడి కోరుతున్నది.



తిరుపతి జిల్లాకి నూతనంగా నియమితులైన గౌరవనీయులైన ఎస్పీ. సుబ్బరాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు



పాలసముద్రం మండలం కేజే పురం పంచాయతీ లోని" ఎస్ ఆర్ కండ్రిగ Z P H హై స్కూల్ నందు జరిగిన ఎస్.ఎం.సి. ఎన్నికలలో స్కూల్ చైర్మన్ గా ఎన్నికైన రంజిత్ కుమార్ కి శుభా కాంక్షలు

# కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు అభివృద్ధి చేస్తాం

## పశ్చిమ శాసనసభ్యులు సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక):** పశ్చిమనియోజకవర్గంలోని ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్ కు దీటుగా తీర్చిదిద్ది ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతుల అభివృద్ధికి కృషి చేస్తానని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) అన్నారు. గురువారం 45వ డివిజన్ కబేళా ప్రాంతంలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విచ్చేసి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేశారు. అనంతరం డిఐఈఓ సిఎస్ఎస్ఎన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, అధ్యాపకులతో ముఖాముఖి చర్చించి కళాశాల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. 200 మంది విద్యార్థులు ఉన్న కళాశాలలో అధునాతన ల్యాబ్ సౌకర్యం, ఫర్నిచర్, అదనపు తరగతులను నిర్మించి కళాశాల అభివృద్ధికి సహకరించాలని సుజనాచౌదరికి ప్రిన్సిపల్ షేక్ అహ్మద్, డిఐఈఓ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కళాశాలను పరిశీలించిన అనంతరం మౌలిక సదుపాయాల కల్పన, తరగతి భవనాల నిర్మాణానికి చర్యలు, ఆంగ్ల మాధ్యమం, డిజిటల్ తరగతుల ఏర్పాటుకు కృషిచేసి విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనాన్ని కూడ అందించి కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ కళాశాలను అభివృద్ధి చేస్తానని సుజనా హామీ ఇచ్చారు. సాధ్యసాధ్యాలను పరిశీలించి ,నెలలోపు మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని తక్షణమే తమ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులందరికీ అండగా ఉన్నారన్నారు. అడిగిన వెంటనే జూనియర్ ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి వరాల జల్లు కురిపించిన సుజనాకు అధ్యాపకులు విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు బొమ్మసాని సుబ్బారావు, బిజెపి మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, జనసేన నాయకులు బొమ్ము గోవింద లక్ష్మి, బొమ్ము రాంబాబు, తిరుపతి అనూష, తిరుపతి సురేష్,మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, పగడాల కృష్ణ, కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ లోఉన్న వేతన బకాయిలను ఇప్పించాలని మంత్రికి వినతి



**అద్దంకి, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** గురువారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పర్యటన లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీని సందర్శించారు ఈ సందర్భంగా ఒప్పంద అధ్యాపకులు (కాంట్రాక్టు లెక్చరర్స్) పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను ఒప్పంద అధ్యాపకులను రెన్యువల్ చేయించాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు వారు మాట్లాడుతూ మేము రెండున్నర దశాబ్దాలుగా ప్రభుత్వ కాలేజీ ల నందు విధులను నిర్వహిస్తున్నాము కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెంచడంలోనూ నూతన విద్యార్థులను ప్రభుత్వ కళాశాల నందు ప్రవేశించుట కొరకు కృషి చేస్తున్నాము మా కర్తవ్య నిర్వహణలోనూ ఉత్తీర్ణశాతం పెంచడంలో ప్రభుత్వ కళాశాలలను ముందు వరుసలో ఉంచుతున్నాము మాకు గత మూడు నెలల నుండి వేతన బకాయిలు చెల్లించకపోవడం చేత వైద్య ఖర్చులు కుటుంబ పోషణ కొరకు చాలా ఇబ్బంది పడుతున్నాము అని గత ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులర్ చేస్తామని మోసం చేసింది.

ఈ వ్యవస్థను తీసుకువచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావున మమ్మల్ని ముందుగా రెన్యువల్ చేసి పెండింగ్ లో ఉన్న వేతన బకాయిలను ఇప్పించాలని ఒప్పంద అధ్యాపకులైన కోటేశ్వ రమ్మ వరలక్ష్మి గురవయ్య కోటేశ్వరరావు తదితరులు మంత్రని కోరినారు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఇది రాష్ట్ర స్థాయి సమస్య కావున మీ విషయాలు అన్నింటిని పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని వారికి తెలియజేయడం జరిగినది .

# పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక):** మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం ఉత్తరాంధ్ర ఇన్చార్జి బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలు గురువారం స్థానిక చిట్టినగర్ సెంటర్లో 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షుడు పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేరాబత్తుల రమణ మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ కోసం బుద్ధా వెంకన్న ఎంతో కృషి చేస్తున్నారని, ఆయనకు మంచి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పశ్చిమ నియోజకవర్గంనకు తమ నాయకులు బుద్దా వెంకన్న ,నాగుల్ మీరా రెండు కళ్ళు వంటి వారిని ఆయన అన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం కోసం బుద్ధ వెంకన్న ,నాగుల్ మీరా సారధ్యంలో తాము కృషి చేశామని చెప్పారు. తెలుగుదేశం నాయకులు ఉప్పాడి రాము మాట్లాడుతూ కనకదుర్గ ఫ్లైఓవర్ నిర్మాణ సారథి బుద్దా వెంకన్న అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నగర నాయకులు మైలవరపు వీరబాబు, 48 వ డివిజన్ టిడిపి నాయకులు మద్దినేని చెంచయ్య, ఎస్.కె. నాగూర్ , ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె సుభాని, నెర్జి పోలయ్య , పిళ్లా సాయి, లొల్ల కరుణాకర్, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగు మహిళ నాయకురాళ్ళు ఈది పార్వతి, ఇలిపిళ్ళ లక్ష్మి ,వీర్ల వెంకటరమణమ్మ, లింగం వాణి పాల్గొన్నారు.

# 45వ డివిజన్‌లో సమస్యలను పరిష్కరించండి

## ఎమ్మెల్యే సుజనాకు జనసేన డివిజన్ అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి వినతి



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక):** స్థానిక 45వ డివిజన్‌లో వున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనాచౌదరికి 45వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు బొమ్ము గోవిందలక్ష్మి వినతిపత్రం సమర్పించారు. గురువారం 45వ డివిజన్‌లోని ఉర్దూ కాలేజీకి ఎమ్మెల్యే వచ్చిన సందర్భంగా ఆయనకు పూల మొక్క ఇచ్చి డివిజన్‌లోని సమస్యలను వివరించారు. 45వ డివిజన్ రోటరీ నగర్, బృందావన్ కాలనీ, కరెంట్ ఆఫీస్ రోడ్డు, భగత్ సింగ్ నగర్ రోడ్డు మరమ్మత్తుల గురించి వినతి పత్రంలో వివరించడం జరిగింది. అలాగే బృందావన కాలనీలో బాయ్స్ హాస్టల్ కి ఎదురుగా ఉన్న గవర్నమెంట్ స్థలంలో కమిటీహాల్ గత ప్రభుత్వంలో సగంవరకు కట్టి అసంపూర్తిగా వదిలి వేయడం జరిగిందని దాన్ని పూర్తిచేసి ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు.

అలాగే కరెంట్ ఆఫీస్ రోడ్డును గత ఐదు సంవత్సరాల నుంచి శంకుస్థాపన చేసి రోడ్డు వేయకుండా ఉండటం వల్ల స్థానిక ప్రజలు ఈ వర్షాకాల ంలో చాలా ఇబ్బంది పడుతున్నారని ఆ వినతి పత్రంలో ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే సుజనాచౌదరి స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని అతి త్వరలో ఈ పనులన్నీ పూర్తి చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొమ్ము రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 42వ డివిజన్‌లో ఘనంగా బుద్దా వెంకన్న పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పుట్టినరోజు సందర్భంగా గురువారం 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ ఆధ్వర్యంలో ఘనంగా బుద్దా వెంకన్న పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా పశ్చిమ నియోజకవర్గం టిఎన్‌టియుసి గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర, టిడిపి సీనియర్ నాయకులు కామా దేవరాజు పాల్గొని కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షులు ఇరపాని హనుమంతరావు, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ కార్య నిర్వహణ కార్యదర్శి రెహమాన్, పార్లమెంటు మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి మువ్వా విజయ, సీనియర్ నాయకులు బొల్లు అనుదిప్, ఉంగరాల సత్యనారాయణ, నాంపల్లి కోటేశ్వరరావు, అంకం ప్రకాష్, జస్వంత్, పోతల శీను, రైతు బజార్ వర్తక సంఘం సభ్యులు బోరిగొర్ల వెంకట్రావు యాదవ్, మూడమంచు ఆవులయ్య, శీలం శ్రీనివాసరెడ్డి, శేషాద్రి సూరిబాబు,రమణ, కన్నారావు, సత్యనారాయణ, శ్రీధర్, వాకాడ గోపి స్థానిక ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# నేటినుంచి శ్రీనన్న జన్మదిన సేవా వారోత్సవాలు

## శ్రీనన్నదళం రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 8, (ఆంధ్రపత్రిక):** మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు జన్మదిన సేవావారోత్సవాలు ఈనెల 9వ తేదీ నుంచి 15వ తేదీవరకూ నిర్వహించనున్నట్లు శ్రీనన్నదళం రాష్ట్ర అధ్యక్షులు పోతిన వరప్రకాష్ చెప్పారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన చేస్తూ ప్రజా నాయకులైన వెలంపల్లి పేరిట ఈ వారం రోజులూ రోజుకొక సేవాకార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు వెలంపల్లి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. శ్రీనన్న పట్ల నియోజకవర్గ ప్రజల్లో, నాయకుల్లో, కార్యకర్తల్లో చెక్కుచెదరని అభిమానం వుందన్నారు.

# రేణింగవరం విద్యా కమిటీ చైర్మన్‌గా శివరాత్రి వీరయ్య



**జె. పంగులూరు ఆగస్టు 8( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా జరుగు తున్న స్కూల్ కాంప్లెక్స్ విద్యా కమిటీ చైర్మన్ ల ఎన్నికలలో భాగం గా బాపట్ల జిల్లా జె. పంగులూరు మండలం రేణింగవరం గ్రామ అప్పర్ ప్రైమరీ స్కూలు విద్యా కమిటీ చైర్మన్ గా శివరాత్రి వీరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ . స్కూల్ కాంప్లెక్స్ కు కావలసిన కనీస అవసరాలను తీర్చడంలో ముందుం టానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గ్రామ నాయకులు బో రెడ్డి ఓబుల్ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 28 మంది డిఎస్పీల బదిలీలు ఉత్తర్వులు జారీ చేసిన డైరెక్టర్ జనరల్

**కొరిశపాడు ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక ):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ (డిజి) ద్వారకా తిరుమలరావు జివో నెంబర్ 42 ద్వారా 27 మంది డిఎస్పీల బదిలీ. చేశారు. 1.మహేశ్వరరావు అమలాపురం నుండి పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు 2.కె.వివర్మ కొత్తపేట నుండి సిఐడికి 3.ఎం వెంకటేశ్వరరావు ఇంటెలిజెన్స్ నుండి పోలవరంకు 4. ఎన్ నరేష్ కుమార్ రెడ్డి పోలవరం నుండి పోలీస్ హెడ్ క్వార్టర్ కు 5. సిహెచ్ శ్రీనివాసరావు దిశ ప్రకాశం నుండి గన్నవరం కు 6. కె వి మహేష్ వెస్ట్ గుంటూరు నుండి హిందూపురం కు 7.జి రామాంజనేయులు డి.ఎస్.పి వేయిటింగ్ నుండి బాపట్లకు 8. సిహెచ్ మురళీకృష్ణ బాపట్ల నుండి సిఐడి కి 9.రాయపాటి శ్రీనివాసరావు దిశా శ్రీకాకుళం నుండి ఒంగోలుకు 10. జి చెంచు ఆర్ ఎస్ ఏ ఎస్ టి ఎఫ్ నుండి నాయుడుపేటకు 11. విజయ్ కుమార్ వెయిటింగ్ నుండి లా అండ్ ఆర్డర్ తిరుమలకు 12.జె వెంకట నారాయణ సె బ్ నుండి తిరుపతికి 13. కే వెంకటాద్రి స్పెషల్ బ్రాంచ్ తిరుపతి నుండి రేణిగుంటకు 14.భవ్య కిషోర్ రేణిగుంట నుండి సౌత్ జోన్ రాజమండ్రి కి 15.రాజగోపాల్ రెడ్డి చిత్తూరు నుండి పోలీస్ హెడ్ క్వార్టర్ కు 16. పి రవిబాబు ఇంటెలిజెన్సీ నుండి కళ్యాణదుర్గం కు 17. బి వెంకట శివారెడ్డి అనంతపురం రిజర్వ్ నుండి పోలీసు హెడ్ క్వార్టర్లకు 18. డి సోమన్న సిఐడి నుండి ఆధోనికి 19. జే శివన్నారాయణ స్వామి ఆదోని నుండి పోలీసు క్వార్టర్ కు 20 పి శ్రీనివాసరెడ్డి పత్తికొండ నుండి పోలీసు హెడ్ క్వార్టర్ కు 21. ఎం యోగేంద్ర బాబు వెయిటింగ్ నుండి నంద్యాలకు 22. జి రవికుమార్ ఆర్ ఎస్ ఏ ఆర్ ఎస్ ఏ ఎస్ టీ ఎఫ్ నుండి పుత్తూరు కి 23.వెంపరాల శ్రీనివాసరావు పుత్తూరు నుండి సిఐడి కి 24. జి రాజేంద్రప్రసాద్ ఇంటెలిజెన్స్ నుండి మైదుకూరుకు 25.డి దేవకుమార్ వెయిటింగ్ నుండి కొవ్వూరు కి 26. వివి రమణ కుమార్ సిఐడి నుండి గూడూరు కి 27. వేణుగోపాల్ సిఐడి నుండి ఆత్మకూరు నెల్లూరుకి 28. ఎన్ కోటిరెడ్డి ఆత్మకూరు నెల్లూరు నుండి పోలీస్ హెడ్ క్వార్టర్ కు బదిలీ చేశారు. బదిలీ అయినా డిఎస్పి లు అందరూ వారికి కేటాయించిన స్థలాల్లో జాయిన్ అయి పోలీసు ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలని డైరెక్టర్ జనరల్ ఉత్తర్యులో పేర్కొన్నారు.

## రామచంద్రపురం జడ్పీ హైస్కూల్ ఛైర్ పర్సన్ రాజేశ్వరి



**ఎ.కొండూరు ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) :**ఎ. కొండూరు మండలం రామచంద్రపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పందిళ్ళ రాజేశ్వరి చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా మల్లాది కుటుంబ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎ. కొండూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుప్పాల శ్రీనివాసరావు, ఒంటేరు రామారావు, పంబి కోటేశ్వర రావు, పందిళ్ళ నాగరాజు, మరీదు శివకృష్ణ, వివిధ హోదాలో ఉన్న టీడీపీ,జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎ.కొండూరు మండలంలో 51 పాఠశాలల్లో ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికలు అత్యధికం ఏకగ్రీవం

## విలేకరులతో మాట్లాడుతున్న ఎంఈఓ 2 కేశవరావు



**ఎ.కొండూరు, ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలంలోని 51 పాఠశాలల్లో గురువారం జరిగిన స్కూల్ మెయింటినెన్స్ కమిటీ చైర్మన్ (ఎస్ఎంసి) ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి వివాదాలు, విభేదాలు లేకుండా అత్యధికంగా ఏకగ్రీవంగా జరిగినట్లు ఎంఈఓ 2 ఈ ఎల్ సి కేశవ రావు తెలిపారు. గురువారం ఆయన ఎ.కొం డూరు లో తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు,3 గురు కుల పాఠశాలలకు,4 అప్పర్ ప్రైమరీ, పాఠశాలలకు, 38 ప్రాథమిక పాఠశాలలకు ఎస్ఎంసి ఛైర్ పర్స న్ ఎన్నికలు జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన నియామవళి ప్రకారం ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలో ఛైర్ పర్సన్ తో పాటు, వైస్ ఛైర్ పర్సన్ ఇద్దరిలో ఒకరు మహిళ, మరొక రు బలహీన వర్గాల వారికి చెందిన వారిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులు చొప్పున పాఠశాలలో ఉన్న తరగతులకు అనుగుణంగా ఎన్నిక నిర్వహించడం జరిగింద న్నారు. రాబోయే రెండు సంవత్సరాల కాలానికి ఈ కార్యవర్గ కమిటీ పాఠశాల అభివృద్ధికి, డ్రాప్స్ అవు ట్స్ నివారణకు, పాఠశాల మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు, బడి బయట పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్చడం వంటి బాధ్యతలు నిర్వర్తిస్తారన్నారు. పాఠశాలల్లో కమిటీ సభ్యుల పిల్లలు చదివి నంత కాలం సభ్యులుగా ఉంటారని, చదువు పూర్తయిన తర్వాత కొత్తగా వచ్చే పిల్లల తల్లిదండ్రుల నుంచి కమిటీని ఎన్నుకుంటారన్నారు. ఈ కమిటీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గాను, ఒక ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు సభ్యులుగాను, స్థానిక వార్డు మెంబర్, సర్పంచ్, అంగన్వాడీ కార్యకర్త, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, ఏఎన్ఎం ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా ఉంటారన్నారు. వీళ్లు కాక ఇద్దరు సభ్యులను పూర్వ విద్యార్థులను, పాఠశాల అభివృద్ధికి కృషి చేసే వారిని, దాతలను, స్వచ్ఛంద సేవా సంస్థల నుండి, ఎన్నుకోవడం జరుగుతుందని ఎంఈఓ 2 కేశవరావు తెలిపారు.

# కృత్తివెన్ను పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి

## కృత్తివెన్ను మండల ప్రెసిడెంట్ పిన్నెంటి రత్తయ్య



**కృత్తివెన్ను ,ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** కృత్తివెన్ను పాఠశాల అభివృద్ధి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య అన్నారు. గురువారం లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ కొప్పర్తి భాస్కరరావు వైస్ చైర్మన్ గొడవర్తి శ్రీదేవి మరియు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రత్తయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు విద్యార్థులకు అవసరమైన వసతులు మొదలైన వాటిపై దృష్టి పెట్టాలన్నారు. కమిటీ సభ్యులందరూ పాఠశాలను కనీసం నెలకు రెండు సార్లు అయినా పర్యవేక్షించాలన్నారు. యాజమాన్యం కమిటీ ఏ ఏ అంశాలపై పనిచేస్తుందనే విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి పాఠశాల అభివృద్ధి కోసం తమవంతుగా భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో విద్యా వ్యాప్తి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నామన్నారు. బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి పెడన నియోజకవర్గ కూటమి శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సారథ్యంలో అద్భుతంగా పనిచేసి అద్భుతమైన ఫలితాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు చౌదుల కృష్ణ కొప్పర్తి రంగారావు అందే పెదకాపు పాలపర్తి తాతాజీ కొప్పర్తి ఏసు చిలంకుర్తి శివకృష్ణ జనసేన నాయకులు కొప్పర్తి శివ, ఎలుగుబంటి కృష్ణ పులగం సత్యనారాయణ కొప్పర్తి శివ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చామన గంగాజలం తెలుగుదేశం జనసేన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెదతుమ్మిడి జడ్.పి.హెచ్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌గా ముత్యాలమురళి



**కృత్తివెన్ను ,ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** గురువారం నాడు జరిగినటువంటి పెదతుమ్మిడి జడ్పీహెచ్ హై స్కూల్ నందు విద్యా కమిటీ ఎన్నికల సందర్భంగా నూతనంగా విద్యా కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల మురళి ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పెదతుమ్మిడి గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్ల శ్రీను తెలుగుదేశం యువ నాయ కులు బొల్లా సురేష్ మురాల దుర్గా నాగేశ్వరావు జనసేన నాయకులు బోయిన మణి కుమార్ నాయుడు అల్లం మధుసూదన్ రావు తదితరులు ఈ కార్యక్ర మంలో పాల్గొని ఈ విద్యా కమిటీ ఎన్నికల ప్రక్రియని విజయవంతంగా ఏకగ్రీవంగా చేసినారు.

# అబాకస్‌ను అంక గణితంలో బోధించడంలో మెరుగైన ఫలితాలు

## జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ ఎండి మున్ను





**గుంటూరు , ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** అబాకస్ ను సంఖ్యా వ్యవస్థ మరియు అంకగణితం బోధించడంలో ఉపయోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చుని జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను అన్నారు గురువారం ఉదయం ప్రపంచ అబాకస్ దినోత్సవ సందర్భంగా జైన్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ పురాతన ప్రపంచంలో అబాకస్ లు ఒక ఆచరణాత్మక గణన సాధనమని అన్నారు తమ విద్యాసంస్థలో అబాకస్ ద్వారా గణితంలో అద్భుతమైన విజయాలు సాధిస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి ఇలాంటి అబాకస్ వంటి విద్య ఎంతో ఉపయోగపడుతుందని మహమ్మద్ మున్ను చెప్పారు. గణితంలో సంక్లిష్టమైన అంశాలను తెలుసుకొని స్వతంత్ర పరిశోధనలు నిర్వహించేలా ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అబాకస్ ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. మారుతున్న సాంకేతిక నైపుణ్యాలను తీసుకొని వాటిని విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టి విద్యార్థులను అత్యున్నతులగా తీర్చిదిద్దడంలో తమ జైన్ హై స్కూల్ ముందు వరుసలో ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి కనకదుర్గ ఇంకా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులకు రైస్ వితరణ చేసిన శ్రీరాం సాయి ప్రసాద్



**జగ్గయ్యపేట,ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట పట్టణంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు రైస్ ను అందజేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ రైస్ తరలిస్తున్న వాహనానికి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చక్కా సుధాకర్,రామారావు, వంశీ కృష్ణ, రాజాబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల నందు భోజనశాలను ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయిస్తాను

## మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి ,ఆగస్టు8( ఆంధ్రపత్రిక): గురువారం పట్టణంలో పర్యటనలో భాగంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రభుత్వ కళాశాలను సందర్శించి విద్యార్థులు అధ్యాపకుల నుండి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వరమ్మ అధ్యాపకులు కళాశాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారు మాట్లాడుతూ కళాశాల నందు 250 మంది పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉన్నారు వీరికి మధ్యాహ్నం భోజనం చేయడానికి భోజనశాల (డైనింగ్ హాల్ )లేక చాలా ఇబ్బంది పడుతున్నారని కళాశాల నందు ఉన్న ఆర్వో ప్లాంట్ మూతపడడం వలన విద్యార్థులకు త్రాగునీటి కొరకు ఇబ్బంది పడుతున్నారని ఒకేషనల్ గ్రూప్ చదివే విద్యార్థులు కొరకు కంప్యూటర్ ల్యాబ్ ఉండాలని దాని కొరకు 10 కంప్యూటర్స్ ఏర్పాటు చేయించాలని కళాశాల పరిధిలో ఉన్న మట్టి దిమ్మలను శిథిలమైన పాత కళాశాల భవన గోడలు ఉండడం ద్వారా విద్యార్థులు ఆటలు ఆడుకునేందుకు అసౌకర్యంగా ఉందన్నారు.

పలు సమస్యలను మంత్ర దృష్టికి తెచ్చినారు మంత్రి వెంటనే స్పందించి ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు ఇబ్బంది లేకుండా ఎంపీ నిధుల ద్వారా భోజనశాలను త్రాగునీరు సౌకర్యం కోసం ఆర్వో ప్లాంట్ ను వెంటనే ఏర్పాటు చేస్తానని చెప్పడం కళాశాల పరిధిలో ఉన్న మట్టి దిమ్మలను పాత భవన గోడలను తొలగించుటకు చర్యలు తీసుకొనుటకు అద్దంకి మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ ను ఆదేశించారు మా సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరిస్తామని తెలియజేసిన మంత్రి కి కళాశాల ప్రిన్సిపాల్ కె రాజేశ్వరమ్మ అధ్యాపకులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు .

# రియల్ ఎస్టేట్ రంగ సమస్యల పరిష్కారానికి త్వరలో ఉన్నత స్థాయి సమీక్ష

## నెరెడ్కో ప్రతినిధులతో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్



విజయవాడ,ఆగస్టు8(ఆంధ్రపత్రిక): రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. నిర్మాణ రంగంపై లక్షలా ది మంది కార్మికులతో పాటు, పలు ఇతర రంగాలు కూడా ఆధార పడి ఉన్నాయన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నెరెడ్కో) ప్రతినిధుల బృందం గురువారం సచివాల యంలో మంత్రిని కలిసి తమ పరిశ్రమ ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలను ప్రస్తావించారు. దాదాపు అరగంటలకు పైగా జరిగిన సమావేశంలో నెరెడ్కో ప్రతినిధులు గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విభిన్న విధానాల పట్ల తమ అసంతృప్తిని వ్యక్త పరిచారు. అమరావతి ప్రాంతంతో సహా రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగాన్ని ఇక్కట పాలు చేసారని నెరెడ్కో రాష్ట్ర అధ్యక్షుడు గద్దె చక్రధరరావు మంత్రి అనగాని దృష్టికి తీసుకువచ్చారు. భూసర్వే పేరిట ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాలను రద్దు చేయాలని కోరారు. ఎల్ పిఎం నెంబర్ విధానం వల్ల ఎటువంటి ఉపయోగం లేదని, దీని వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని వివరించారు. నాలా (నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్మెంట్) పన్నును గణనీయంగా పెంచుతూ పోతున్నారని దానిని హేతుబద్దం చేయాలని సెంట్రల్ జోన్ అధ్యక్షుడు సందీప్ మండవ కోరారు. ఉమ్మడి అభివృద్ధి ఒప్పందం (జెడిఎ) కోసం రిజిస్ట్రేషన్ ఛార్జీలు మినహాయింపుతో డెవలపర్లపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని విన్నవించారు. కనీసం ఒక సంవత్సరం పాటు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచకుండా చూడాలని రాష్ట్ర కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు కిరణ్ పరుచూరి అన్నారు. జాయింట్ డెవలప్మెంట్ ప్రాజెక్టలను ప్రోత్సహించేలా నిబంధనలు సరళీకరించాలన్నారు. వ్యవసాయ భూమిని గృహ వినియోగ అవసరాలకు మార్చే సమ యంలో భూమి లెక్కింపును ఎకరాలలో తీసుకోవాలని నెరెడ్కో ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మం త్రి అనగాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగానే ఉన్నారని, రానున్న రోజుల్లో అన్ని విభాల సమన్వయంతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

# జి.ఎస్.టి, కస్టమ్స్ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్రంలో 51 కేంద్రాలలో రక్తదాన శిబిరాలు

## కస్టమ్స్ జి.ఎస్.టి కమీషనర్ సాధు నరసింహారెడ్డి



గుంటూరు,ఆగస్టు8( ఆంధ్రపత్రిక): సెంట్రల్ జి.ఎస్.టి గుంటూరు కమిషనరేట్, తిరుపతి కమిషనరేట్, కస్టమ్స్ కమిషనరేట్ పరిధిలోని 51 కేంద్రాలలో ఆ శాఖ కమీషనర్ సాధు నరసింహారెడ్డి మార్గ దర్శకత్వంలో తలసేమియా రోగుల కోసం గురువారం దాదాపు ఆంధ్రప్రదేశ్ అంతటా మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను జి.ఎస్.టి,కస్టమ్స్ శాఖ చీఫ్ కమిషనర్ సంజయ్ రాధి వర్చువల్ విధానంలో గుంటూరు జి.ఎస్.టి భవన్ లో ప్రారంభించారు. ఈ శిబిరాలలో మొత్తం 4059 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసారు. వారందరికీ కమీషనర్ ప్రశంసలతో సర్టిఫికెట్లు బహుకరించటం జరిగింది. రక్తదాన శిబిరంలో జి.ఎస్.టి కస్టమ్స్ ఉద్యోగులతో పాటు, కళాశాల విద్యార్థులు, పారిశ్రామిక కార్మికులు, సామాజిక కార్యకర్తలు, సాధారణ ప్రజలు, సహాయక సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జి.ఎస్.టి, కస్టమ్స్ శాఖల కమీషనర్ సాధు నరసింహారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిలో జి.ఎస్.టి డిపార్ట్మెంట్ లో నిర్వహించిన మొట్టమొదటి మరియు అతిపెద్ద మెగా రక్తదాన శిబిరం ఇదేనన్నారు. ఇదే ఈవెంట్ గత సంవత్సరం 1412 యూనిట్ల రక్త సేకరణను అదికమించి, అంతర్జాతీయ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు జీనియస్ బుక్ రికార్డ్స్ లోకి ప్రవేశించిదన్నారు. రక్తదాన శిబిరాల నిర్వహణ సామాజిక బాధ్యతగా భావించి ఈ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. రక్తదానం చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. అన్ని దానాలలో రక్తదానమే మిన్న అని స్పష్టం చేసారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గవర్నమెంట్ జనరల్ హాస్పటల్, లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సాధు నరసింహారెడ్డితో పాటు, అదనపు కమిషనర్లు ప్రశాంత్ కుమార్, రామకృష్ణరాజు అసిస్టెంట్ కమిషనర్లు కళ్యాణ్ చక్రవర్తి, రవికుమార్, నాగరాజు సూపరింటెండెంట్లు ఈశ్వర్, గాదె శ్రీనివాసరెడ్డి, యుగంధర్, మూర్తి, గారి నవీన్, సురేష్, నందిపాటి తదితరులు పాల్గొని ఉదారంగా తమ రక్తాన్ని దానం చేసారు.

# విశ్వకర్మ యోజన పథకం విషయంలో దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు



గుంటూరు,ఆగస్టు8( ఆంధ్రపత్రిక): గుంటూరు జిల్లా బిజెపి నాయకులు విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించి యం. ఏస్.యం.ఈ ఆఫీసు లో జిల్లా ఆఫీసర్ వెంకట్రావు డిప్యూటీ డైరెక్టర్ సుధాకర్ ని కలిసి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన జిల్లాలో జరుగుతున్న కొన్ని వాస్తవాలను వారికి తెలియ జేయడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్ వారితో మాట్లాడుతూ జిల్లాలో ఈ విశ్వకర్మ యోజన పథకాన్ని ఆసరాగా తీసుకొని సి . ఏస్.ఈ సెంటర్సు ఒక్కొక్క అప్లికేషన్స్ కి 300 రూపాయల దాకా తీసుకుంటున్నారని, అలాగే మోడీ కుట్టు మిషన్లు ఇస్తారు అని చెప్పి చాలామంది మహిళల దగ్గర అప్లికేషన్ కోసం డబ్బులు తీసుకుంటున్నారని, అలాగే కింద స్థాయి అధికారులు మరియు సచివాలయం సిబ్బంది ఈ పథకం మీకు కన్ఫర్మ్ అయింది అని చెప్పి ఇది మీకు రావాలిఅంటే క్యాస్ట్, ఇన్కమ్, లేబర్ లైసెన్సు సర్టిఫికేటు అడుగుతున్నారని కొంతమంది లబ్ధిదారులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని అధికారులకు వివరించడం జరిగింది. ఈ విషయాలపై దయచేసి మీరు తొందరగా స్పందించాలని కోరడం జరిగింది. ఇంకా కొన్ని విషయాలపై జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈ పథకం 5 సంవత్సరాల దాక ఉంటుంది అని, ఈ పథకం పై కొంతమంది అధికారులు పలానా రోజు ఆఖరు తేదీ అని చెప్పి మాయ మాటలు చోపుతున్నారని, ప్రజలందరూ దళారుల మాటలు నమ్మవద్దని అన్నారు. వెంటనే వారు పైన చెప్పిన విషయాలపై కింద స్థాయి అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. అధికారులని కలిసిన వారిలో రాష్ట్ర వివర్ సెల్ కన్వీనర్ జగ్గారపు శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తుళ్ళిమిళ్ళి రామకృష్ణ, ఆవుల రామ కోటేశ్వరరావు ,మోతే శేషగిరి కామేపల్లి వెంకటేశ్వర్లు, కన్నా రవి దేవరాజు, వీరేంద్ర కుమార్ అధికారులని కలవడం జరిగింది.

# నగరంలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలి

## నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికృష్ణ



గుంటూరు,ఆగస్టు8( ఆంధ్రపత్రిక):ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని నగర కమిషనర్ (ఎఫ్ఏసి) ఎస్.హరికృష్ణ ప్రజారోగ్య అధికారులను, శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ స్థానిక బ్రాడిపేట, కోబాల్ట్ పేట, ఫాతిమాపురం, కృష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు వార్డ్ సచివాలయాల వారీగా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలన్నారు. కార్మికులు, కార్యదర్శులు నిర్దేశిత సమయపాలన పాటించాలన్నారు. నగరంలో గార్బేజ్ వల్నరుబుల్ పాయింట్స్ ఉండకూడదని, వాటిని గ్రీన్, క్లీన్ పాయింట్స్ గా మార్చడానికి సచివాలయాల వారీగా కార్యదర్శులే భాధ్యత తీసుకోవాలన్నారు.

నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ చేస్తే జీరో గార్బేజ్ వల్నరుబుల్ పాయింట్స్ సాధ్యమవుతుందన్నారు. మధ్యాహ్నం సమయంలో జరిగే గ్యాంగ్ వర్క్ లో ప్రధానంగా అంతర్గత డ్రైన్లు శుభ్రం చేయాలన్నారు. ఖాళీ స్థల యజమానులకు నోటీసులు జారీ చేసి, తమ స్థలాలను శుభ్రం చేసుకోవాలని తెలియచేయాలన్నారు. పర్యటనలో ఎంహెచ్ఓ మధుసూదన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు అంగడి బాబు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# లేమల్లెపాడుగ్రామ ప్రాథమికోన్నత పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్‌గా పచ్చల ఎస్తేరురాణి



గుంటూరు,ఆగస్టు8( ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం వట్టిచెరుకూరు మండలంలోని లేమల్లెపాడు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శ్రీధర్ నిర్వహణలో సుహృద్భావ వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ గా పచ్చల ఎస్తేరురాణి, వైస్ చైర్ పర్సన్ గా పొన్నెగంటి చైతన్య, కమిటీ సభ్యులుగా 21 మంది తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు.

ఎన్నికల పరిశీలకురాలుగా గ్రామ సచివాలయ పోలీస్ కొలుసు నాగమణి వ్యవహరించారు. కార్యక్రమంలో వట్టిచెరుకూరు మండల ప్రథమ విద్యాధికారి గరిమెళ్ళ సత్యనారాయణమూర్తి, గ్రామ ప్రజాప్రతినిధులు పాతూరి కృష్ణారావు, అత్తోట సత్య నారాయణరావు ఒంగోలు కృష్ణయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైసీపీ ఇంచార్జి హనిమిరెడ్డి పర్యటన వివరాలు



అద్దంకి,ఆగస్టు8( ఆంధ్రపత్రిక): అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి వర్యులు చిన్న హనిమి రెడ్డ పర్యటన వివరాలు. కార్యా లయం ప్రతినిధి హను మంతరావు తెలిపారు. ఉదయం 11 గంటలకుఅద్దంకి వైఎస్ఆర్సీపీ ఆఫీస్ నందు అందుబాటులో ఉంటారని మధ్యా హ్నం 12గంటలకు అద్దంకి పట్టణం, కట్టకిందపాలెం నందు గంజి వారి నూతన వస్త్రలం కరణ వేడుకకు హాజరవుతారని సాయంత్రం7 గంటలకు బల్లికురవ మండలం, కొప్పెరపాలెం గ్రామం నందు కం చర్లవారి వివాహ వేడుకకు హాజరవుతారని ఆయా కార్యక్రమాల్లో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కార్యాలయ ప్రతినిధి తెలిపారు.

# కొరిశపాడు మండలంలో విద్యా కమిటీ చైర్మన్‌లు వైస్ చైర్మన్‌ల ఎంపిక

కొరిశపాడు ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక): కొరిశపాడు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, మండల పరిషత్ హైస్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూలు మొత్తం 35 విద్యా కమిటీ చైర్మన్ ల, వైస్ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి లాలం పున్నయ్య తెలియ చేశారు. 1.ఎంపీపీఎస్ పమిడిపాడు విద్యా కమిటీ స్కూల్స్ చైర్మన్ గా చొప్పరపు వెంకటేష్ వైస్ చైర్మన్ గా బండి మల్లిక 2. ఎంపీపీఎస్ అనుప్రోలువారి పాలెం కొప్పర్తి సుభాషిని దాసరి కిషోర్ 3. ఎంపీపీఎస్ కాకానివారిపాలెం ఉసురుపాటి వెన్నెల పాలపర్తి సునీల్ 4. ఎంపీపీఎస్ కనగాల వారిపాలెం నాయిపాల ప్రియాంక పి మనోహర్ 5. ఎంపీపీఎస్ కృష్ణంరాజువారిపాలెం కొప్పుల అశోక్ రెడ్డి పాలపర్తి శ్రీలత 6. రాచ పూడి హెచ్ డబ్ల్యు నూకతోటి రామకృష్ణ మద్దిరాల రాణి 7. రాచపూడి మెయిన్ కుంచాల అంజమ్మ, సల్లా సుజాత 8. జడ్.పి.హెచ్.ఎస్ పమిడిపాడు పాలపర్తి నాగవేణి,పులుసు అంజయ్య 9. ఎంపీపీ ఎస్ మెదరమెట్ల ఓసి షేక్ హుస్సేన్ భాషా పి శివకుమారి 10. ఎంపీపీఎస్ మేదరమెట్ల ఎస్ డబ్ల్యూ అప్పికట్ల దేవకుమార్ 11. ఎంపీయూ పిఎస్ సోమవరపాడు.

బుర్రి ప్రభావతి ఈ కిరణ్ 12.ఎంపీపీఎస్ బొడ్డువాని పాలెం ఎస్ డబ్ల్యూ కొండ్రు కోటయ్య గ్రంధి సంధ్య13. ఎంపీపీఎస్ బొడ్డువానిపాలెం డి పిఈపీ బుర్రి మల్లేశ్వరి గొట్టిపాటి లక్ష్మీ ప్రసన్న14. ఎంపీపీఎస్ బొడ్డువానిపాలెం సిద్ధంశెట్టి అశోక్ 15. ఎంపీపీఎస్ పీ గుడిపాడు డిపిఈపి మంద కిషోర్ పోలిపోగు పల్లవి 16. ఎంపీఈపిఎస్ పి గుడిపాడు తాడి ఉషారాణి మంద శ్రీను 17. జడ్.పి.హెచ్.ఎస్ మేదరమెట్ల చందాల వసంతరావు, పూజారి శ్రావణి18. ఎంపీపీ ఎస్ రావినూతల కారుసాల అరుణ, కత్తుల నాగరాజు 19. హెచ్ ఏ పి యస్ రావినూతల జి ప్రియాంక, కోల జ్యోతి 20. ఎంపీపీ ఎస్ కుర్రవాని పాలెం కట్ట అజయ్ కుమార్, నూతలపాటి భవాని 21. ఎంపీపీ ఎస్ నెంబర్ 10 కొరిసపాడు కాటూరి రాము, లచ్చిపోయిన అనూష 22. ఎంపీపీ ఎస్ నెంబర్ 11 కొరిశపాడు. రావూరి అనూష, కాకుల పున్నారావు 23.ఎంపీపీ నెంబర్ 9 కొరిశపాడు దుద్దు లావణ్య, ఉసురుపాటి చిన్నబాబు 24 డిఆర్ కెఆర్ హై స్కూల్ కొరిశపాడు టి శ్రీనివాసరావు, ఏం మరియమ్మ 25. జడ్పీ హైస్కూల్ రావినూతల బడుగు బుజ్జి కావూరి కుమారి 26. ఎంపీపీ ఎస్ తిమ్మనపాలెం డి పిఇ పి అన్నంగి శివప్రసాద్, పాలేటి దీనమ్మ 27. ఎంపీపీ ఎస్ తిమ్మనపాలెం జనరల్ పోతగంటి శ్రీనివాసరావు, కన్నెల్లి నాగమణి 28. ఎంపీపీ ఎస్ ఎర్రబాలెం ఎస్ ధనలక్ష్మి, కంది రవి 29 ఎంపీపీఎస్ అనమన మూరు హెచ్ డబ్ల్యు గోసాల రామాంజనేయులు గొల్ల మాలతి 30. ఎంపీపీ ఎస్ అనమనమూరు సిహెచ్ ఆంజనేయులు, బలదురు రవణమ్మ 31. ఎంపీఈపిఎస్ తమ్మవరం టీ బాలకృష్ణ కే కుమారి. 32 ఎంపీపీ ఎస్ దైవాల రావూరు జనరల్ దేవరకొండ సామ్రాజ్యం, డి శ్రావణి 33. ఎంపీపీఎస్ దైవాలరావూరు గోకన కుండా కరుణాకర్ అంగలకుర్తి సారమ్మ 34. జడ్పీ హైస్కూల్ దైవాలరావూరు కొప్పోలు శ్రీనివాసరావు మట్టుపల్లి అనురాధ 35 ఏవి జడ్పీ స్కూల్ తిమ్మన పాలెం సాదినేని సుబ్బారావు అన్నంగి సాలమ్మ ఎన్నికయ్యారు వీరంతా ఆయా స్కూల్ల విద్యా కమిటీ చైర్మన్ లగా వైస్ చైర్మన్ లగా ఎన్నికయ్యారని ఎంఈఓ లాలం పున్నయ్య తెలియజేశారు.

# ఉత్తరప్రదేశ్‌లో కౌశల్ మహోత్సవ్, ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాన్ని ప్రారంభం





అమరావతి,ఆగస్టు8(ఆంధ్రపత్రిక): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృష్టికి అనుగుణంగా, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ (ఎంఎస్డిఇ) మద్దతుతో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్డిసి) ), ఈరోజు విలేకరుల సమావేశంలో బిజ్నోర్‌లో 'కౌశల్ మహోత్సవ్: ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమం' ప్రారంభించినట్లు ప్రకటించారు. నైపుణ్యాభివృద్ధి , వ్యవస్థాపకత మంత్రి జయంత్ చౌదరి మార్గనిర్దేశం చేసిన ఈ చొరవ, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి అభివృద్ధికి బిజ్నోర్‌ను కీలక కేంద్రంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది.కౌశల్ మహోత్సవ్ బిజ్నోర్‌లో జరగనుంది-ఇది గణనీయమైన యువత జనాభా మరియు అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక దృశ్యాలకు ప్రసిద్ధి చెందిన జిల్లా. డిగ్రీ కళాశాలలు,ఐటిఐలు మరియు పాలిటెక్నిక్‌లతో సహా జిల్లాలోని విద్యాసంస్థలు ఉపాధి కోసం ఆసక్తిగల నైపుణ్యం కలిగిన వ్యక్తులను స్థిరంగా ఉత్పత్తి చేస్తున్నాయి.పార్లమెంటు సభ్యుడు చందన్ సింగ్ చౌహాన్ తన ప్రసంగంలో, "స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ప్రెన్యూర్షిప్ మంత్రిత్వ శాఖ 2014 నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల ప్రాజెక్ట అన్నారు. మంత్రి జయంత్ చౌదరి యొక్క డైనమిక్ నాయకత్వంలో, ఈ మంత్రిత్వ శాఖ స్థిరంగా పనిచేస్తోంది. అడుగులు ముందుకు వేస్తాడు.కౌశల్ మహోత్సవ్ కేవలం ఉద్యోగ మేళా మాత్రమే కాదు, మన యువత తమ నైపుణ్యాలను ప్రదర్శించి జీవితకాల ధృవీకరణ పత్రాలను పొందే అవకాశం. బిజ్నోర్ ఎంపీగా, కౌశల్ మహోత్సవ్ ప్రారంభోత్సవానికి మా నియోజకవర్గం ఎంపికైనందుకు గర్విస్తున్నారు. మరియు గౌరవనీయులైన మంత్రి శ్రీ జయంత్ చౌదరికి ధన్యవాదాలు.

ఇది మన ప్రాంతం యొక్క అపారమైన సామర్థ్యానికి నిదర్శనం.ఎన్ఎస్డిసి అభివృద్ధి చేసిన సిద్ యాప్ ఒక గేమ్ ఛేంజర్‌గా ఉంటు ంది, ఇది మన యువ తను సరైన ఉద్యోగాలు ప్రభుత్వ పథకాలతో అనుసంధానిస్తుందన్నారు. ఈ పరివర్తన కార్యక్రమంలో పాల్గొనాలని మరియు మా కమ్యూనిటీకి ఉజ్వల భవిష్యత్తును నిర్మించడానికి ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని నేను బిజ్నోర్ ప్రజలందరినీ కోరుతున్నామని అందరం కలిసి దేశం మొత్తానికి ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు. "రాబోయే సంవత్సరాల్లో, ప్రపంచ వ్యాప్తం గా 100 కోట్ల మంది ప్రజలు ఉద్యోగ మార్కెట్‌లోకి ప్రవేశిస్తారు ప్రతి నాల్గవ వ్యక్తి భారతీయుడు అవుతారన్నారు.దీని అర్థం భారతదేశ యువతకు అవకాశాలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా ఉన్నాయి, ఎందుకంటే ప్రపంచంలోని ప్రతి నాల్గవ డాలర్ భారతీయుడి ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది. ఈ అవకాశాల కోసం యువతను సిద్ధం చేయడానికి, దేశం వారిని ఉద్యోగాలకు సిద్ధం చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.

# అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం



విజయవాడ,ఆగస్టు8(ఆంధ్రపత్రిక): గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసి సమాజంలో సమానత్వాన్ని కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గిరిజనులను గౌరవించుకోడానికి అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పట్లు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గిరిజన నృత్యాలను తిలకించి, ఆదివాసీలచే తయారు చేయబడిన గిరిజన ఉత్పత్తుల స్టాల్స్ ను పరిశీలించి అనంతరం సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 9వ తేదీ శుక్రవారం స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 9వ తేదిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్రస్థాయి ఆదివాసీ దినోత్సవ వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆదివాసీల సంస్కృతులు మరియు భాషల సంరక్షణ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గిరిజన ప్రజల జీవన పరిస్థితులు, ఆరోగ్యం మరియు ఆర్థిక వ్యవస్థలో మార్పులను తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివాసీ దినోత్సవ వేడుకలలో పాల్గొని నేరుగా ఆదివాసీలతో మమేకమై వారి స్థితిగతులను అడిగి తెలుసుకొని గిరిజనల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ కార్యక్ర మానికి గిరిజన సంఘాల ప్రజాప్రతినిధులు, గిరిజనులు హాజరుకావాలని మంత్రి జి. సంధ్యారాణి కోరారు. ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి వెంట గిరిజన సంక్షేమ కార్యదర్శి కె. కన్నబాబు, జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, జాయింట్ కలెక్టర్ నిధి మీనా, నగరపాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, ఆర్డీవో బీహెచ్. భవానీ శంకర్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జె. సునీత ఉన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన దాల్మియా భారత్ ఫౌండేషన్..

కడప వేదికగా అవగాహన ర్యాలీ -సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా 2 వందల హెల్మెట్‌ల పంపిణీ..







విజయవాడ,ఆగస్టు8(ఆంధ్రపత్రిక): స్థానిక ఆటో నగర్ లోని దాల్మియా భారత్ ఫౌండేషన్ బ్రాంచ్ ఆఫీస్ ంంచి విడుదల చేసిన ప్రకటనలో సామా జిక భద్రతను పెంపొందించడంతో పాటు దీని పైన అవగాహణ కల్పించడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ంలో ప్రతి జిల్లాలో వరుసగా అవగాహన కార్యక్ర మాలు అందులో భాగంగా కడప వేదికగా దాల్మియా భారత్ లిమిటెడ్ (డీబీఎఫ్) ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. దాల్మియా భారత్ లిమిటెడ్‌కు చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా నిర్వహించారు.. ఈ ర్యాలీలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించమే కాకుండా ప్రమాదంలో రక్షణనిచ్చే 200 క్రాష్ హెల్మెట్‌లను స్థానికంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగిన వ్యక్తులకు పంపిణీ చేశారు. కడప ప్లాంట్‌లోని సీఎస్ఆర్ బృందం 100 హెల్మెట్‌లను కడప జిల్లా కలెక్టర్‌కు అందించగా, మిగిలిన హెల్మెట్‌లను పొరుగు గ్రామాలలోని అర్హులైన వారికి పంపిణీ చేశారు. భద్రతకు సంబంధించిన పలు అంశాలపైన అవగాహన కల్పిస్తూ., సంబంధిత సమాచారంతో కూడిన కరపత్రాలు, మెటీరియల్‌లను పంపిణీ చేశారు. ఈ ర్యాలీ...క్రమంగా పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో భద్రతా సంరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రతిస్పందిస్తుంది. ఈ విషయంలో హైకోర్ట్ ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు జిల్లా కలెక్టరేట్ ద్వారా దిద్దుబాటు చర్యలకు పిలుపునిచ్చింది.ఈ అవగాహన ర్యాలీ గురించి కడప యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.., సామాజిక భాధ్యతగా నిర్వహించిన తమ ప్రయత్నం సమాజ భద్రత, బాధ్యతాయుతమైన పౌరుల పట్ల కొనసాగుతున్న వారి అంకితభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. ప్రభావవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా రోడ్డు భద్రత గురించి అవగాహన పెంచడంతో పాటుగా అత్యవసర పరిస్థితుల్లో రక్షణనిచ్చే హెల్మెట్‌లను అందించామని అన్నారు. సురక్షితమైన ప్రయాణ నియమాలను ప్రోత్సహించడానికి, అందరికీ సురక్షితమైన వాతావరణాన్ని అందించడానికి స్థానిక అధికారులు, కమ్యూనిటీ సభ్యులు సైతం సహకరించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, సంస్థ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బంగ్లా అల్లర్లు..

(మొదటిపేజీ తరువాయి)

దేశాన్ని వీడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే వేలాదిమంది భారత సరిహద్దులకు చేరిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ బంగ్లాలోని భారత దౌత్యాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. వీసా దరఖాస్తు కేంద్రాలను నిరవధికంగా మూసివేశారు. ఈమేరకు భారత వీసా కోసం దంఖాస్తు చేసుకునే ఆన్‌లైన్ పోర్టల్‌లో సందేశం పెట్టారు. 'బంగ్లాదేశ్ వ్యాప్తంగా అన్ని వీసా దరఖాస్తు సెంటర్లను తదుపరి నోటీసులిచ్చేంతవరకు మూసివేస్తున్నాం. అస్థిర పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నాం. తదుపరి దరఖాస్తు తేదీపై ఎస్‌ఎంఎస్ ద్వారా సమాచారమిస్తాం' అని అందులో వెల్లడించారు. అనిశ్చితి నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్, కాన్సులేట్‌లో పనిచేసే అత్యవసర విధుల్లో లేని సిబ్బంది, వాటి కుటుంబాలను ఇప్పటికే దిల్లీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే, దౌత్యవేత్తలు మాత్రం బంగ్లాలోనే ఉంటారని, దౌత్య కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే తాజాగా వీసా సెంటర్లను మూసివేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌కు ఢాకాలో హైకమిషన్‌తో పాటు చిట్టగాంగ్, రాజ్‌షాహీ, ఖుల్నా, సిల్‌హెట్ నగరాల్లో కాన్సులేట్లు ఉన్నాయి. ఇదిలాఉండగా.. బంగ్లాలో ఉద్రిక్తతల దృష్ట్యా ఒడిశా తీరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. 480 కిలోమీటర్ల తీర ప్రాంతంలో పటిష్ట నిఘాను ఏర్పాటుచేశారు. చిన్న బోట్లతో బంగ్లాదేశీయులు అక్రమంగా ప్రవేశించే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అల్లర్ల సమయంలో కొందరు నేరస్థులు బంగ్లా జైళ్ల నుంచి బయటకు వచ్చినట్లు ఒడిశా పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది.

# యథాతథంగా ద్రవ్య పరపతి విధానం

**ముంబై,ఆగస్టు 8 :** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలి సారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరు గురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది.

# జపాన్‌లో భారీ భూకంపం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. క్యుషు, దగ్గర్లోని షికోకు ద్వీపాన్ని ఒక మీటరు ఎత్తుతో అలలు తాక్కొచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. అలాగే భూకంపకేంద్రం సమీపంలోని విమానాశ్రయం అద్దాలు దెబ్బతిన్నాయని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే. దానిలో 200 మందిపైగా ప్రాణాలు కోల్పోయారు.

# ఆటంకం లేకుండా రేషన్

(మొదటిపేజీ తరువాయి)

నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన అనంతరం నాదెండ్ల మీడియాతో మాట్లాడారు. "రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి రేషన్ కార్డుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించే ఎన్ఎఫ్ఎస్ఏ ప్రకారం ఏపీకి చాలా అన్యాయం జరిగింది. విభజన జరిగినప్పుడు జనాభా ప్రాతిపదికన కాకుండా.. 2001 సెన్సెస్ ప్రకారం కేటాయించారు. దీంతో ఏపీకి రేషన్ కార్డులు బాగా తగ్గిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 1.47 కోట్ల కుటుంబాలకు ఆటంకం లేకుండా ప్రతినెలా రేషన్ సరఫరా చేస్తున్నాం. గిడ్డంగుల నిర్మాణానికి సహకారం అందించాలని, పౌరసరఫరాలశాఖకు రావాల్సిన నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం" అని నా రెండ మనోహర్ తెలిపారు.

# ఇచ్చిన హామీల అమలుకు కసరత్తు..!

(మొదటిపేజీ తరువాయి)

మండపాన్ని మంత్రి ప్రారంభించారు. అంతకుముందు ఆలయంలో లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అర్చకులు వారికి నూతన వస్త్రాలు అందజేసి వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరిని దక్షిణ భారతదేశ గోల్డ్ హబ్‌గా తీర్చిది ద్దేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో అత్యధికంగా ఉన్న స్వర్ణకారులు, చేనేత కార్మి కుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అధునాతన ఆకృతులు, ఇతర నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేందుకు 25 ఎకరాల స్థలాన్ని కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలనూ లోకేశ్ నెరవేరుస్తారని ఆయన సతీమణి బ్రాహ్మణి తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

# ఎపిని గాడిలో పెడతాం

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఏలూరు ఆర్టీసీ డిపోలో దూర ప్రాంతాలకు వెళ్లే 30 సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్ స్లీపర్ సర్వీసులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్క నాటారు. అంతకు ముందు దుగ్గిరాలలోని నివాసంలో తెదేపా ఎమ్మెల్యే చింతమనేని ప్రచారలు మంత్రి కలిశారు. ఈ సందర్భంగా రాంప్రసాదరెడ్డి మాట్లాడుతూ.. జగన్ సంక్షేమం పేరు చెప్పి అభివృద్ధిని గాలికి వదిలేశారని విమర్శించారు. కొత్త ప్రభుత్వంలో ఇప్పటివరకు 1,100 కొత్త బస్సులు కొన్నామన్నారు. ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 15న ఉన్న క్యాంటీన్లు ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసువెళ్తామని రాంప్రసాదరెడ్డి తెలిపారు.

# సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుకాగా ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 298.30 టీఎంసీలుగా నమోదయింది. సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు పూర్తిగా నిండింది. జలాశయంలోకి 2.57 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల ద్వారా 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 167.9 అడుగుల వద్ద ఉన్నది. 45.77 టీఎంసీలకుగాను 35.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోయింది. ఆగస్టు 1న జరిగిన ఈ ఘటనను అధికారులు గోప్యంగా ఉంచారు. కార్మికులు షిఫ్టు మారే సమయంలో ఈ ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలడంతో పంప్ హౌస్ క్షణాల్లో జల దిగ్బంధమైంది. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాల కోసం సుంకిశాల పథకం చేపట్టారు. సొరంగాల్లోకి జలా లు రాకుండా రక్షణగా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ నుంచి జలాల తరలింపునకు సుంకిశాల పథకం చేపట్టారు.

# జన్మభూమి-2 ప్రారంభించేందుకు అడుగులు

(మొదటిపేజీ తరువాయి)



హెచ్చరించారన్నారు. జనాభా నియంత్రణ వలన డీలిమిటేషన్‌లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందన్నారు. ఒక యూపీలో 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశం 160 మాత్రమే ఉంటాయన్నారు. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక విషయా లపై దిశానిర్దేశర చేశారు. అలాగే ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకు తగ్గుతుందని.. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయని సమావేశంలో మాట్లాడారు. తెలంగాణాలో టిడిపి పార్టీని బలోపేతంపై దృష్టి సారించాలని నిర్ణయించారు. టీడీపీ పార్టీ సభ్యత్వం రుసుము రూ.100 తో ప్రారంభిస్తామని.. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఉండాలని నిర్ణయించారు. అలాగే పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చర్చ జరిగింది. త్వరలో పేదరిక నిర్మూలనపై విధివిధానాలు రూపొందిస్తామని సమావేశంలో నిర్ణయించారు. విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణకు జిల్లాను యూనిట్‌గా తీసుకుంటామని సమావేశంలో చర్చించారు. సరిగా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేదని టీడీపీ బ్యూరోలో నేతలు చర్చించారు.

# ఏనుగుల దాడి నుంచి కాపాడండి

(మొదటిపేజీ తరువాయి)

అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖండ్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా పరిధితో పాటు ఇటు పార్వతీపురం ప్రాంతంలో ఏనుగుల సమస్య ఇబ్బందికరంగా మారింది. అవి ఊళ్ళ మీదకు వచ్చి రైతులు కష్టపడి పండించుకున్న పంటలను నాశనం చేస్తున్నాయి. ఫలితంగా ఎంతో మంది నష్టపోతుండగా.. కొంత ప్రాణహాని కూడా ఉంటోంది. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరమడం కోసం కుంకీ ఏనుగులు అవసరం అని భావిస్తున్నారు. ఆ కుంకీ ఏనుగులు కర్ణాటక వద్ద ఉండగా.. 6 కుంకీ ఏనుగులు మన రాష్ట్రానికి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖను పవన్ కల్యాణ్ కోరారు. ఈ విషయంపై ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో చర్చించారు. ఇంకా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో కూడా ఇరువురు చర్చలు జరిపినట్లు తెలిసింది. స్మగ్లింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఖండ్రేతో పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దోపిడీని అరికట్టవచ్చని పవన్ తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కోసం కలిసి పని చేయాలని కోరారు. ఇదే సందర్భంలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేలా వ్యవహరించి హీరోయిజం చూపేవారని కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఇప్పుడు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయిందని వ్యాఖ్యానించారు. తాను సినీ రంగానికి చెందిన వాడినే అయినప్పటికీ పరిస్థితులు ఎలా మారిపోయాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ 40 ఏళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం అంటూ పవన్ ప్రశ్నించారు. గురువారం కర్ణాటక పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. గురువారం పవన్ బెంగళూరులో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలను అల్లు అర్జున్ పుష్ప సినిమాను ఉద్దేశించే చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. పుష్ప సినిమా పూర్తిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టే తిరుగుతుంది. అందులో హీరో అయిన అల్లు అర్జున స్మగ్లింగ్ చేస్తూ హీరోయిజం ప్రదర్శిస్తుంటాడు దీంతో అల్లు అర్జున్ ను టార్గెట్ చేసి పవన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. పైగా అల్లు అర్జున్ కు మెగా కుటుంబంతో బేధాభిప్రాయాలు ఉన్నట్లుగా ప్రచారం ఉంది. గత ఎన్నికల సమయంలో అల్లు అర్జున పవన్ కల్యాణ్ కోసం పిఠాపురానికి ప్రచారానికి రాకుండా.. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం ప్రచారానికి నంద్యాల వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ పరిణామం కూడా అప్పట్లో సంచలనం అయింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పవన్ కల్యాణ్ అల్లు అర్జున్ ను ఉద్దేశించే పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారని అంతా అనుకుంటున్నారు. అయితే పవన్ వ్యాఖ్యలు సంచలనంగా మారడంతో ఢిల్లీలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. పవన్ ఎవరినీ ఉద్దేశించి వ్యాఖ్యలు చేయరని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించరు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలు పెంచాలనే ప్రత్యేక కార్యాచరణతోనే అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పవన్ కల్యాణ్ చర్యలు తీసుకుంటున్నారఅని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెగా కుటుంబానికి చెందిన ఓ నటుడి గురించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** బ్రెయిన్ డెడ్ అయి అవయవదానం చేసే జీవన్మృతులకు ప్రభుత్వం తరుపున అంత్యక్రియలు జరుపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం గురువారం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచా కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని సూచించింది. ముందుగా ఏపీ స్టేట్ ఆర్గాన్ టిష్యూస్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆర్గనైజేషన్‌కు ఆలస్యం లేకుండా సమాచారం ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. జీవన్మృతుడికి సంబంధించిన భౌతిక కాయానికి తగిన గౌరవం ఇస్తూ, ప్రభుత్వం తరుపున అంత్యక్రియలకు రూ. 10 వేల ఆర్థిక సాయంతో పాటు జిల్లా కలెక్టర్ తరపున ప్రభుత్వ ప్రతినిధిగా ఒకరు హాజరు కావాలని సూచించింది. అవయవదానంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది. బ్రెయిన్ డెడ్ కేసుల అవయవాల సేకరణపై తాజా మార్గదర్శకాలను పాటించాలని అధికార యంత్రాంగానికి ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. అవయవదానానికి సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఆస్పత్రిలోని డీన్, మెడికల్ సూపరింటెండెంట్ లేదా జీవన్ దాన్ కార్యక్రమంలో నమోదైన ఆస్పత్రుల నుంచి సమాచారం ఇవ్వాలని స్పష్టం చేసింది. జిల్లా కలెక్టర్ లేదా సీనియర్ అధికారి అంతిమ సంస్కారంలో పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశించింది. అవయవ దాతల కుటుంబాలకు రూ.10,000 పారితోషికం పూలు, శాలువా, ప్రశంసా పత్రాలకు అదనంగా మరో రూ.1000 ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బ్రెయిన్ డెడ్‌తో మరణించి అవయవదానంతో పలువురికి జీవదాతలుగా నిలిచిన వారి పార్థివ దేహాలకు గౌరవప్రదమైన వీడ్కోలు తెలపాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. వారి కుటుంబాలకు రూ.10,000 పారితోషికాన్ని అందజేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను వివరిస్తూ వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి .కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

### మంత్రి రామ్మోహన్ అభినందించిన

# స్పీకర్ ఓం బిర్లా

**న్యూఢిల్లీ,ఆగస్టు 8 :** లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానం ఇచ్చిన యువమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. మంత్రి సమాధానం సమగ్రంగా ఉందని అన్నారు. తండ్రి ఎర్రన్నాయుడు మరణానంతరం 26 సంవత్సరాలకే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన యువ నేత. టీడీపీలో అంచలంచెలుగా ఎదిగారు. వరుసగా మూడుసార్లు శ్రీకాకుళం నుంచి ఎంపీగా ఎన్నికై హ్యాట్రిక్ కొట్టారు. ఎంపీగా ఉంటూ ఏపీలో అనేక సమస్యలపై పార్లమెంట్‌లో గళ మెత్తారు. ఇప్పుడు కేంద్రమంత్రిగా తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఏదైనా అంశంపై రామ్మోహన్ మాట్లాడితే శభాష్ అని.. వారెవ్వా సిక్కోలు సింగం అనకుండా ఉండలేరు. తాజాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అభినందనలు పొందారు రామ్మోహన్. పౌర విమానయాన శాఖకు సంబంధించిన ప్రశ్నలకు.. సభ్యులకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సవివరంగా సమాధానాలు ఇచ్చారు. దీంతో రామ్మోహన్ నాయుడిని స్పీకర్ ఓం బిర్లా అభినందించారు.

# బెంగాల్ మాజీ సిఎం బుద్దదేవ్ భట్టాచార్య కన్నుమూత



**కోల్‌కతా,ఆగస్టు 8 :** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు శిఖరం బుద్ధదేవ్ భట్టాచార్జీ (80) తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా శ్వాసకోస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన.. కోల్‌కతాలోని తన నివాసంలో కన్నుమూశారు. గతేడాది న్యుమోనియా సోకడంపాటు పలు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో తరుచూ ఆస్పత్రికి వెళ్లి వస్తుండే వారు. అయితే గురువారం నాడు ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోనైన బుద్ధదేవ్ మృతిచెందారు. పెద్దాయన ఇకలేరన్న వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, సీపీఎం కార్యకర్తలు, నేతలు తీవ్ర విషాదంలో మునిగి పోయారు. కాగా.. భట్టాచార్జీకి భార్య మీరా, కుమారుడు సుచేతన్ ఉన్నారు. మార్చి1, 1944న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన బుద్ధదేవ్.. కోల్‌కతాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో ఉన్నత చదువులు చదివారు. బెంగాల్ సాహిత్యం చదివిన ఆయన.. ఉపాధ్యాయుడిగా కెరీర్ మొదలుపెట్టారు. ఇక ప్రజాసేవే లక్ష్యంగా 1966 రాజకీయాల్లోకి వచ్చి.. పలు ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారు. 1968లో జరిగిన వియత్నాం ఉద్యమానికి మద్దతు ఇచ్చారు. ఈ క్రమంలోనే.. 1968లో యువజన విభాగం అయిన డెమోక్ర టిక్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రమోద్ దాస్ గుప్తా.. బుద్దదేవ్‌కు గురువు అని చెప్పుకుంటూ ఉంటారు. 1977లో కాశీపూర్-బెల్గాచియా నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. మొదటిసారే గెలవడమే కాదు.. సమాచార శాఖా మంత్రిగా పదవి కూడా దక్కిం చుకున్నారు. 1982లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోసిపూర్ నియో జకవర్గం నుంచి 1982లో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత.. 1984లో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 1987లో జాదవ్‌పూర్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈసారి కూడా.. మొదటిసారి మాది రిగానే సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1991లో సమాచార శాఖతో పాటు సాంస్కృతిక వ్యవహారాలు, పట్టణాభివృద్ధి, మునిసిపల్ వ్యవహారాల శాఖలకు మంత్రిగా తన కర్తవ్యాలను నిర్వర్తించారు. అలా పార్టీకి విధేయుడిగా ఉండటంతో పాటు.. పోటీచేసిన నియోజకవర్గానికే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈయనపైన అవినీతి ఆరోపణలు కూడా ఉన్నాయని అప్పట్లో పెద్ద చర్చే జరగడం.. కొన్ని నెలల వ్యవధిలోనే తిరిగి జ్యోతిబసు మంత్రివర్గంలో చేరారు. 1996 ఎన్నికల్లో గెలిచిన తర్వాత జ్యోతిబసుకు అనారోగ్యంతో బాధపడుతుండటంతో నాడు సీనియర్‌గా ఉన్న భట్టాచార్జీకి డిప్యూటీ సీఎం, హోం శాఖ కూడా బాధ్యతలు కూడా అప్పగించారు. 2000లో బసు రాజకీయాలకు దూరమైన తర్వాత బుద్దదేవ్ దశ తిరిగింది. ఆ తర్వాత పార్టీకి అన్నీ తానై 2001 ఎన్నికల్లో పార్టీని గెలిపించి.. తొలిసారి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ తర్వాత జరిగిన 2006 అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీపీఎం గెలుపులో ప్రధానపాత్ర పోషించారు. దీంతో రెండోసారి సీఎంగా ఎన్నికయ్యారు. అలా.. జ్యోతిబసు తర్వాత ముఖ్యమంత్రిగా మంచి పేరు సంపాదించుకున్న భట్టాచార్జీ.. నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు, సంస్కరణ లతో పార్టీ ఓటమిని చవిచూసింది. రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినప్పటికీ సాధారణ జీవితాన్నే గడుపుతూ వచ్చారు. బాలీగంజ్‌లోని చిన్న ఇంట్లోనే నివసించడం, సీఎంగా కూడా ఇక్కడ్నుంచే విధులు నిర్వర్తించడం ఈయన ప్రత్యేకత. ఆఖరికి అదే ఇంటిలోనే తుదిశ్వాస కూడా విడిచారు.

### కర్ణాటక సీఎంతో

# పవన్ భేటీ



(మొదటిపేజీ తరువాయి)

మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో సమావేశమయ్యారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన వన్యప్రాణి, అటవీ సంరక్షణ అంశాలపై చర్చించారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడారు. "ఏపీ-కర్ణాటక మధ్య ఎల్లప్పుడూ సుహృద్భావ వాతావరణం ఉంటుంది. రెండు రాష్ట్రాలు కలిసి పని చేస్తే చాలా సమస్యలు తీరుతాయి. కర్ణాటక - ఏపీ సరిహద్దులో ఏనుగుల సమస్య అధికంగా ఉంది. ఈ సమస్య పరిష్కారానికి కర్ణాటక సహకారం ఇస్తామంది. ఎనిమిది కుంకీ ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక ఒప్పుకోవడం సంతోషం. అక్రమంగా తరలిస్తున్న ఏపీకి చెందిన దాదాపు రూ.140 కోట్ల ఎర్రచందనాన్ని కర్ణాటక పోలీసులు పట్టుకున్నారు. ఎర్రచందనంపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం. అటవీ సంపద రక్షణకు సాంకేతికత వినియోగించుకోవటంపై చర్చించాం. ఉపగ్రహ ఆధారిత నిఘాపెట్టే అవకాశాలను తీసుకువస్తాం. వన్యప్రాణుల స్మగ్లింగ్ చేసే వారిని కట్టడి చేయాలని నిర్ణయించాం. స్మగ్లింగ్ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. తిరుమల, శ్రీశైలం దేవస్థానాలకు వచ్చే కర్ణాటక భక్తులకు వసతి ఏర్పాట్లు కల్పిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధికి రెండు రాష్ట్రాలు పటిష్టమైన కార్యాచరణతో ముందుకెళ్తాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# వయనాడ్‌లో 417కు చేరిన మృతుల సంఖ్య

### శనివారం వరద ప్రాంతాల్లో ప్రధాని పర్యటన

**న్యూఢిల్లీ,ఆగస్టు 8 :** ప్రకృతి సృష్టించిన బీభత్సంతో కేరళలో వయనాడ్ జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. ఆయినా వర్షభయం మాత్రం వున్నాడుతూనే ఉంది. ఈ క్రమంలో బాధిత ప్రజలను ఓదార్చి, విలయాన్ని నేరుగా చూడాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఆయన వయనాడ్ జిల్లాలోని చూరల్మల, ముండక్క గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ 10వ తేదీన.. శనివారం ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. అలాగే నిరాశ్రయులు తలదాచుకున్న పునరావాస కేంద్రాలను సైతం ఆయన ఈ పర్యటనలో భాగంగా సందర్శించనున్నారు. వయనాడ్‌లో చోటు చేసుకున్న ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోదీకి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతోపాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్రలకు చెందిన ఎంపీలు విజ్ఞప్తి చేసిన విషయం విదితమే. పర్యటన అనంతరం ప్రధాని ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారన్నది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వయనాడ్ జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడడంతో మృతుల సంఖ్య 417కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని సమాచారం. అలాగే వందలాది మంది గల్లంతయ్యారు. వారి కోసం నేటికి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. 10 వేల మందికి పైగా నిరాశ్రయులు వివిధ పునరావాస కేంద్రాల్లో తల దాచుకున్న సంగతి తెలిసిందే. ప్రధాని మోదీ శనివారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కేరళ బయల్దేరి వెళ్తారు. అక్కడ కన్నూర్‌లో ల్యాండ్ అవుతారు. అక్కడి నుంచి కొండచరియలు విరిగిపడిన ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిస్థితిని సమీక్షించనున్నారు. అనంతరం ప్రమాద బాధితుల్ని మోదీ పరామర్శించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు గురువారం వెల్లడించాయి. కాగా, వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. పరిహారం పెంచాలని, సమగ్ర పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు లోక్‌సభలో కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ వయనాడ్ పర్యటకు ప్రాధాన్యత సంతరించుకుంది. గత నెల 30వ తేదీన భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడిన విషయం తెలిసిందే.

# వక్ఫ్ సవరణ బిల్లుపై రగడ

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా కిరణ్ రిజిజు గురువారం దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై సభలో చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ఈ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, మతపరమైన విభజనకు దారితీస్తుందని కాంగ్రెస్ దీన్ని ఖండించింది. ముస్లింల హక్కుల్ని లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనిని తాము అంగీకరించేదే లేదని విపక్ష నేతలు భగ్గుమన్నారు. అయితే, విపక్షాల ఆరోపణలను కిరణ్ రిజిజు తోసిపుచ్చారు. సచార్ కమిటీ నివేదిక మేరకు బిల్లును రూపొందించాం. బిల్లుపై దేశవ్యాప్తంగా సంప్రదింపులు జరిపాం. దీని వల్ల మతపరమైన స్వేచ్ఛకు ఆటంకం ఉండదు. ఇతరుల హక్కులను హరిస్తుందనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఇప్పటివరకు హక్కులు పొందని వారికి దీంతో ప్రయోజనం చేకూరుతుంది. వక్ఫ్ బోర్డులను మాఫియా ఆక్రమించిందని చాలా మంది ఎంపీలు చెప్పారు. కొందరు ఎంపీలు వ్యక్తిగతంగా ఈ బిల్లుకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని పార్టీలు సిద్ధాంతపరంగా మద్దతు ఇవ్వలేమని చెప్పాయి. వక్ఫ్ బోర్డులో వివిధ మతాల సభ్యులుండాలని మేం చెప్పట్లేదు. పార్లమెంట్ సభ్యుడు మాత్రం బోర్డులో ఉండాలం టున్నాం అని కేంద్రమంత్రి వివరించారు. అయితే, విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నట్లు రిజిజు వెల్లడించారు. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసే విధంగా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. భాజపా సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈక్రమంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంట్ లో చర్చ సందర్భంగా రచ్చ రచ్చ అయింది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రతిపక్ష ఇండియా కూటమి వ్యతిరేకించింది. వక్ఫ్ బోర్డులో కేంద్రం జోక్యంపై ఎంఐఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కేంద్రం చేసిన సవరణలను ఇండియా కూటమి సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో వక్ఫ్ బోర్డును బిల్లును జేపీసీకి అప్పగించింది కేంద్రం. వక్ఫ్ (సవరణ) బిల్లు 2024 ఆస్తి నిర్వహణపై వక్ఫ్ బోర్డుల అధికారాన్ని పరిమితం చేయడం, ప్రభుత్వ పర్యవేక్షణను పెంచడం ఈ సవరణ బిల్లు లక్ష్యం. మూల్యాంకనం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వక్ఫ్ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేయాలి. చట్టం ప్రారంభానికి ముందు లేదా తర్వాత వక్ఫ్ ఆస్తులుగా గుర్తించిన ప్రభుత్వ ఆస్తులు వక్ఫ్ ఆస్తులుగా పరిగణించబడవు. జిల్లా కలెక్టర్ ఆస్తి వక్ఫ్ లేదా ప్రభుత్వ భూమి అని నిర్ణయిస్తారు, వారి నిర్ణయం అంతిమంగా ఉంటుంది. కలెక్టర్ రెవెన్యూ రికార్డులను అప్‌డేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు. కలెక్టర్ నివేదిక అందే వరకు వక్ఫ్ ఆస్తులను గుర్తించరు. వక్ఫ్ బోర్డు నిర్ణయాలకు సంబంధించిన వివాదాలు ఇప్పుడు హైకోర్టులను ఆశ్రయించవచ్చు. మౌఖిక ప్రకటనల ఆధారంగా ఆస్తిని వక్ఫ్‌గా పరిగణించే నిబంధనలను బిల్లు తొలగిస్తుంది. కంఎ÷-టోల్రర్, ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా లేదా నియమించబడిన అధికారులచే నియమించబడిన ఆడిటర్లచే వక్ఫ్ ఆస్తుల ఆడిట్‌లను ఆదేశించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ , రాష్ట్ర బోర్డులలో మహిళా ప్రాతినిధ్యం ఉండేలా సవరణలు కూడా కోరుతున్నాయి. 1995 నాటి వక్ఫ్ బోర్డుల చట్టానికి కేందప్రభుత్వం ప్రతిపాదించిన మార్పులు రాజకీయ చర్చకు దారితీశాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 ప్రకారం ముస్లిం సమాజం వారి భూమి, ఆస్తులు ,మతపరమైన వ్యవహారాలను నిర్వహించే స్వేచ్ఛ నుండి తొలగించడానికి ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి.

# బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళి



**అనకాపల్లి, ఆగస్టు 8 ఆంధ్రపత్రిక :** మార్క్సిస్టు పార్టీ నాయకులు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) సంతాప సభ అనకాపల్లి కార్యాలయంలో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ శంకర్రావు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి కె. లోకనాథం మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ఉద్యమాలలో ఉంటూ మార్క్సిస్టు పార్టీ నిర్మాణ దశ నుంచి అంచలంచలుగా ఎదిగారన్నారు. జ్యోతిబసు నాయకత్వంలోని క్యాబినెట్లో పలు మంత్రి పదవవులతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవి నిర్వహించారు. జ్యోతిబసు అనంతరం బెంగాల్ ముఖ్యమంత్రిగా 2000 సంవత్సరం నుంచి 2011 వరకు పదేళ్లపాటు ఉన్నారని, 18 ఏళ్ల పాటు శాసనసభ్యులుగా ఉన్నారన్నారు. బెంగాల్ అభివృద్ధికి ఎంతో కృషి చేసారు. ముఖ్యమంత్రిగా ఉంటూనే నిరాడంబర జీవితాన్ని గడిపారని, ముఖ్యమంత్రి అనంతరం పెద్ద బంగ్లా తీసుకోమన్న తీసుకోకుండా ప్రభుత్వ క్వార్టర్స్ లోనే రెండు గదుల ఇంటిలోనే తుది వరకు నివాసం ఉన్నారని, తమ కుటుంబ సభ్యులు కూడా ప్రజా రవానానే వినియోగించి ప్రజాప్రతినిధులకే ఆదర్శంగా నిలిచారన్నారు. తన ముఖ్యమంత్రిగా వచ్చే జీతాలు సైతం పార్టీకి ఇచ్చేవారన్నారు. ఆయన లేని లోటు బెంగాల్ ప్రజలతో పాటు పార్టీకి, ప్రజలకు తీరని లోటని ఆయన మరణానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ సిపిఎం నాయకులు ఆర్ శంకర్రావు, పెంటకోట శ్రీను, తాళయ్య బాబు, నాయన బాబు తదితరులు ప్రసంగించారు. అనకాపల్లి సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో నాయకులు మల్లికార్జున, ఈశ్వరరావు, ఉమామహేశ్వరరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, నరసింహ మూర్తి, సుభాషిని, రాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డ్ కలిగి ఉండాలి



**కె.కోటపాడు/చోడవరం,ఆగస్టు08(ఆంధ్రపత్రిక):** ఈ-శ్రమ్ కార్డ్ కలిగిన కార్మికులలో ఎవరైనా ప్రమాద వశాత్తు మరణిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి రెండు లక్షల రూపాయలు బీమా పొందవచ్చునని చోడవరం సహాయ కార్మిక అధికారి (ఎ.ఎల్.ఒ.) పి.సూర్యనారాయణ తెలిపారు. చోడవరం మండలం నరసయ్య పేటలో ఇటీవల మృతి చెందిన తాపీ మేస్త్రి ముమ్మన శ్రీనివాసరావుకు నామినీ అయిన ఆయన కుమారుడు అనిల్ కుమార్‌కు బ్యాంకు ఖాతాలో కేంద్రప్రభుత్వం నుంచి నేరుగా 2,00,000 రూపాయలు జమ అయ్యాయని ఆయన తెలిపారు. చోడవరం సహాయ కార్మిక శాఖ పరిధి బుచ్చియపేట, మాడుగుల, రావికమతం, చీడికాడ, సబ్బవరం, కె.కోటపాడు, దేవరాపల్లి మండలాల భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులు ఈ-శ్రమ్ కార్డులు పొందాలని కోరారు. దురదృష్టవ శాత్తు కార్మికులలో ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే, వారికి ఈ-శ్రమ్ కార్డు ఉంటే తమకు తెలియజేయాలని చోడవరం సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ పేర్కొన్నారు. కాగా మృతుడు శ్రీనివాసరావు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు బీమా సొమ్ము జమచేయడంతో భవన నిర్మాణ సంఘం సభ్యులు కోసర తాతారావు, గౌరినాయుడు, ఆకుల దేవుడు, జనపరెడ్డి రామకృష్ణ, ముమ్మన వాసు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## బుద్దదేవ్ మృతికి సిపిఎం ఘన నివాళి



**కాకినాడ, ఆగస్ట్ 8 (ఆంధ్రపత్రిక):** సిపిఎం అగ్ర నేత, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల గురువారం సిపిఎం కాకినాడ జిల్లా కమిటీ ఘనంగా నివాళులర్పించింది. కె వీరబాబు అధ్యక్షతన సుందరయ్య భవన్లో జరిగిన సంతాప సభలో సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్ మాట్లాడుతూ బుద్ధదేవ్ 2001నుండి 2011వరకు 11 సంవత్సరాల పాటు బెంగాల్ సీఎంగా పని చేశారని తెలిపారు. బెంగాల్ ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి కృషి చేసారన్నారు. తొలుత బుద్ధ దేవ్ భట్టాచార్య చిత్రపటానికి ఎం రాజశేఖర్, కెఎస్ శ్రీనివాస్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు నాయకులు కె సింహాచలం, ఎం విజయకుమార్, టి రాజా, వి చంద్రరావు, సత్యనారాయణ, మంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు



**రావికమతం ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** గురువారం జరగాల్సిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఆగస్టు 17న నిర్వహించినామని మండల విద్యాశాఖ అధికారి తలుపులు తెలిపారు. ముందుగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం గురు వారం ఎన్నిక జరగాల్సి ఉందన్నారు. అయితే వీటిని వాయిదా వేస్తూ డీఈవో ఉత్తరాలు జారీ చేశారని చెప్పారు. తిరిగి ఈ ఎన్నికలను 17న నిర్వహించాలని అదే చలో జాతీయ అని తెలిపారు.దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను మండలంలో 71 పాఠశాలలో జారీతో పాటు ఓటర్ల జాబితా ప్రదర్శించామని చెప్పారు. ఈనెల 12న ఈ జాబితా అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. చైర్మన్ ఎన్నిక వైస్ చైర్మన్ ఎన్నిక 17వ తేదిన నిర్వహించనున్నమని వివరించారు.

## మండల తహసీల్దార్‌గా మహేశ్వరరావు



**రావికమతం, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మండల నూతన తహసీల్దార్ గా ఎస్ ఏ మహేశ్వరరావు గురు వారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తూ శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. ఎన్నికలు ముగియడంతో తిరిగి మహేశ్వరావునే ఎమ్మార్వోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమైన ఆయన మాట్లాడు తూ రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి సిబ్బంది సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యతల అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

# బంగారు వరలక్ష్మికి పదివేల మంది మహిళలు రిజిస్ట్రేషన్

**మహిళలకు 400 గ్రాముల బంగారు వరలక్ష్మీ రూపులు**
**విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల**



**కోరుకొండ, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) :** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ఆధ్వర్యంలో బంగారు వరలక్ష్మి కానుక లక్కీ డ్రా కోసం పదివేల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు వెల్లడించారు. కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో గురువారం బంగారు వరలక్ష్మి కానుక రిజిస్ట్రేషన్ చేసుకున్న 21 వందల మంది నుండి లక్కీ డిప్ నిర్వహించారు. శ్రీరంగపట్నంలో ఈకార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈడ్రాలో విజేతలుగా నిలిచిన వారికి ఒక్కొక్కరికి గ్రాము బరువైన 7 వేల 500 వందల ఖరీదైన వరలక్ష్మీ బంగారు రూపును కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా బహుకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల్లో భక్తి భావం మరింత పెంచాలన్న ఉద్దేశంతో బంగారు వరలక్ష్మి కానుక 2 కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమం ఏజెన్సీ ప్రాంతమైన రంపచోడవరంలో నిర్వహించామని, ఇందుకూరుపేటలో నిర్వహించామని, కోరుకొండలో నిర్వహించామని, పెద్ద సంఖ్యలో మహిళలు బంగారు వరలక్ష్మి కానుక కోసం రిజిస్ట్రేషన్ చేసుకుని, లక్కీ డిప్ ద్వారా ఎంపికైవరలక్ష్మీ రూపు పొందగలిగారని తెలియజేశారు. శ్రీరంగపట్నంలో పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవ్వటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 11వ తేదీ గోకవరంలో లక్కి డిప్ నిర్వహిస్తామని, 12వ తేదీ గోకవరం మండలంలోని రూరల్ గ్రామాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ తీయించుకున్న వారికోసం లక్కీ డిప్ నిర్వహిస్తామన్నారు. శ్రీరంగంపట్నం గ్రామస్తులు, మహిళల్లో హిందూ ఆచార, సంస్కృతి, సాంప్రదాయాలు, పండుగలు పట్ల భక్తి భావాలు అధికంగా ఉన్నాయని, దీంతో ఇక్కడ ప్రత్యేకంగా బంగారు వరలక్ష్మి కానుక-2 నిర్వహించేమన్నారు. 2,020 మంది స్త్రీ మూర్తులు పేరు నమోదు చేసుకోగా, లక్కీ డ్రాలో 50 మంది విజేతలుగా నిలిచారని తెలిపారు. వారందరికీ బంగారు వరలక్ష్మి రూపును ఉచితంగా అందజేశామని తెలిపారు. హిందు సమాజంపై జరుగుతున్న కుట్రలు,దాడులు అరాచకాలను చూసి, సహించలేక హిందూత్వ పరిరక్షణ, సమాజ అభివృద్ధికి పనిచేయడానికి నిర్ణయించుకున్నానని తెలిపారు. తాను పుట్టిన గోకవరం గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి కోటి రూపాయల వరకు ఖర్చు చేశానని, గోకవరం దేవిచౌక్ అమ్మవారికి ఏడు లక్షల రూపాయలు భక్తులు విరాళంగా ఇవ్వగా, తాను 13 లక్ష రూపాయలు వేసి, 20 లక్షల వ్యయంతో నవరత్న ఖచ్చిత బంగారు కిరీటం, అలాగే అమ్మవారికి రథం, ధ్వజ స్తంభాన్ని కూడా చేయిస్తున్నామన్నారు. గోకవరం చుట్టు పక్కల వంద గ్రామాల వరకు కూడా తమ కార్యక్రమాలు విస్తరించి, సేవా పనులు చేస్తున్నమన్నారు. నిరుపేదలైన భర్త లేని ఆడవాళ్లకు, దయానియస్థితిలో ఉన్న వారికి, వృద్ధులు, ఆహారం కోసం ఇబ్బంది పడే వారికి ప్రతి నెల ఉచితంగా 25 కిలోల బియ్యం బస్తాను అందిస్తున్నామని, మీ గ్రామంలో కూడా అటువంటి వారు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి కూడా సహాయం అందిస్తామన్నారు. విద్యార్థులలో చిన్నప్పటి నుంచే మానసిక ఉల్లాసాన్ని, మేధస్సును పెంపొదించడానికి కళాభారతి వందనం కార్యక్రమం ద్వారా కూచిపూడి నత్యం సంగీతం, డాన్స్ క్లాసులు నేర్పిస్తున్నామన్నారు. ఒకటి, రెండు, కాదు దాదాపు 12 రకాల సేవ కార్యక్రమాలను తాను నిత్యం నిర్వహిస్తున్నానని తెలిపారు. లక్కీ డ్రా లో రూపులు రానివారు నిరుత్సహ పడవద్దున్నారు. మీరు రిజిస్ట్రేషన్ చేసుకున్న స్లిప్పులను ఐదు సంవత్సరాలు వరకు భద్రంగా దాచుకోవాలిని, ప్రతి ఒక్కరికి ఏదో ఒక సంవత్సరం తప్పకుండా వరలక్ష్మి రూపును గెలుచుకుటారని అన్నారు. మరొక ముఖ్య విషయం ఏంటంటే ఎవరైనా మీకు ఫోన్ చేసి మీకు బంగారు వరలక్ష్మి కానుక తగిలింది, మీ బ్యాక్ అకౌంట్ నెంబర్ చెప్పండి ఫోన్ కి ఒక ఓటిపి వస్తుంది, దాన్ని మాకు చెప్పండి అని గాని ఫోన్ చేస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మా సిబ్బంది ఎవరు కూడా బ్యాంక్ డిటైల్స్, ఓటీపీ, వంటివి అడగమన్నారు. రామసేన ట్రస్ట్ ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తునానని వెల్లడించారు. గత ఏడాది గోకవరం గ్రామంలో చేపట్టిన బంగారు వరలక్ష్మి కానుకకు విశేష స్పందన వచ్చి మహిళల్లో ఎంతో ఆనందాన్ని కలగా జేయడంతో ఈ ఏడాది ఈకార్యక్రమాన్ని చుట్టుపక్కల మండలాలకు కూడా విస్తరించామని తెలిపారు. ఈకార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్నదొర, శ్రీరంగపట్నం సర్పంచ్ మద్దాల అమ్మాజీ రమణ, మాజీ జడ్పీటీసీ తనకాల నాగేశ్వరావు, సూరిశెట్టి మహేష్, రాపేటి సూర్యచంద్రం, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్నదొర, ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్, తొరం తేజ కిరణ్, శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెక్కల వేలం పాట 5 లక్షల 67 వేలు



**మొగల్తూరు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురువారం దేవాలయ అధికారి గుమ్ములూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొబ్బరి చెక్కల వేలం పాట కార్యనిర్వహణాధికారి దెందుకూరి రామకృష్ణంరాజు నిర్వహించగా భీమవరం పట్టణానికి చెందిన నాగిడి సాంబమూర్తి సుమారుగా 5 లక్షల 67 వేల రూపాయలు పాటు ద్వారా కైవసం చేసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాటదారులు ముత్యాలపల్లి గ్రామస్తులు పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొగల్తూరు హైస్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం



**మొగల్తూరు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్ధమాన రవిశంకర్ సర్కార్ అధ్యక్షతన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. స్కూలు మేనేజ్మెంట్ విద్యా కమిటీలో కమిటీ చైర్మన్ గా కొల్లాటి విశా లక్ష్మి ఉపాధ్యక్షులుగా గాది సత్తిబాబు, మరియు 13 మంది కార్యవర్గ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులుగా ఎం.డి.మహమ్మద్ షేక్ మొహిద్దిన్ ఉస్మాని, వెలిది వరహాలరావు మరియు నలుగురు ఎక్స్ అఫీషియ సభ్యులుగా ఎంపికైన వారిలో ఉన్నారు. నూతనంగా ఎంపికైన స్కూల్ విద్యా కమిటీ కార్యవర్గాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు నిప్పులేటి తారక రామారావు, కొల్లాటి గోపి, వాటాల రాజు,బొక్క చంటి లక్కు బాబి, ఇంజెట్టి దానం, వాటాల కృష్ణమూర్తి, ముక్కు పుల్లయ్య నాయుడు, దేశంశెట్టి శ్రీనివాస్, లక్కు బాలాజీ, మెండే రాజేష్ కుమార్, వాతడి తాతయ్య, కొప్పాడి నాగరాజు, వాటాల సోమరాజు, వాటాలకృష్ణ, గుబ్బల వీర వెంకట నాగరాజు,మామిడి శెట్టి సత్యనారాయణ, పాల రాంబాబు, డొల్ల రత్నంరాజు, బొల్లా చంటి, కొల్లాటి భోగరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సహకారంతో హై స్కూల్ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## ఈనెల 11వ తేదీ మాల మహానాడు నిరసన సంస్మరణ సభ



**మొగల్తూరు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పుపై నిరసన మరియు మాల మృతివీరుల సంస్మరణ సభ సందర్భంగా అమలాపురం గడియారం సెంటర్లో ఈనెల 11వ తేదీ జరిగే వేదిక సభ విజయ వంతం చేయాలని పివి రావు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పాండు అశోక్ కుమార్, పివి రావు అధ్యక్షుడు గుమ్మపు సూర్య వరప్రసాద్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మ మల్ల నరసింహారావు, పెను మదం సొసైటీ అధ్యక్షుడు సొసైటీ అధ్యక్షుడు వీరస్వామి పివి రావు మాల మహానాడు మొగల్తూరు మండల అధ్యక్షుడు ఇంజెటి కుమార్ స్వామిలు పిలుపునిచ్చారు. గురువారం నరసాపురంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటి వల్ల సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి బైల త్రివేది చెప్పినట్టు ఆ తీర్పు రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతీసే తీర్పు మాల, మాల అనుబంధాల కులాల హక్కులను దేశంలోని దళితుల హక్కులను కాల రాయడమేనని వారు అభిప్రాయం చేశారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు తెలియజేస్తూ జరిగే ఎస్సీ వర్గీకరణ తీర్పుపై నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. మరో న్యాయపోరాటానికి సిద్ధం కావాలని వారు.

## పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి



**అనకాపల్లి, ఆగస్టు 8 ఆంధ్రపత్రిక :** పరిసరాల పరిశుభ్రత వల్లే ఆరోగ్యం వస్తుందని తుమ్మపాల సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అన్నారు గురువారము సచివాలయం 3లో విద్యుత్ నగర్ వినాయకుడు గుడి దగ్గర చెత్తలను తీసే రిక్షాను ప్రారంభించారు మన గ్రామంలో శానిటేషన్ మెరుగుపరచడానికి అన్ని రకాల ప్రయత్నాలు పాలకవర్గం ప్రయత్నం చేస్తుంది తుమ్మపాల గ్రామం అంతటినీ శుభ్రంగా ఉంచడానికి ప్రజలు సహకరించాలని ప్లాస్టిక్ వాడుకానీ తగ్గించాలని కోరడమైనది అన్నారు, శుభ్రంగా ఉంచడానికి ప్రయత్నంలో భాగం వీధుల్లో చెత్త ను తొలగించే రిక్షాలను ప్రారంభించమన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్యనాయు డు, 14వ వార్డు నెంబర్ కొయ్య భాస్కర్, 17 వార్డ్ మెంబర్ తర సత్యారావు, సూరంపూడి రఘు రామ య్య, పోరాడ శ్రీనివాసరావు,మొల్లి భాను, వారాది సత్యనారాయణ, మలుగు సత్యనారాయణ మొలుగు శ్రీను, బాల త్రిపుర సుందరి యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గవరజాతీయ విద్యార్థులకు ఉపకార వేతనాములు



**అనకాపల్లి, ఆగస్టు 8 ఆంధ్రపత్రిక :** గవరపాలెంలో శ్రీ గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్స రం వలె ఈ సంవత్సరం కూడా సంఘ నియమ నిబంధనలకు సరిపోయే అర్హత గల గవర జాతీయలు పేద విద్యార్థులకు ఉపకార వేతనాములు యిస్తున్నామని ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ తెలియజేశారు. 2024 -2025 పాలిటెక్నిక్, ఐఐఐటి, ఈసె ట్టు, ఇంజనీరింగ్, మెడిసిన్, బి డి ఎస్, ఐఐటి, నెట్ మొదలగు టెక్నికల్ కోర్స్ ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించిన అనకాపల్లి జిల్లా పరిసర ప్రాంతాల గవర పేద విద్యార్థులు ఆ కోర్సుల్లో చేరిన వారు ఉపకార వేతనాలు కోసం శ్రీ గౌరీ సేవా సంఘం ఆఫీసులో దరఖాస్తు తీసుకోవాలని వారు తెలియజే శారు, పూర్తి చేసిన దరఖాస్తులు 3-09-2024 లోపు ఆఫీసులో అందజేయవలసిందిగా కోరారు. గతంలో స్కాలర్షిప్ తీసుకున్నవారు రెన్యూవల్ కొరకు వార్త లిస్టు హాల్ టికెట్లను సెప్టెంబర్ 3 లోపు ఆఫీసులో అందజేయాలని పూర్తి వివరాలకు ఫోన్ నెంబర్ 9291445574 (శ్రీనివాస్) సంప్రదించాలని తెలియజేశారు.

## కూటమి నాయకులు సహకారంతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

**జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొల్లాటి గోపి**



**మొగల్తూరు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నూరు శాతంలో ఎన్డీఏ కూటమి నాయకులు బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించారని మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొల్లాటి గోపి అన్నారు. గురువారం మొగల్తూరు శ్రీ పెనుమచ్చ రంగరాజు జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పరిశీలనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు మండలంలో గల 10 జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు ఎన్డీఏ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతినిధుల సూచనల ప్రకారం స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు అత్యధికంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుపొందారని ఆయన తెలిపారు. మొత్తం 10 జిల్లా పరిషత్ హై స్కూల్‌లలో ఏడు జనసేన పార్టీ రెండు తెలుగుదేశం పార్టీ ఒకటి బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు చైర్మన్ రేసులో గెలిచిన వారిలో ఉన్నారని గోపి తెలిపారు. నీటి తిప్ప హై స్కూల్లో పోతినీడి బాలాజీ (జనసేన), జగన్నాథపురం హైస్కూల్లో పోతుల ఆంజనేయులు (జనసేన), కాళీపట్నం హైస్కూల్లో జక్కం శెట్టి బాలాజీ (టిడిపి), ముత్యాలపల్లి హైస్కూల్లో కొల్లాటి చూడామణి (బిజెపి), కేపీ పాలెం హైస్కూల్లో బొక్క ఇంద్ర (జనసేన), పేరుపాలెం హైస్కూల్లో ఒడ్డు సూర్యచంద్ర (టిడిపి), చేరే పాలెంలో దేవి శ్రీనివాస్ (జనసేన), పాతపాడు హైస్కూల్లో బొడ్డు సామోరు, (జనసేన) రామనపాలెం హైస్కూల్లో పిప్పళ్ళ మురళీకృష్ణ(జనసేన) మొగల్తూరు హైస్కూల్లో కొల్లాటి విజయలక్ష్మి(జనసేన) నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సహకారంతో ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా హైస్కూల్లో అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయునున్నట్లు ఆయన తెలిపారు. మొగల్తూరు మండలంలో ఎన్డీఏ కూటమి నాయకులు సహకారంతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా నూరు శాతం గెలుపుకు కృషి చేసిన ప్రతి వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బంటుమిల్లి డిగ్రీ కళాశాలలో
# ఘనంగా క్విట్ ఇండియా ఉద్యమ వేడుక



**బంటుమిల్లి, ఆగస్టు8 ఆంధ్రపత్రిక :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం క్విట్ ఇండియా ఉద్యమ వేడుకలు వైస్ ప్రిన్సిపల్ బి దేవరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం చరిత్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడింది వైస్ ప్రిన్సిపల్ దేవ జయరాజు మాట్లాడుతూ గాంధీ, సత్య అహింస ఆయుధాలుగా స్వాతంత్ర ఉద్యమం డూ ఆర్ డై అని పిలుపునిచ్చి యావత్ భారతదేశాన్ని ఏకతాటిపై నిలబడి స్వాతంత్రం కోసం పోరాడాలని సూచించారని విద్యార్థులకు వివరించారు. కోఆర్డినేటర్ హిమాలిని దేవి మాట్లాడుతూ అనేకమంది స్వాతంత్ర కృషి ఫలితమే నేటి భారతదేశమని వివరించారు ఈ కార్యక్రమంలో జరీదా బేగం,డాక్టర్ సత్య రాజేష్, జోత్స్న, చలం ప్రసాద్ సుజాత విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## గురుకుల పాఠశాల ఎస్ఎంసి కమిటీ సభ్యులతో
# టిడిపి జనసేన నాయకులు

### అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం



**ఎ కొండూరు, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలలో గురువారం జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీకి చెందిన బాలమర్తి నాగమణి ఎస్ఎంసి ఛైర్ పర్సన్ గాను, జనసేన పార్టీకి చెందిన వెంపాటి చినబాబు, వైస్ ఎస్ఎంసి ఛైర్ పర్సన్ గాను ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, 18 మందిని సభ్యులుగాఎన్నుకున్నారు. కో ఆప్షన్ సభ్యులుగా మండల టిడిపి అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, కృష్ణారావు పాలెం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాబా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పూర్తిస్థాయిలో సహకరించకుండా వైసీపీ పార్టీకి చెందిన కొందరు సభ్యుల పేర్లను ముందుగానే నమోదు చేసి ఎన్నిక అయిపోయిందని చెప్పటంతో, అక్కడికి చేరుకున్న టిడిపి జనసేన పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా ఎన్నిక సామరస్యంగా విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో జరపాలని ఆదేశించటంతో, తిరిగి ఎన్నికను జరిపారు. ఈ ఎన్నికలో మెజారిటీ సభ్యులు టిడిపి జనసేన పార్టీ చెందినవారు ఉండటంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ ఎన్నికకు ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు తో పాటు, ఎంఈఓ ఎం. రాజశేఖర్, ఎంఈఓ 2 ఈ ఎల్ సి కేశవరావు, చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వర్ణ కుమార్, సహకరించడంతో ఎన్నిక ప్రశాంత వాతావరణంలో వివాదాలు, విభేదాలకు తావు లేకుండా.ఎన్నిక జరిగింది. ఈ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరగటానికి ఎ.కొండూరు ఎస్సై చల్లా కృష్ణ, పోలీస్ సిబ్బంది సహకరించారు. మండలంలోని 51 పాఠశాలల్లో టిడిపి, జనసేన, పార్టీలకు చెందిన ఎస్ఎంసి ఛైర్మన్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల టిడిపి అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాసం మునియ్య, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, మొహిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులకు, సెక్రెటరీలకు శిక్షణ కార్యక్రమం



**ఆగిరిపల్లి ఆగస్టు 8 ఆంధ్రపత్రిక :** ఆగిరిపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 8 నుండి 10 వ తారీకు వరకు మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రేడ్ వన్, గ్రేడు ఫైవ్ కార్యదర్శులకు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధిపై, వీధి దీపాల నిర్వహణ, డంపింగ్ యార్డులు, పారిశుద్ధ్యల నిర్వహణపై రెండు రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, చివరి రోజు డంపింగ్ యార్డ్ల పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో శామ్యూల్ తెలియజేశారు.

# జిల్లాలో ఆదివాసి దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ప్రపంచ ఆదివాసి దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె యన్ జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆర్ట్స్ కాలేజ్ నుండి కంబాల చెరువు వరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథిగా హాజరు కానుండగా, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులతో ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక బొమ్మూరులోని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రశాంతంగా ఎస్.ఎం.సి ఎన్నికలు

### 55 పాఠశాలల్లో ఏకగ్రీవం



**రావులపాలెం, ఆగష్టు 08 ఆంధ్రపత్రిక:** రావులపాలెం మండలంలోని 55 ప్రభుత్వ పాఠశాలలకు గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్.ఎం.సి) ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. 9 ఉన్నత పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలు, 44 ప్రాథమిక పాఠశాలల్లో మండల విద్యా శాఖాధికారి బైర్రాజు శ్రీనివాసరాజు, ఎంపీడీవో ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్.ఎం.సి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల్లో భాగంగా ప్రతి పాఠశాలలో తరగతికి ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు సభ్యులుగా ఎన్నికయ్యారు. వారి నుంచి రిజర్వేషన్ ప్రకారం ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను ఎన్నుకున్నారు. ఎం.ఆర్.ఓ పద్మ, ఏ.ఎల్.ఎస్.సి కో ఆర్డినేటర్ డి. రమేష్ బాబు, వి.ఆర్.ఓలు, వి.ఆర్.ఏలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఎన్నికైన హైస్కూళ్ళ ఛైర్మన్లు వీరే:**
మండలంలోని పొడగట్లపల్లి జెడ్పీ ఓరియంటల్ ఉన్నత పాఠశాల ఛైర్మన్‌గా జాలాది సహదేవుడు, రావులపాలెం బాలుర హైస్కూల్ కి నందం వీర వెంకట సత్యనారాయణ, బాలికల హైస్కూల్‌కి కోట సోమేశ్వరరావు, గోపాలపురం జెడ్పీ బాలుర హైస్కూల్‌కి యాళ్ళ రమేష్ బాబు, బాలికల హైస్కూల్‌కి గొర్రెల లక్ష్మీ దీప్తి, ఈతకోట జెడ్పీ హైస్కూల్ కి పి.రమేష్, ఊబలంక జెడ్పీ హైస్కూల్‌కి ఎం. సురేశ్వర రెడ్డి,వెదిరేశ్వరం జెడ్పీ హైస్కూల్‌కి మారే సుబ్బాయమ్మ, దేవరపల్లి జెడ్పీ హైస్కూల్‌కి విత్తనాల రామకృష్ణ ఎస్.ఎం.సి ఛైర్మన్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంఇఓ శ్రీనివాసరాజు తెలిపారు.

# రాష్ట్రంలో విత్తనాల కొరత
# లేకుండా చర్యలు

**అమరావతి,ఆగస్ట్8 ఆంధ్రపత్రిక :** రాష్ట్రంలో విత్తనాల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు.. రాష్ట్రంలో సాగవుతున్న ప్రాంతాన్ని వంద శాతం ఈ క్రాపింగ్ కింద నమోదు చేయాలని స్పష్టం చేశారు.. జుల్కై నెలలో వరదల వల్ల ప్రభావితమైన రైతులకు 36 కోట్ల ఇన్ పుట్ సబ్సీడీని రాష్ట్ర విపత్తు నిధి నుంచి మంజూరు చేయాలని ఆదేశించారు. వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని పెంచాలని క్లారిటీ ఇచ్చారు.. ప్రస్తుతం రాష్ట్రంలో 140 డ్రోన్లు మాత్రమే వినియోగిస్తు న్నామని వెల్లడిరచారు అధికారులు. ఇక, కరవు ప్రాంతాల్లో మాయిశ్చర్ ను ఉపగ్రహ ఛాయాచిత్రాల ద్వారా పరిశీలన చేసి చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో ఉద్యాన పంటల ఉత్పత్తి పెరిగేలా చర్యలు చేపట్టాల్సిందిగా సూచించారు. ఇక, మైక్రో ఇరిగేషన్ మాన్యుఫాక్చరింగ్ పార్కు ఏర్పాటుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు నాయుడు.. నిమ్మ, టమాటా, మామిడి వంటి ఉత్పత్తుల విలువ జోడిరచే విధంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రోత్సహించాలన్న సీఎం. ఈ ఉత్పత్తుల ఎగుమతులకు ఎయిర్ కార్గో సేవల్ని అందించేలానూ చూడాలని స్పష్టం చేశారు.. త్వరలోనే ప్రారంభించనున్న అన్నదాత సుఖీభవ కార్యక్రమం అమలుపై కొన్ని సూచనలు చేశారు.. లబ్దిదారులను గుర్తించేందుకు మొబైల్ నెంబర్లు%-% బ్యాంకు ఖాతాలను అనుసంధానానికి ఆదేశించారు.. ఈ మేరకు జియో ట్యాగ్ చేయాలని సూచించారు. వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సచివాలయంలో జరిగిన సవిరీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నూటికి నూరు శాతం ఈ%-%క్రాప్ నమోదు చేయాలని, జుల్కైలో భారీవర్షాలకు దెబ్బతిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్ పుట్ సబ్సీడీ అందివ్వాలని కోరారు. పొలాల్లో పురుగు మందులు పిచికారికి డ్రోన్లు వినియోగించేలా ప్రోత్సహించాలని, రాష్ట్రంలో డ్రోన్ టెస్టింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ పరికరాల తయారీకి మానుఫ్యాక్చరింగ్ పార్కు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. కాగా ఈ సవిరీక్షలో వ్యవసాయ యాంత్రీకరణ, గ్రామ సచివాలయ ఉద్యోగులు మాతృ సంస్థలకు అనుసంధానం చేయడం వంటి పలు కీలక అంశాలపై చర్చించారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడితో పాటు అధికారులు పాల్గొన్నారు.

## తిమ్మాయపాలెం పాఠశాలలో
# స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నిక



**అద్దంకి, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ (విద్యా కమిటీ) ఎన్నికను గురువారం మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సర్వేశ్వరరావు తెలిపారు వారు మాట్లాడుతూ ఎన్నికల నియమాలను పాటిస్తూ విద్యా కమిటీ కి విద్యార్థుల తల్లిదండ్రులకు ఓటు హక్కు కల్పించి ఛైర్మన్ వైస్ ఛైర్మన్‌గా కొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమక్షంలో ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు. కమిటీకి ఛైర్మన్ గా కురుగంటి నాగవల్లి వైస్ ఛైర్మన్ అద్దంకి మహేష్ కొంతమంది కమిటీ సభ్యులగా ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణం చేయించారు ఎన్నికైన కమిటీని అభినందించి మన పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి అర్ పి రమేష్ తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరద బాధితులకు
# రైస్ వితరణ చేసిన శ్రీరాం సాయి ప్రసాద్



**జగ్గయ్యపేట,ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** జగ్గయ్యపేట పట్టణంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు రైస్ ను అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సోదరుడు శ్రీరాం సాయి ప్రసాద్ రైస్ తరలిస్తున్న వాహనానికి జండా ఊపి ప్రారంభించారు.

## దాట్లవారిపాలెం పాఠశాల విద్యా కమిటీ
# ఛైర్మన్‌గా గడ్డం సంసోన్



**నూజెండ్ల,ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** మండలంలోని దాట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో గల ఎంపీపీ పాఠశా లకు ఛైర్మన్‌గా గడ్డం సంసోను వైస్ ఛైర్మన్ గా పసుపుల రాములమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు వి.వి సూర్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఛైర్మన్ గా ఎన్నికైన సంసో న్ మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఛైర్మన్గా ఎన్నుకున్న పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు అదే విధంగా నాపై పెట్టిన ఈ బాధ్యతను పాఠశాల అభివృద్ధికి మరియు పిల్లల అభివృద్ధికి కృషిచేసి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తానని అన్నారు. ఛైర్మన్ అయిన సంసోన్‌కు పలువురు అభినందనలు తెలియజేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# నరసింహుని రూపంలో అరుదైన పీత..

### స్వామి కృప అంటున్న చెరువు యజమాని



**బంటుమిల్లి, ఆగస్టు8 ఆంధ్రపత్రిక :** బంటుమిల్లి మండలంలోని చొరం పూడి పంచాయతీ శివారు వడ్ల గరువు గ్రామంలో పెదసింగ్ లక్షణరావు అతని కుమారుడు పెదసింగ్ నాగశ్రీను అగ్నికుల క్షత్రియులు వీరు గ్రామంలో చేపల రొయ్యల పీతల పెంపకం చేస్తూ ఉంటారు. గురు వారం పట్టుబడిలో ఉన్న సమయంలో వలలో తమ కుల దైవం అంతర్వేది ఉగ్ర నరసింహుని ముఖ ఆకారం వీపుపై గల పీత వలలో లభ్యమయ్యింది. దాంతో చుట్టూ పక్కల జనాలు ఆ పీతను చూడటానికి పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఈ సందర్భంగా పీతను పాత్రికేయులకు చూపిస్తూ నాగ శ్రీను మీడియాతో మాట్లాడారు. తాము ఎప్పటినుంచో అంతర్వేది స్వామి దర్శనంకు వెళ్లాలని అనుకుంటున్నామని యిప్పుడు ఆ స్వామి ఈ రూపంలో మమ్మల్ని కటాక్షించారని దాదాపు ఒక కేజీ పది గ్రాముల బరువున్న ఈ పీతకు మార్కెట్‌లో 2000 పైన యిస్తారని కానీ మేము దీన్ని సంరక్షణ చేపట్టాలని నదిలో గాని సముద్రంలో గాని నర్సింహా స్వామి రూపం గల ఈ పితను వదులుతామని తెలిపారు.



సచివాలయంలో గురువారం వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి హాజరైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేస్తున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. ఢిల్లీరావు.

## గుండ్లకమ్మలో ఇసుక అక్రమ రవాణాను
# పాల్పడితే కఠిన చర్యలు



**అద్దంకి, ఆగస్టు8 (ఆంధ్రపత్రిక):** గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమా వేశాన్ని ఉద్దేశించి చీరాల ఆర్టీవో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గుండ్లకమ్మ నాది తీరంలో వెంపరాల నుండి మణికేశ్వరం వరకు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత విసుక పాలసీని పగడ్బందీ అమలు చేయాలంటే అక్రమ రవాణాను అరికట్టాలని అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో అద్దంకి మండల తహసిల్దార్ శ్రీ చరణ్ ఎంపీడీవో సత్యనారాయణ డిప్యూటీ తహసిల్దార్లు వీఆర్వోలు సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటకు చెందిన చిత్ర కళాకారుడు ఆల్లి చంద్రశేఖర్ ఈరోజు ఆగస్టు 9 అంతర్జాతీయ ఆదివాస దినోత్సవం సందర్భంగా ఆదివాసి స్త్రీ చిత్రమును వారి విచిత్ర వేషధారణ అలంకరణలను వాటర్ కలర్స్ తో మొక్కజొన్న పొన్నుపై అద్భుతంగా చిత్రీకరించినారు.

## వయనాడ్ బాధితుల కొరకు
# సిపిఎం విరాళాల సేకరణ




**వత్సవాయి,ఆగస్టు8 ఆంధ్రపత్రిక :** వయానాథ్ విపత్తు బాధితులకు మండల కేంద్రమైన వత్సవాయిలో గురువారం సిపిఎం పార్టీ నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయా నాడ్డు గ్రామాలు వరదలకు కొట్టుకు పోయి అనేకమంది ప్రజలు మరణించారని అన్నారు బాధితుల కుటుంబాల్ని ఆదుకోవాలని ఆలోచనతో సిపిఎం పార్టీ విరాళాల సేకరణ పిలుపులో భాగంగా గురువారం వత్సవాయిలో ప్రజల వద్ద నుండి క్యాంపెయిన్ నిర్వహించారు.సహకరించి బాధితులు ఆదుకోవాలని సిపిఎం నాయకులు ప్రజల్ని విజ్ఞప్తి చేశారు. విరాళాలు సేకరించగా పదివేల మూడు వందల ముప్పై రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు, పెంటి కోటేశ్వరావు, బి రాము, వెంకటరత్నం, కూరపాటి వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# డిపి తండాలో పేరెంట్స్ కమిటీ ఎన్నిక



**జగ్గయ్యపేట,ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ధర్మవరప్పాడు తండాలో పాఠశాల నందు జరిగిన పేరెంట్స్ కమిటీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఛైర్ - పర్సన్‌గా ధారావతు రోజా భర్త తావురియా, మూడావతు ప్రసాద్ తండ్రి గోపి (వైస్ ఛైర్మెన్)ఎన్నిక కావడం జరిగింది. ఈ విజయం కోసం కష్టపడ్డ ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మరియు సానుభూతి పరులు అందరికీ భూక్యా లవకుశ తండ్రి భూక్య శ్రీ రామ్ నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల పట్ల జవాబుదారీతనం తో విధులు నిర్వహించండి

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు -సచివాలయ సిబ్బందికి కమిషనర్ దిశానిర్దేశం



**తిరుపతి, ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** ప్రజల పట్ల జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలోని సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న అమెనిటీ సెక్రటరీ లు, శానిటరీ సెక్రటరీ లు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ, హెల్త్ సెక్రటరీలతో పాటు ఆయా విభాగాల అధిపతులతో గురువారం కచ్చపి ఆడిటోరియంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఆయా విభాగాల సెక్రటరీ ల పరిధి, చేయాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీకు కేటాయించిన విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అన్ని విభాగాల సెక్రటరీ లు కలసి మెలసి విధులు నిర్వహించాలని, ఇది తనది కాదు అంటూ నిర్లక్ష్యం విహించారాదని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజూ ఇంటింటికీ వాహనాలు వెళ్లి చెత్త సేకరణ జరిగేలా శానిటరీ సెక్రీటరీలు పర్యవేక్షించాలని అన్నారు. వీధుల్లో, రోడ్ల పైన ఎక్కడా చెత్త వేయకుండా, పరిసరాలు శుభ్రంగా ఉండేలా కిందిస్థాయి సిబ్బంది సమన్వయం చేసుకుని శుభ్రం చేయించాలని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారులు, సిబ్బంది నగరంలో ఎక్కడా భవన నిర్మాణ వ్యర్థాలు లేకుండా చూడాలని, అనధికారిక నిర్మాణాలు, ఫ్లెక్సీలు, హోర్డింగులు లేకుండా చూడాలని అన్నారు. భవన నిర్మాణాలకు అన్ని అనుమతులు నిర్దిష్ట సమయంలో అందజేయాలని అన్నారు.

నగరంలో డ్రెయిన్లు, ప్రజలకు అవసరమైన రోడ్లు, గుంతలు లేకుండా చేయడం, నిర్దిష్ట సమయంలో ప్రతి ఒక్కరికీ నీరు అందేలా ఆమెనిటి సెక్రటరీ లు చూడాలని అన్నారు. హెల్త్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య క్షేమాలు తెలుసుకొని వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలని అన్నారు. మన హెల్త్ క్లినిక్స్ లో అన్ని వైద్య సదుపాయాలు అందేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా సెక్రటరీలకు ఇచ్చిన విధుల మేరకు కింది స్థాయి సిబ్బంది, ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చక్కబెట్టాలి అన్నారు. ఏదో వచ్చామా, వెళ్ళామా అని కాకుండా చిత్తశుద్ధి తో విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో రాజీ లేకుండా వ్యవహరించాలని అన్నారు. నగర శుభ్రత, ప్రజా సంక్షేమమే మన ధ్యేయమని, మనం ముందడుగు వేస్తే ప్రజలు కూడా మన వెంట నడుస్తారని ఆదిశగా అందరూ అధికారులు కృషి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, డి. ఈ.లు విజయకుమార్ రెడ్డి, సంజయ్ కుమార్, నరేంద్ర, మహేష్, శ్రావణి, రాజు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్, యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు రెడ్డి, ఏసిపి బాల సుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూమి పూజకు అందరూ ఆహ్వానితులే..

### ఈనెల 12న నూతన ఆలయానికి భూమి పూజ

### విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు



**హిందూపురం,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని నూతన కూరగాయల బిల్డింగ్ ఆవరణంలో నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ భవన నిర్మాణంకు ఈనెల 12వ తేదీన భూమి పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు జేఈ వెంకటస్వామి, నెట్టప్ప, రాఘవేంద్ర, అమర్నాథ్, చంద్ర, నిమ్మకాయల రాము తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి హాజరవుతారని తెలిపారు. ముఖ్యంగా ఈ ఆలయం నిర్మాణ భాగం కేవలం స్టోన్ ద్వారా ప్రముఖ పుణ్యక్షేత్రం కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం తరహాలో దాతల సహకారంతో నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు.కదిరి లక్ష్మీనరసిం హస్వామి తేరు, పూజా కార్యక్రమాలు సలహాలు హిందూపురం పట్టణం నడిబొడ్డున నిర్మిస్తున్న ఈ ఆలయం అదే తరహాలో భక్తులకు అనుకూలంగా నిర్మించి కార్యక్రమాలు అదే తరహాలో నిర్వహిం చాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా శ్రీ అయోధ్య రామ మందిరంలో ఆలయ నిర్మాణానికి పని చేసినటువంటి ముఖ్య శిల్పులు ఈ గుడి నిర్మాణంలో భాగ్య స్వామిలై పనిచేస్తున్నట్లు తెలిపారు. నిర్మించతలపడిన ఈ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సర్వంగ సుందరంగా భక్తులకు నేటి తరాలకు ప్రజలకు భక్తులకు కనువిప్పు కలిగే విధంగా ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

### చైర్మన్లు పాఠశాలల అభివృద్ధికి తోడ్పడాలి : ఎమ్మెల్యే అమర్



**వి.కోట ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ అధ్వర్యంలో పాఠశాలలకు ఎన్నికలు జరిగాయి. గురువారం మండలంలోని మొత్తం 26 ఉన్నత పాఠశాలలకు ఎన్నికైన చైర్మన్లతో సమావేశమైనా పలమనేరు శాసన సభ్యులు పాఠశాలల అభివృద్ధికి విద్యా కమిటీ సభ్యులు తోడ్పడాలని సూచించారు. ఆ మేరకు గురువారం సాయంత్రం స్థానిక పంచాయతీరాజ్ అతిధి గృహంలో ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్థులు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయాలనే సదుద్దేశంతో ప్రభు త్వం విద్యా కమిటీల ఏర్పాటు చేసిందన్నారు. పాఠ శాలలోని విద్యార్థుల ఉత్తీర్ణతతో పాటు మౌలిక సదుపాయాలు విద్యా ప్రమాణాల పెంపులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమకు లభించిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని మంచి ఉత్తీర్ణత ఫలితాలు వచ్చేలా ఉపాధ్యా యులకు సహకరించాలని సూచించారు. అనంతరం మాజీ ఏఎంసి చైర్మన్ రామచంద్ర నాయుడు కమిటీ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబాబు, ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, నాగభూషణం,రాము, విశ్వనాథ్,కోదండ, జనార్ధన్, శబరీష్ తదితరులున్నారు.

# అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించండి

### -పార్లమెంట్‌లో కేంద్రాన్ని కోరిన ఎంపీ అంబికా.....



**హిందూపురం, ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక ) :** అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలని రోడ్డు, ట్రాన్స్పోర్ట్ మంత్రిని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్ లో ప్రశ్నోత్తర సమయంలో కోరారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాయలసీమలో ప్రధాన నగరంగా అభివృద్ధి చెందుతున్న అనంత నగరంలో రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగి పోతుండం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అను నిత్యం ప్రమాదాలు జరుగుతూ ప్రాణ నష్టం జరుగుతొందని, నగరానికి ఒకవైపు బుక్కరాయ సముద్రం చెరువు , దేవరకొండ వుండటం వల్ల నగరం అంతా జాతీయ రహదారి చుట్టూ పెరగడం వల్ల ట్రాఫిక్ అంతా పెరిగి రోడ్లు ఇరుకుగా వుండటం మూలాన నగారికి ఐదు ప్రధాన రహదారులు కలుస్తుండటం వల్ల, ఈ ఐదు ప్రధాన రహదారులను కలుపుతూ ఔటర్ రింగ్ రోడ్డు వెంటనే నిర్మించాలని మంత్రి నితిన్ గడ్కారీని అంబికా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు.దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# కల్లూరులో ఏకగ్రీవంగా ప్రాథమిక పాఠశాల కమిటీ ఎన్నిక



**హిందూపురం,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో బుధవారం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి,యాజమాన్య కమిటీ ఎన్నికలు( స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు) ఏకగ్రీవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్య ంలో పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఎన్నికల నిర్వహించగా అందులో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా విజయ్ భాస్కర్ అనే వ్యక్తిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా చైర్మన్ గా విజయభాస్కర్, వైస్ చైర్మన్ గా నందిని, కో అడాప్టెడ్ మెంబెర్ పి చంద్రశేఖర్( విద్యావంతుడు) లను ఎన్నుకోవడం జరి గింది. నూతనంగా ఎన్నికకాబడ్డ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవం గావి ంచారు. అనంతరం కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీకి ఉన్న హక్కులు, విధులు గూర్చి ఉపా ధ్యాయులు సూచించారు. తన ఎన్నికకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన విద్యార్థుల తల్లి దండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన కమిటీ చైర్మన్ విజయ్ భాస్కర్, గ్రామస్తులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తాజా పాఠశాల కమిటీ చైర్మన్ విజయభాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరగడం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేస్తూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు టిడిపి మాజీ సర్పంచులు నరసింహమూర్తి, ఎం నరసింహప్ప, నాయకులు వి కదిరప్ప, చెన్నప్ప, నంజుండ, మూర్తి, వెంకటేష్, రిక్షా నరసింహప్ప తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రవీంద్ర సుజాత, ఇంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవే ..మాధవసేవ.. పరిమళించిన మానవత్వం

### సాధువు శ్రీ స్వయంభు స్వామి అన్నదానంలోని వంట మాస్టర్ కు సేవలందించిన టిడిపి యువ నాయకుడు సిద్దులయ్య



**శ్రీకాళహస్తి ,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** కడుపున పుట్టిన వారే .. చూసుకోని రోజులు ప్రస్తుత కాలం. నేటి సమాజంలో ఎవరు ఎటు తాను బాగుంటే చాలు అనుకుని స్వార్థపూరితమైన లోకంలో మనంబతుకుతున్నాం.అలాంటిది ఎటువంటి రక్తసంబంధం లేకుండా ఎంతోమంది అభాగ్యులకు తమ చేతితో ప్రతిరోజు వంట చేసి పెడుతున్న సాధు శ్రీ స్వయంభు స్వామి నిత్య అన్నదానం లో వంట మాస్టర్ గా పనిచేస్తున్న కృష్ణను అక్కున చేర్చుకుని తమ అనారోగ్యాన్ని బాగు చేయించిన టిడిపి యువ నాయకుడు సిద్దులయ్యకు ప్రతి ఒక్కరూ కృతజ్ఞతలు తెలపాల్సిందే. శ్రీకాళహస్తి పట్టణంలోని లోబావికి సమీపంలో ఉన్న సాధువు శ్రీ స్వయంభు స్వామి నిత్య అన్నదాన కార్యక్రమంలో తిరుత్తని, తిరుచిన పల్లె గ్రామం నుండి కృష్ణ అనే భక్తుడు సుమారు 13 సంవత్సరాలుగా వంట మాస్టర్ గా పనిచేస్తున్నాడు. గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంటే సాధువు శ్రీ స్వయంభు స్వామి సూచనలతో టిడిపి యువ నాయకుడు సిద్దులయ్య ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి రెండు రోజులు పాటు వైద్యం చేయించి బాగు చేయించాడు.

దగ్గరుండి అతని పట్ల ఎంతో శ్రద్ధ తీసుకొని తమ బాగోగులు చూసుకోవడంతో వంట మాస్టర్ గా పనిచేస్తున్న కృష్ణ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు సిద్దులయ్య మాట్లాడుతూ ఎంతోమందికి ప్రతిరోజు నిత్య అన్నదాన కార్యక్రమంలో వంట చేస్తూ అందరి ఆకలి తీర్చుకున్న వంట మాస్టర్ కృష్ణకు సేవ చేయడం భగవంతుడు ఇచ్చిన ఒక అవకాశం అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబంతో పాటు సామాజిక సేవ కూడా అలవర్చుకోవాలని తెలిపారు.

# డోన్‌లో ఘనంగా నాగుల చవితి వేడుకలు



**డోన్, ఆగస్టు 8,(ఆంధ్రపత్రిక):** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే నాగుల చవితి పండుగను గురువారం డోన్ లో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాసంలో వచ్చే నాగుల చవితి పండుగ సందర్భముగా డోన్ పట్టణంలోని ఐటిఐ సమీపంలో ఉన్న పుట్ట వద్ద పాలు పోసి చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని స్థానిక జడ్జీ బంగాళా మరి కృష్ణమూర్తి తోట వెంకటేశ్వర స్వామి దేవాలయం, తారకరామ నగర్ తోపాటు పలు ప్రాంతాల్లో వెలసిన పుట్టల్లో పోసి భక్తిని చాటుకున్నారు ఉదయాన్నే సుబ్రమణ్య స్వామి పుట్టకు విశేషముగా పాలు పోసి పూజలు కొత్త దంపతులు మొక్కలు తీర్చుకున్నారు. భక్తులతో ఆయా ప్రాంతాల్లో వెలసిన పుట్టలు కిక్కిరిసిపోయాయి.

# పాఠశాల యాజమాన్య కమిటీ ఎంపిక



**హిందూపురం,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** మునిసిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలోని ఎంపీయూపీ పాఠశాలలో గురువారం నూతన యాజమాన్య కమిటీని ఎన్నుకున్నారు. ప్రతి తరగతి నుంచి ముగ్గురు కమిటీ సభ్యులను ఎన్నుకొని వారి ద్వారా పాఠశాల చైర్మన్, వైస్ చైర్మన్ ను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ గా చైర్మన్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భాగ్యమ్మను, 24 మంది కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అలాగే ఎక్స్ అఫీషియో సభ్యులను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన రెడ్డి మాట్లాడుతూ యాజమాన్య కమిటీ నిరంతర పర్యవేక్షణలో పాఠశాల అభివృద్ధికి, విధ్యా విషయాల్లో వారి యొక్క సహకారం తీసుకొని విద్యార్థులను సక్రమంగా హాజరయ్యేటట్టు చూడడం తల్లిదండ్రుల్లో విద్య పట్ల అవగాహన కల్పిస్తూ పాఠశాల మధ్యలో మానేసే వారిని తగ్గించడం , విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించే విధంగా తగిన సూచనలు తీసుకొని, నూతన కమిటీ పాఠశాలలో భాగస్వాములు చేయడం ద్వారా మరింత పురోభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని, నూతన యాజమాన్య కమిటీ పాఠశాల కార్యక్రమాల్లో పాల్గొని చేయూతనివ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ పాఠశాల పురోగతికి అన్ని రకాలుగా సహకరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ,మాజీ కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు ప్రేమలత, లక్ష్మీదేవి ,మక్తర్, ప్రభాకర్, వసుధ ,ధనలక్ష్మి, ఫమీద,ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# జనసేన అగ్ర నాయకులను కలిసిన కొట్టేసాయి , నాలుగు మండలాల అధ్యక్షులు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టేసాయి , శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి, రేణిగుంట మండల అధ్యక్షులు మునికుమార్, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పల గోపితో కలిసి మంగళగిరి లోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాది ని కలిసి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నాయకులకు ,పార్టీ కోసం అహర్నిశలు నిస్వార్థంగా పని చేసిన వ్యక్తులకు సముచిత స్థానం కల్పించాలని కోరడం జరిగింది. 70 సంవత్సరాల వయస్సులో పార్టీ కోసం రాత్రి పగలు తేడా లేకుండా పార్టీ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తూ, ప్రతి రోజూ తప్పకుండా 111 రూపాయలు విరాళం అందిస్తూ ఎంతో మంది యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు అని దండి రాఘవయ్య ని పార్టీ మీడియా కమిటీ అభినందించడం జరిగింది. అలానే ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రూపుదిద్దుకున్న జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ని కలిసి పార్టీ పరిస్థితులు , పార్టీ అభివృద్ధి లో తమ పాత్రను, చేసిన కృషిని గూర్చి క్లుప్తంగా వివరించడం జరిగింది. జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ ని కలిసి పార్టీ బలోపేతానికి సూచనలు తీసుకోవడం జరిగింది.

### తొట్టంబేడు నూతన తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి యువ నాయకులు



**తొట్టంబేడు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** తొట్టంబేడు మండల నూతన తహశీల్దార్ మధుసూదన్ రావుని తొట్టంబేడు పంచాయతీ సర్పంచ్ సుబ్బయ్య కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన తహశీల్దార్ ను మండలంలోని భూ సమస్యలను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలని కోరారు.

# 12 నుండి ఇంటి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాలు



**హిందూపురం,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** హిందూపురం పట్టణంలో ఇప్పటివరకు ఇంటి పన్నులు పొందని వారి సౌలభ్యం కొరకు ఇంటి పన్నుల క్రమబద్ధీకరణ వారోత్సవాల్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీనివాసరావు వెల్లడించారు. పట్టణంలోని 38 వార్డులోని ఇంటి యజమానులు ఇప్పటివరకు ఇంటి పన్నులు వేయించుకొని వారు ఇంటి పన్నులు వేయాలని అధికారులు చుట్టూ తిరిగిన ఇంటి పన్ను విధింపు జరగని వారు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని పేర్కొన్నారు.ఈనెల ఆగస్టు 12 నుండి 19 వరకు ఇంటి పన్నులు క్రమబద్ధీకరణ వారోత్సవాలు మునిసిపల్ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు కొనసాగుతుందని ఈ కార్యక్రమాన్ని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జెఈ వెంకటస్వామి, డిఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారి దర్శించుకున్న పేపర్ బాయ్ సినీ హీరో సంతోష్ శోభన్



**ఐరాల ఆగస్టు 8 ( ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా ఐరాల మండలం లోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్న పేపర్ బాయ్ తెలుగు సినిమా హీరో సంతోష్ శోభన్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని గురువారం పేపర్ బాయ్ తెలుగు సినిమా హీరో సంతోష్ శోభన్ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేరుపండితులచే ఆశీర్వాదం

అందుకున్న సంతోష్ శోభన్ స్వామివారి తీర్థప్రసా దాలు అందజేసిన సూపర్డెంట్ కోదండపాణి. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# ముదరందొడ్డి ఎస్ ఏం సీ చైర్మన్ గా దామోదర్ రెడ్డి



**వి.కోట ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గురువారం విద్యాశాఖ నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు వికోట మండలంలో సజా వుగా ముగిసాయి. మండల పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీ ముదరం దొడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గా దామోదర్ రెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు , సర్పంచ్ దామోదర్ అభినందనలు తెలిపారు. దామోదర్ రెడ్డి ఎన్నికపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ, పాఠశాల అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు తన శాయశక్తులా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ

## -సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



**ఎమ్మిగనూరు,ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** డోర్ డెలివరీ ఎండియూ వ్యవస్థ ద్వారా ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం ప్రభుత్వానికి భారంగా నష్టం వాటిల్లి ప్రజా దుర్వినియోగం అవుతుంది తప్పా ఉపయోగం లేదని భావించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలెక్టర్ల సమీక్షా సమావేశంలో ఎండియూ ఆపరేటర్లు వ్యవస్థను తొలగించి రేషన్ దుకాణాల డీలర్లు ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సన్నాహాలు చేస్తున్నారని రేషన్ డీలర్లు అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ తాలుకా అధ్యక్షులు మహబూబ్ బాషా లు పేర్కొన్నారు. గురువారం తాహాశీల్దార్ కార్యాలయం నందు ఏపి రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దివిలీల మాధవరావు ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేషన్ డీలర్లు అసోసియేషన్ జిల్లా. తాలుకా ఆనంద్. మహబూబ్ బాషా మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం హయాంలో కార్డు దారులు డీలర్ల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు తెచ్చుకొనే పద్దతి. వికలాంగులకు. వితంతువులకు డోర్ డెలివరీ పద్దతి వుండేది. వైసిపి ప్రభుత్వంలో నేరుగా ప్రజల దగ్గరకు నిత్యవసర సరుకులను ప్రజా పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది భావించి వ్యవస్థను తొలింగించి పాత విధానాన్ని రేషన్ డీలర్లు ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ కొనసాగించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి రేషన్ డీలర్లు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎండియూ వ్యవస్థ ఏర్పాటు చేయడం వల్ల మాకు వున్నటువంటి ఆర్థిక వ్యవస్థ మూలాల మీద దెబ్బ కొట్టిందన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం పాత విధానాన్ని ప్రవేశ పెట్టి రేషన్ డీలర్లు అవకాశం కల్పించడం ఆనందంగా ఉందన్నారు.ఈకార్యక్రమంలోడీలర్లు అసోసియేషన్ సంఘం వైస్ ప్రెసిడెంట్ ఈరన్న.కోశాది కారి ప్రసాద్. తాయప్ప. మధు. శాంతి శీను. కౌస్సర్ భాష. పాల ఈరన్న. రభీయా. కె. సి గంగన్న. హెబ్బల్ భాష. రఖిబు.భీమరాయుడు. షేక్. వెంకటేశప్ప. చంద్ర శేఖర్. శివకుమార్. తిమ్మా రెడ్డి. రాముడు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడుగా తోటకూర కోటేశ్వర రావు నియామకం





**ఏర్పేడు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడిగా తోటకూర వెంకటేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా సందర్భం ఆయన స్వగ్రామమైన కొత్త కండ్రిగ లో మేర్లపాక గ్రామ సర్పంచ్ గంగాధరం మరియు ఏర్పేడు ప్రాదేశిక సభ్యులు మెరుం భరత్ శంకరయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావుని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని రాష్ట్ర అధ్యక్షులుగా ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సచివాలయ ఉద్యోగులందరికీ అందరికీ అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు ఆయనని కోరారు .ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను ఈ పదవికి ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ పదవి ఉద్యోగుల పట్ల మరింత బాధ్యతను పెంచిందని ఎప్పటికప్పుడు సచివాలయ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని సచివాలయ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో సేవలను కొనసాగిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ చింత వెంకట రమణయ్య మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

### నూతన విద్యాకమిటి చ్కెర్మన్లుగా ఎకాగ్రీవంగా ఎన్నిక









**ఎమ్మిగనూరు, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని వివిధ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో గురువారం ప్రదానోపాధ్యాయులు సిఆర్పిల ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం పురస్కరించుకొని పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పలుచోట్ల నూతనంగా విద్యా కమిటీ చైర్మన్లు గా ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బోడ బండ గ్రామంలో విద్యాకమిటి చ్కెర్మన్ గా బి. వీరేష్. వైస్ చైర్మన్ గా వి. సుజాత. దేవబెంట గ్రామంలో పాఠశాల విద్యాకమిటి చ్కెర్మన్ గా కె. జగదీష్. వైస్ చైర్మన్ గా.... బనవాసి గ్రామంలో పాఠశాల విద్యాకమిటి చ్కెర్మన్ గా జగతాప్ సుధారాణి. వైస్ చైర్మన్ గా ఎన్ బి. వీరేష్ ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారులు. ప్రదానోపాధ్యాయులు తెలిపారు. వివిధ గ్రామాల్లో విద్యాకమిటి సభ్యులను ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏకగ్రీవంగా పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం పురస్క రించుకొని పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రుల కమిటీ సభ్యులుగా ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

లఎమ్మిగనూరు నియోజక వర్గం లోని MLAడాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేర కు ఎమ్మిగనూరు మండలం లో ని బోడబండ గ్రామంలో స్కూల్ లో విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మరియు సభ్యులను టీడీపీ ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది చైర్మన్ గా బి. వీరేష్ వైస్ చైర్మన్ గా వి.సుజాత ఎకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ పాల్గొనడం జరిగింది.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం



**ఐరాల ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** అడల్ట్ బి సి జి వ్యాక్సినేషన్ కార్యక్రమం కాణిపాకం లో నిర్వహించారు. గురువారం కాణిపాకం లో బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా కాణిపాకం సర్పంచ్ కె ఎస్ శాంతి సాగర్ రెడ్డి వేయించుకున్నారు. ఆయన మాట్లాడుతూ బీ సీ జీ వ్యాక్సినేషన్ టీ బి నివారించుటకు వేయించుకోవాలని అన్నారు. గ్రామాల్లోని అర్హులైన వారందరూ వేయించుకోవాలని తెలియజేశారు. ఈ వ్యాక్సినేషన్ 60 ఏళ్లు పైబడిన వారు అందరూ వేయించుకోవాలని, 18 ఏళ్లు నిండిన తరువాత మధుమేహంతో బాధపడే వారు గత ఐదు సంవత్సరాల లోపు ఇంటిలో ఎవరికైనా టిబి వచ్చినచో కుటుంబ సభ్యులందరూ వేయించుకోవాలి తక్కువ బరువు ఉన్నవారు, బాడీ మాస్ ఇండెక్స్ 18 కంటే తక్కువ ఉన్నవారు, ధూమపానం, మద్యపానం ,అలవాటు ఉన్నవారు బీడీ, సిగరెట్ ,పొగాకు, తాగే అలవాటు ఉండేవారు. అందరూ బి సి జి వ్యాక్సినేషన్ వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ.శివయ్య, ఏఎన్ఎం నిర్మల, ఆశా వర్కర్ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 లక్షల నిధులతో మురికికాలువల పూడిక తీత పనులు



**శ్రీకాళహస్తి ,ఆగస్టు 8( ఆంధ్రపత్రిక):** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని మురికి కాలువల యందు పూడిక తీయడం పనులను గురువారం ప్రారంభించారు. ఈ పనులను పట్టణ అధ్యక్షులు జి విజయకుమార్ , తిరుపతి పార్లమెంట్ కోశాధికారి కంత రమేష్ లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వము ఐదు సంవత్సరాలుగా పట్టణంలోని మురికి కాలువల యందు పూడిక తీయకుండా ఉండటం వలన చెత్త పేరుకుని పోయి మురికి నీరు ఇండ్లలోకి ప్రవేశించటం జరుగుతుందని అన్నారు.

ఈ సమస్య గమ నించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులుబొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దానిని గమనించి స్పెషల్ గ్రాండ్ నిధుల కింద 50 లక్షల రూపాయలు పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ ద్వారా విడుదల చేపించి పనులను మొదలుపెట్టారు.శ్రీకాళహస్తి పట్టణంలోని మురికి కాలవలయందు సిల్టును యుద్ధ ప్రాతిపదిక పైన వర్షాలకు ముందే పూడిక తీయవలెనని పురపాలక సంఘ కమీషనర్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది.

## కస్తూరిబా విద్యాకమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక

**నందవరం ఆగస్టు 9( ఆంధ్రపత్రిక):** నందవరం హెడ్ క్వార్టర్ నందు గల కస్తూరిబా స్కూలు నందు ప్రిన్సిపల్ శైలజ ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,ఎన్నిక గురువారం రోజున జరి గాయి.ఈ ఎన్నికలో నందవరం గ్రామానికి చెందిన సి.భీమన్న విద్యా కమిటీ చైర్మన్ గా,పరంపోగు సునీత వైస్ చైర్మన్ గా స్కూల్ విద్యార్థినీల తల్లిదండ్రులు ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక కార్యక్రమంలో ఉపాధ్యాయనీలు,విద్యార్థినీల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ చైర్మన్‌గా రవికుమార్



**పోరుమామిళ్ల, ఆగస్టు8 (ఆంధ్రపత్రిక ):** కాశినాయన మండలం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా జల్లి రవికుమార్, వైస్ చైర్మన్గా మొగల్ సుహానా బేగం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు తెలిపారు. బుధవారం రెడ్డి కొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికలు హెచ్ఎం రవీంద్రబాబు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎన్నికలలో ఒకటి నుండి ఎనిమిది తరగతులకు 24 మంది సభ్యులను విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకున్నారు. వీరి నుండి చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ రవికుమార్,వైస్ చైర్మన్ సుహానా బేగం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదా పీర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాలనీ సమస్యపై ఎమ్మెల్యేని కలిసిన టిడిపి,జనసేన నాయకులు



**బంగారుపాళ్యం,ఆగస్టు8 (ఆంధ్రపత్రిక ):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం మొగిలివారిపల్లి పంచాయతీ బలిజపల్లి గ్రామానికి చేరిన కాలనీ సమస్యపై గురువారం స్థానిక పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ని స్థానిక టిడిపి జనసేన నాయకులు కలిసి విన్నవించడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు మీకిచ్చిన వాగ్దానాన్ని అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలియజేశారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.చిట్టిబాబు, జి.మహేష్,పవణ్ కుమార్,టి.అంజి,చిట్టి,గురప్ప పాల్గొన్నారు.

## మండలంలో పాఠశాలల విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం..

**యాదమరి,ఆగస్టు8 (ఆంధ్రపత్రిక ):**మండల పరిధిలోని పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ ల ఎన్నికలు దాదాపుగా ఏకగ్రీవం అయ్యాయి. యాదమరి తహశీల్దార్ పర్యవేక్షణలో నిర్వహించారు. కాసిరాల ఉన్నత పాఠశాల విద్యా కమిటీచైర్ పర్సన్ గా పెద్దపల్లి నవీన్,వైస్ చైర్మన్ ఆమని, యాదమరి ఉన్నత పాఠశాల కమిటీచైర్ పర్సన్ గా రేవతి , దాసరపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్ పర్సన్ గా రిటా, వైస్ చైర్మన్ మునివర ప్రసాద్,మొలకమడుగు గ్రామ విద్యా కమిటీ చైర్పర్సన్ గా ఏ భారతి,వైస్ చైర్ పర్సన్ గా చంద్రకళ ని మండల వ్యాప్తంగా కమిటీ ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లను యాదమరి ఎమ్మార్వో పార్థసారథి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ప్రమాణం చేసి, పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## ప్రాథమిక పాఠశాల చైర్మన్‌గా జగన్నాథం ఎన్నిక



**ఏర్పేడు, ఆగస్ట్ 8,(ఆంధ్రపత్రిక):**మండలంలోని పాపా నాయుడు పేట ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా జగన్నాథం ఏకగ్రీవంగా గురువారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు, తో చైర్మెన్ జగన్నాథం వైస్ చైర్మన్ గా ఫలీలా గ సభ్యులు ఎన్నికై దైవ సాక్షి గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థునుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ మెంబర్‌గా స్టార్ కృష్ణ నియామకం





**ఏర్పేడు, ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** ఏర్పేడు మండలం పాపానాయుడు పేట లోని జెడ్.పి.హై స్కూల్ నందు గురువారం నాడు స్కూల్ పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఇన్చార్జి హెడ్ మాస్టర్ వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కూల్ కమిటీ చైర్ పర్సన్ గా వనజ, వైస్ చైర్మన్ గా లోకేష్, కో ఆప్షన్ మెంబెర్స్ గా స్టార్ కృష్ణ, జయలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పెద్దలు కృష్ణప్ప మొదలి, అర్జున్ బాబు, గిరి, మునిరెడ్డి,తంబా దిలీప్ ,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో యాజమాన్య కమిటీల ఎంపిక



**చౌడేపల్లి,ఆగస్టు 8(ఆంధ్రపత్రిక):** మండలంలోని పాఠశాలలకు యాజమాన్య కమిటీల నియామకం ప్రశాంత వాతావరణంలో జరిగింది. పుంగనూరు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామ చంద్రారెడ్డి, అదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, ఆధ్వర్యంలో మండలంలోని 77 పాఠశాలల్లో యాజమాన్య కమిటీలు ఎంపిక అయ్యాయి. పాఠశాలల అభివృద్ధికి విద్యార్థుల, మౌలిక వసతులకు నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని, ఈ సందర్భంగా గువ్వల రమేష్ రెడ్డి, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కేశవరెడ్డి, ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారిని ప్రభావతి



**చౌడేపల్లి,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిని ప్రభావతి, గురువారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులకు సూచిం చారు. రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. సమయపాలన పాటించాలని ఎవరైనా అతిక్రమిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేశారు. మండలంలోని మరో ఆరోగ్య కేంద్రం లద్దిగం, ను సైతం ఆమె ఆకస్మికతనికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి పూజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## హలో మాల చలో చౌడేపల్లి పోస్టర్లు విడుదల



**చౌడేపల్లి,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** ఈనెల 11న చౌడేపల్లి శ్రీనివాస కళ్యాణమండపంలో జరిగే మాల మహానాడు మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని, ఆ సంఘ డివిజన్ నాయకుడు మల్లెల మోహన్, పిలుపునిచ్చారు. గురువారం ఈ మేరకు స్థానిక నాయకులు సమావేశానికి సంబం ధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కళ్యాణ మండపంలో మండల కమిటీతోపాటు ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను గురించి చర్చలు ఉంటాయని, కార్యక్రమానికి మండలంలోని మాల సోదరులందరూ తప్పక హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మని, కూరపర్తి ఈశ్వర్, ఎల్ల కుంట్ల సురేష్, బతలాపురం ముకుంద, ఆమినిగుంట నలపరెడ్డి, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు



**బంగారుపాళ్యం,ఆగష్టు 8(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలలో పాఠశాల యాజమాన్య కమిటీ-2024 లకు ఎన్నికలు సజావుగా నిర్వహించడం జరిగినది అని మండల విద్యా శాఖాధికారులు పి. నాగేశ్వరరావు తెలిపారు.ఇందులో ప్రాథమిక పాఠశాలలు 80, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, ఉన్నత పాఠశాలలు11, ఎయిడెడ్ పాఠశాలలు1 గురుకుల పాఠశాల1 మొత్తం 97 పాఠశాలలకు పాఠశాల యాజమాన్య కమిటిలను ఎన్నుకోవడం జరిగినది.ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటలు లేకుండా ప్రశాంతంగా జరిగినది.ఈ కార్యక్రమాన్ని మండల విద్యా శాఖాధికారులు పి నాగేశ్వరరావు,ఎస్.రమేష్ బాబు మండల అభివృద్ధి అధికారి శంకర్, తహసీల్దార్ రాజేంద్రప్రసాద్,పంచాయతీ సెక్రటరీలు,వి ఆర్ ఓ లు, అబ్సర్వర్ లుగా ప్రతి పాఠశాలను పరిశీలించడం జరిగినది.పోలీస్ శాఖ అద్వర్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటలు జరగకుండా పర్యవేక్షణ చేయడం జరిగినది.

## స్మశాన వాటికకు స్థలం గుర్తింపు



**చౌడేపల్లి,ఆగస్టు8(ఆంధ్రపత్రిక):** పట్టణంలోని నాయనవారిపాలెం వాసుల వినతి మేరకు స్మశాన వాటిక స్థలాన్ని గుర్తిం చారు. స్మశాన వాటికకు స్థలాన్ని చూపా లని నాయనవారిపాలెం వాసులు స్థానిక తహసిల్దార్ హనుమంతు నాయక్ వినతి పత్రం ఈనెల 7న అందించారు. స్పంది ంచిన ఆ యన రెవెన్యూ సిబ్బందితో తరలివెళ్లి స్థానిక కందికుంట సమీపంలో స్మశాన వాటిక కోసం స్థలాన్ని గుర్తించారు. దీంతో నాయన వారిపాలెం వాసులు తహసిల్దార్ హనుమంతు నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పలు మార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినప్పటికీ వారు పట్టించుకోలేదని, ప్రస్తుత తాసిల్దార్ హనుమంతు నాయక్, తమ గోడు విని న్యాయం చేశారని రెడ్డి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, లు అన్నారు.

## తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన బాలాజీ నాయుడు



**తొట్టంబేడు ,ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక):** తొట్టంబేడు తహశీల్దార్ గా బాధ్యతలు తీసుకున్న మధుసూదన్ రావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో ఏవైనా భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తహశీల్దార్ సర్పంచ్ తో చెప్పారు.

## కొటాల ఎద్దుల పందెంలో అపశృతి... వ్యక్తి మృతి..



**యాదమరి, ఆగస్టు8(ఆంధ్రపత్రిక):**గురువారం కొటాల గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పరుగు పందెంలో అపశృతి చోటుచేసుకుని ఎద్దు దాడిలో వ్యక్తి మృతి చెందగా, పలువురు గాయాల పాలయ్యారు. గంగ జాతర పురస్కరించుకొని కొటాలలో ఎద్దుల పోటీలు నిర్వహించారు.ఆంధ్ర,తమిళనాడు నుంచి భారీ సంఖ్యలో ప్రేక్షకులు ఎద్దుల పరుగు పందెం తిలకించడానికి తరలి వచ్చారు. ఉదయం పోటీలు ప్రారంభమైన కాసేపటికి బాహు బలి పేరు గల తమిళనాడు నుంచి వచ్చిన ఎద్దును పోటీకి తెచ్చా రు. ముందుగా వీధిని చూపుతున్న సమయంలో బాహుబలి ఎద్దు బెదిరిపోయి జనం పైకి తిరగబడింది. బంగారుపాళ్యం కు చెందిన రాజా సాహెబ్ కుమారుడు దిలీప్ కుమార్ (42) పిక్కపై పొడవడంతో దిలీప్ కుమార్ కు తీవ్ర రక్తస్రావంతో గాయాలయ్యాయి. ప్రాథమిక చికిత్స అనంతరం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అపస్థితికి చేరుకున్న దిలీప్ కుమార్ తీవ్ర రక్తస్రావంతో మృతి చెందాడు.

అతనితోపాటు గాయపడ్డ పలువురికి యాడమరి పీ హెచ్ సీ సిబ్బంది వైద్య సేవలు అందించారు. సంఘటన జరిగినా అనంతరం స్థానిక ఎస్సై రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు ఎద్దుల పోటీలను ఆపేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ఎద్దుల పోటీలను ఆపేయడంతో వేలాదిగా వచ్చిన ఎద్దుల తిరుగు ముఖం పట్టాయి. మృతుడు దిలీప్ కుమార్ చెన్నైలో బీరువా పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు, అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

# కానరాని మార్పు



## టిక్కెట్టు దొరికే ఉపాయం ఏది స్వామీ?

**తిరుమల, ఆగస్టు 8 (ఆంధ్రపత్రిక) ;** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవాలంటే ఆయన అనుమతి తప్పనిసరి. శ్రీ వేంకటేశ్వరుడిని ఎప్పుడు ఎ సమయంలో దర్శించుకోవాలంటే ఆ దర్శన సమయం నిర్ణయం స్వామి వారిదే... భక్తులకు దర్శన సమయం నిర్ణయించేది కూడా ఆ మహానుభావుడే.. ఎంతటి అధికారి అయినా, కొమ్ములు దిరిగిన రాజకీయ నాయకుడైనా వారికి దర్శన సమయం నిర్ణయించేది ఆ శ్రీనివాసుడే.. ఆయన అనుగ్రహం లేనిదే స్వామి వారిని దర్శించుకోవడం కష్టం.

దర్శన విషయం ఇలా ఉంటే శ్రీవారి సేవా టిక్కెట్టు దొరకాలంటే భక్తులు కష్టపడాల్సి వస్తోంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత భక్తులకు టిక్కెట్టు, శ్రీవారి సేవలను టిటిడి పెనుమార్పులు చేసింది. స్వామి వారికి నిరంతరం వారాంతపు సేవలలో కూడా మర్పులు చేసి, కొన్ని సేవలను అర్ధాంత్రంగా నిలిపివేశారు. అలా నిలిపివేసిన సేవలలో సోమవారం ఉదయం విశేష పూజ. ఈ విశేష పూజను అప్పటి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి శాశ్వతంగా రద్దు చేశారు. ఇదిగాక బుధవారం ఉదయం స్వామి వారికి నిర్వహించే సహస్రకలషాభిషేకం సేవను కూడా టిటిడి శాశ్వతంగా రద్దు చేసింది. కాగా శుక్రవారం స్వామి వారికి అభిషేకం తరువాత నిర్వహించే నిజపాద దర్శనంను కూడా టిటిడి రద్దు చేసింది. గతంలో ఈ నిజపాద దర్శనం సేవలో భక్తులు 200 రూపాయలు చెల్లించి, స్వామి వారిని పాదాలను దగ్గర నుండి (ఆళ్వార్ కులశేఖర గడపవద్ద నుండి) వీక్షించే వారు. ఆ సేవలో భక్తులను నేడు అనుతించరు. ఇదిలా ఉంటే స్వామి వారికి మధ్యాహ్నం నిర్వహించే వసంతోత్సవం సేవలో పాల్గొనే భక్తుడు ఒక్కొక్కరికి 300 రూపాయలు చెల్లించి స్వామి వారి సేవలో పాల్గొనేవారు. అప్పటి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి పుణ్యామా అని ఆ సేవను కూడా ఆయన హయాంలో రద్దు చేయడం జరిగింది. ఇక సేవా టిక్కెట్ల విషయానికి వస్తే శ్రీవారికి నిత్యం జరిగే కల్యాణోత్సవం సేవకు 1000 రూపాయలు చెల్లించి దంపతులు ఇరువురూ సేవలో పాల్గొనవచ్చును. ఈ సేవను పొందాలంటే టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లేదా కరెంటు బుకింగ్ ద్వారా సిఆర్ఓ ఆఫీసు వద్ద ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా పొందవలసి ఉంటుంది. ఇదిగాక వర్చువల్ కల్యాణోత్సవం పేరుతో ఆన్‌లైన్‌లో టిక్కెట్ ఏర్పాటు చేశారు. 1000 రూపాయలు చెల్లించి దంపతులు ఈ సేవ పేరుతో దర్శనం మాత్రం పొందవచ్చును. ఈ టిక్కెట్ పొందిన భక్తులకు కల్యాణోత్సవంలో సేవ చేసేదానికి వీలుండదు.

ఇక మధ్యాహ్నం స్వామి వారికి జరిగే డోలోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, సాయంత్రం జరిగే సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొనే భక్తులు 200 రూపాయలు చెల్లించి సేవలో పాల్గొనే సేవ అనంతరం శ్రీవారిని దర్శించుకోవచ్చు. 2022 సంవత్సరం నుండి అప్పటి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి ఈ సేవ టిక్కెట్ల రేట్లను పెంచారు. అనగా సేవకు 200 రూపాయలు, దర్శనానికి 300 రూపాయలు కలిపి భక్తులు 500 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ టిక్కెట్‌లను కూడా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలి. తిరుమలలో ఇవి భక్తులకు అందుబాటులో ఉండుటం లేదు. ఇదిలా ఉంటే శ్రీవారికి ఉదయాత్పూర్వం నిర్వహించే సుప్రభాతం సేవను ఆన్‌లైన్‌లో 120 రూపాయలు చొప్పున చెల్లించి పొందవచ్చును. ఈ సేవా టిక్కెట్లు రోజూ 250 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో, సిఆర్ఓ ఆఫీసులో ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా 50 టిక్కెట్లు అందుబాటులో ఉంచుతారు. మంగళ, బుధ, గురువారాలలో స్వామి వారికి ఉదయం నిర్వహించే తోమాల (10), అర్చన (10) సేవా టిక్కెట్లు కూడా ఆన్‌లైన్‌లో ఉంచుతారు. ఈ టిక్కెట్లు పొందాలంటే ముందుగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ తప్పనిసరి. రిజిష్టర్ అయిన తరువాత ఆన్‌లైన్ డిప్ ద్వారా టిక్కెట్లను కేటాయిస్తారు. ఈ సేవా టిక్కెట్లు దొరకాలంటే స్వామి అనుగ్రహం ఉండాల్సిందే. పోనీ విచక్షణా కోటా కింద వీటిని పొందాలంటే టిక్కెట్ 500 రూపాయలు చెల్లించి పొందవచ్చును. వాటికి కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యుల ప్రత్యేక సిఫార్సు తప్పనిసరి. ఈ టిక్కెట్లను నల్ల బజారులో ఒక్కో టిక్కెట్ 20 వేల రూపాయలకు పైగా కూడా దొరకాలంటే కష్టతరమవుతున్నది. ఈ తంతు ఇలా ఉంటే స్వామి వారికి సంవత్సరాంత సేవలు అన్నీ కూడా ఆన్‌లైన్‌లో పొందవలసి ఉంటుంది. వీటిలో మార్చి నెలలో మూడు రోజులపాటు నిర్వహించే తెప్పోత్సవం సేవ భక్తులు 500 రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చును. ఏప్రిల్ మాసంలో వసంతోత్సవం సేవ లో పాల్గొనే భక్తుడు ఒక్కొక్కరికి 300 రూపాయలు చెల్లించి సేవలో పాల్గొనవచ్చు ను. ఈ సేవను తిరుమ లలోని వసంతమండపం లో నిర్వహిస్తారు. పద్మా వతి పరిణయం సేవను మే నెలలో తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో నిర్వహిస్తారు. ఒక్కొక్క భక్తుడు 1000 రూపాయలు చెల్లించి ఈ సేవలో పాల్గొనవచ్చును. జూన్‌మాసంలో జరిగే అభ్యుదయ అభిషేకం సేవలో పాల్గొనే భక్తులు ఒక్కొక్కరికి 400 రూపాయలు చెల్లించి సేవలో పాల్గొనవచ్చును. ఈ సేవను తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహిస్తారు. జూలై మాసంలో స్వామి వారికి జరిగే ఆణివారి ఆస్థానం తదుపరి పుష్పపల్లకి నిర్వహిస్తారు. ఈ సేవలో పాల్గొనే భక్తులు ఒక్కొక్కరికి 200 రూపాయలు చెల్లించి, స్వామివారి పల్లకీ సేవలో పాల్గొనవచ్చును. ఆగస్టు మాసంలో స్వామి వారికి జరిగే పవిత్రోత్సవం సేవలో పాల్గొనే భక్తులు 2500 రూపాయలు చెల్లించి సేవలో పాల్గొనవచ్చును. మూడు రోజులపాటు శ్రీవారి ఆలయంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. నవంబరు మాసంలో జరిగే పుష్పయాగంలో పాల్గొనే భక్తులు ఒక్కొక్కరు 700 రూపాయలు చెల్లించి పుష్పయాగం సేవలో పాల్గొనవచ్చును.







కాగా, ప్రతి ఏటా నాలుగు సార్లు నిర్వహించే కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం సేవలో పాల్గొనే భక్తుడు 300 రూపాయలు చెల్లించి పాల్గొనవచ్చును. ఈ కోయిళ్ ఆళ్వారత్ తిరుమంజనం సేవ సంవత్సరంలో నాలుగు సార్లు నిర్వహిస్తారు. ఉగాది ముందు వచ్చే మంగళవారం, ఆణివార ఆస్థానం నిర్వహించే ముందుగా వచ్చే మంగళవారం, బ్రహ్మోత్సవాల ప్రారంభంలో ముందుగా వచ్చే మంగళవారం, వైకుంఠ ఏకాదశి పర్వదినాన ముందుగా వచ్చే మంగళవారం నాడు ఈ సేవను శ్రీవారి ఆలయంలో నిర్వహిస్తారు. ఆలయ శుద్ధి చేసే తంతును కోయిళ్‌ఆళ్వార్ తిరుమంజనంగా పేర్కొంటారు. తిరుమలకు విచ్చేసే భక్తులు సేవా టిక్కెట్‌ను గాని, దర్శన టిక్కెట్‌ను గాని కలిగి ఉండాలి. సిఫార్సు ఉత్తరాలపై దర్శన టిక్కెట్ పొందాలంటే కొన్ని సందర్భాలలో వాటిని అర్ధాంత్రంగా టిటిడి నిలుపుదల చేయవచ్చు. టిక్కెట్ లేకుండా సర్వదర్శనం చేసుకోవాలంటే కనీసం 10 గంటల పైన క్యూలైన్లలో వేచివుండాలి. జగన్మోహన్‌రెడ్డి హయాంలో కోవిడ్ కారణంగా కొన్ని రోజులపాటు శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతించలేదు.

తదుపరి దర్శన విషయంలోను టిక్కెట్ల పంపిణిలోను అప్పటి కార్యనిర్వహణాధికారి ధర్మారెడ్డి అనేక మార్పులు చేశారు. ఈ మార్పుల వల్ల భక్తులు తిరుమలలో స్వామి వారి దర్శనం కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం మారింది. ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చింది. టిటిడిలో ఉన్నతాధికారులు మారారు. అయినా భక్తుల దర్శన విషయం, టిక్కెట్ల పంపిణిలో ఆన్‌లైన్ విధానంలో మార్పులు రావడం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటి సారిగా తిరుమల నుంచి ప్రక్షాళన చేస్తారని చెప్పారు. తిరుమలలో ప్రక్షాళన కానరావడం లేదు. స్వామి సేవ చేసుకునే సామాన్య భక్తులకు టిక్కెట్లు, దర్శన భాగ్యం లభించుటలేదు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ గైకొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రేపటి సంచికలో శ్రీవారికి విరాళాల వెల్లువ.... దాతలకు నిరసన వెల్లువ... వైకుంఠ క్యూకాంప్లెక్స్‌లో టిక్కెట్ల స్కానింగ్ కల్యాణోత్సవం సేవ, డోలోత్సవం సేవ, సహస్రదీపాలంకరణసేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవ





# కృష్ణమ్మ పరవళ్లు

## ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

### 40 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

### పులిచింతల 11 గేట్లు ఎత్తడంతో భారీగా వరద

**విజయవాడ, ఆగస్ట్ 8 (ఆంధ్రపత్రిక) :** విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. వరద నీరు అధికంగా ఉండటంతో బ్యారేజీ 40 గేట్లు ఆరు అడుగుల మేర,30 గేట్లు ఏడు అడుగుల మేరఎత్తి 2,74,200 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. దిగువ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం బ్యారేజీ 2,88,191 క్యూసెక్కులుగా ఉంది. కాలువలకు 13,991 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం తమ్మిలేరు రిజర్వాయర్ లో వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఇన్ ఎలో 5256 క్యూసెక్కులు,అవుట్‌ఎలో 5688 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 355 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 349.49 అడుగు లకు చేరింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం కొంగువారి గూడెం ఎర్రకాల్వ జలాశయా నికి వరద ప్రవాహం పెరుగుతోంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 83.50 విరీటర్లు కాగా, ప్రస్తుతం 82.30 విరీటర్ల నీటిమట్టం చేరుకుంది. ప్రాజెక్ట్‌లోకి ప్రస్తుతం ఆరువేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్ట్ నాలుగు గేట్లు ద్వారా 6500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇకపోతే పల్నాడు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టుకు నాగార్జున సాగర్ నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 11 గేట్లు ఎత్తి 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2.45 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. విద్యుదుత్పత్తి కోసం 15 వేల క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. మిగతా నీటిని గేట్లు ఎత్తి ప్రకాశం బ్యారేజికి పంపిస్తున్నారు. పులిచింతల జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 31.89 టీఎంసీలుగా నమోద్కెంది. వరద వస్తుండటంతో అధికారులు నీటిమట్టాల్ని అలాగే కొనసాగిస్తూ వచ్చిన వరద నీటిని వచ్చినట్లు దిగువకు పంపిస్తున్నారు. వరద తగ్గుముఖం పట్టాక ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నింపనున్నట్లు అధికారులు తెలిపారు.







ఆంధ్రపత్రిక ఫొటోలు : సి. హెచ్. విజయభాస్కర్

## అధినేత పిలుపుతో

# అవధుల్లేని ఆనందం





**అమరావతి, ఆగస్ట్ 8 (ఆంధ్రపత్రిక) :** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక క్షణం తీరిక లేకుండా పాలనా వ్యవహారాల్లో బిజీబిజీగా ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు తనపై అంతులేని అభిమానాన్ని కనబరిచిన సాధారణ కార్యకర్తలను పిలుపించు కుని మాట్లాడిన ఆసక్తిర సన్నివేశం గురువారం సచివాలయంలో చోటు చేసుకుంది. ప్రతిపక్షంలో ఉండగా తాను పర్యటనలకు వెళ్లినప్పుడు నిత్యం తనను అనుసరించి అభిమానాన్ని చూపించిన ఇద్దరు కార్యకర్తలను గుర్తు పెట్టుకుని మరీ పిలిపించుకుని వారితో మాట్లాడారు. దెందులూరుకు చెందిన దుర్గాదేవి, వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ తెలుగుదేశం పార్టీకి వీరాభి మానులు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ పర్యటనకు వెళ్లినా అక్కడికి వచ్చేవారు. దెందులూరుకు చెందిన దుర్గాదేవి చంద్రబాబును కాన్వాయ్‌తో పాటు స్కూటీపై వచ్చి ఉత్సాహంగా పాల్గొనేది. వినుకొండకు చెందిన శివరాజు యాదవ్ చంద్రబాబు పర్యటనలను ముందుగానే తెలుసుకుని అక్కడికి చేరుకునేవాడు. గత ప్రభుత్వం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమ యంలో కూడా ఆ ఇద్దరు కార్యకర్తలు కొన్ని రోజులు రాజమండ్రిలోనే ఉండి బాబు ఎప్పుడు బయటకు వస్తారా అని ఆతృతగా ఎదురు చూశారు. తనపై అంతులేని అభిమానాన్ని కనబరిచిన ఆ ఇద్దరిని గుర్తించిన సీఎం చంద్రబాబు నాయుడు వ్యక్తిగత సిబ్బంది ద్వారా ప్రత్యేకంగా గురువారం పిలిపించుకున్నారు. ఆప్యాయంగా పలకరించి వారి కుటుంబ నేపథ్యాన్ని వాకబు చేశారు. సాక్షాత్తూ తమ అభిమాన నాయకుడే నేరుగా తమతో మాట్లాడటంతో దుర్గాదేవి, శివరాజు యాదవ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పార్టీ కార్యకర్తలకు చంద్రబాబు ఎంత విలువ ఇస్తారన్న దానికి ఇదొక మచ్చుతునక.

# ప్రతి సమస్యకు పరిష్కార మార్గం వైపుగా చర్యలు

**టీడీపీ కేంద్ర కార్యాలయానికి పోటెత్తిన వైసీపీ బాధితులు, వారి నుంచి వినతులు స్వీకరించిన మంత్రులు..**

**చివరి ఫిర్యాదు వరకూ ప్రతి సమస్యను క్షుణ్ణంగా తెలుసుకున్న మంత్రులు**

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, డా.డోలా బాల వీరాంజనేయ స్వామి**



**మంగళగిరి/టీడీపీ కేంద్ర కార్యాలయం, ఆగస్ట్ 8 (ఆంధ్రపత్రిక) :** తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రతిరోజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమానికి గురువారం వినతులతో వైసీపీ బాధితులు, ప్రజలు పోటెత్తారు. రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాలవీరాంజనేయ స్వామి, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకుల నుండి అర్జీలు స్వీకరించారు. గురువారం నాడు నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి దాదాపు 100కు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో భూ సమస్యలు, లా అండ్ ఆర్డర్‌కు సంబంధించిన సమస్యలు అత్యధికంగా ఉన్నాయి. అర్జీదారుల నుండి మంత్రులు వినతి పత్రాలు తీసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలకు సంబంధించి మంత్రులు సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఫోన్లు చేసి పరిష్కరించాలని ఆదేశించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com